

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శనివారం 08-11-2025 పేజీలు: 23


- పెద్ద ఆస్పత్రి నిర్వహణ గాలికి వదిలేశారు..!!
- 12 గంటల విద్యుత్తు లేక రోగుల ప్రాణాలతో అధికారులు ఆటలు..
- ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న ప్రభుత్వ నిర్లక్ష్యం..!!
- కేజీహెచ్ లో అర్ధాంతరంగా నిలిచిపోయిన విద్యుత్తు
- ఆక్సిజన్ అందక ఒక రోగి మృతి అంటూ ఆరోపణలు!
- అనారోగ్యంతో చనిపోయారంటూన్న కేజీహెచ్ వైద్యులు..!
- సూపర్డెంట్ నిర్లక్ష్యంపై రోగి బంధువుల ఆగ్రహం

# సూపరింటెండెంట్ పాలన

# అట్టర్ ఫ్లాప్..!!



2 లో



## సెల్‌ఫోన్ చోరీలో

# సరికొత్త వ్యూహం

- రూటు మార్చేసిన సెల్ ఫోన్ దొంగలు
- నగరంలో విచ్చలవిడిగా సెల్ ఫోన్ దొంగతనాలు
- కొట్టేసిన ఫోన్ల వీడు భాగాలను వేరే ఫోన్లకు ఉపయోగిస్తున్న వైనం
- దొంగిలించిన ఫోన్లు ఇతర రాష్ట్రాల కు మల్లింపు..!
- ఖరీదైన ఫోన్లో ఒరిజినల్ ఐఎంఈఐ నెంబర్లు మార్పు
- క్రైం పోలీసులకు దొంగలు సరికొత్త వ్యూహం తో సవాల్
- పోలీసు వెబ్ సైట్ కు దొరకని ఆనవాళ్లు
- ఏళ్ల తరబడి దొరకని ఫోన్లు ఎన్నో..!
- యూపీఐ తో జరబద్రం..!

2వ పేజీలో

## సింహాచలం స్టేషన్‌లో

# మాక్ డ్రిల్..!



6 లో

## జిల్లా ప్రజా పరిషత్ లో

## 150 ఏళ్ల ‘వందే మాతరం ఉత్సవం

3వ పేజీలో

## సంధ్య వేళ సాయంత్రం

# అనుభూతుల సంగమం



- నూతన ఒరవడికి నాంది పలికిన “సంధ్య”
- విశ్వవిద్యాలయంలో తొలిసారిగా నిర్వహణ
- విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన

6 లో

# సెల్ ఫోన్స్ మాయలో సరికొత్త వ్యూహం..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో సెల్‌ఫోన్ చోరీ కేసులు పెరుగుతున్నాయి. వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ఫోన్ పోయిందని బాధపడుతున్న వారిని బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న సొమ్ము క్షణాల్లో మాయమవడం కలవరపెడుతోంది. ప్రతిఫోన్‌లో డిజిటల్ చెల్లింపుల యాప్‌లు ఉండడంతో ఫోన్ కొట్టేసిన నేరగాళ్లు యూపీఐ పిన్ మార్చేసి తేలిగ్గా డబ్బు బదిలీ చేసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నట్లు సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు. మనిషి జీవితంలో మొబైల్ ఫోన్ ఒక భాగమైపోయింది. ఈ కాలంలో సెల్‌ఫోన్ లేనిదే ఎవరూ అడుగు బయటపెట్టట్లేదు. యువత అప్పుచేసి మరీ ఖరీదైన సెల్?ఫోన్లు కొంటున్నారు. అలాంటి సెల్‌ఫోన్ చోరీ జరిగితే ఆ బాధను చెప్పడానికి మాటలు రావు. విశాఖలో ఇటీవల మొబైల్ ఫోన్ల చోరీ కేసులు అధికంగా నమోదు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చోరీ చేసిన సెల్‌ఫోన్‌లలో దుండగులు తెలివిగా యూపీఐ ద్వారా బ్యాంకు ఖాతాలోని నగదును కాజేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు తగు జాగ్రత్తలు ముందుగానే తీసుకుంటే మంచిదని పోలీసులు సూచిస్తున్నారు. ఇలా అపహరించిన ఫోన్లను అన్‌లాక్ చేయించేందుకు నేరగాళ్లు నగరంలోని కొన్ని మొబైల్ దుకాణాల్లోని వ్యక్తులను అనుచరులుగా మార్చుకుంటున్నారు. ఫోన్..అన్‌లాక్ కాగానే తొలుత ఖాతాల్లోని డబ్బులు ఖాళీ చేసేస్తున్నారు. బ్యాంకు సిబ్బందికి కస్టమర్లుగా కాల్‌చేసి పాస్‌వర్డ్ తెలుసుకుంటున్నారు. దుకాణాలు, హోటళ్లు, పెట్రోల్ బంకుల వద్ద చేరి అత్యవసరంగా డబ్బు కావాలంటూ జాలిగా మాట్లాడతారు. డెబిట్ కార్డులు మరచిపోయామని యూపీఐ నుంచి నగదు బదిలీ చేస్తామని ఏటీఎం నుంచి తీసిస్తే చాలంటూ ప్రాధేయపడతారు. ఇదంతా నిజమని భావించి కొందరు డబ్బు తీసి నేరగాళ్లకు ఇస్తున్నారు. చోరీకి గురైన పలు సెల్‌ఫోన్‌లను మార్కెట్‌లో విడదీస్తున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు చెబుతున్నారు. వాటి ఐఎంఇఐ నంబర్‌లు మార్చబడుతున్నాయి. మొబైల్ స్క్రీన్, కెమెరా, స్పీకర్ వంటి భాగాలను తదనంతరం, అసలు కంపెనీ ధరలతో పోల్చి చూస్తే, కస్టమర్‌ల నుండి కొంత ధరకు పొందిన ఇప్పటికే దెబ్బతిన్న మొబైల్‌లకు ప్రత్యామ్నాయ భాగాలుగా ఉపయోగించబడుతున్నాయి. తమ నేరాలను దాచిపెట్టడానికి అనధికార అప్లికేషన్‌లను ఉపయోగించడం ద్వారా సెల్ ఫోన్‌లను అన్‌లాక్ చేయడం, ఐ.ఎం.ఇ.ఐ నంబర్‌లను ట్యాంపరింగ్ చేయడంలో నైపుణ్యం కలిగిన ఎంపిక చేసిన ప్రదేశాలలో మొబైల్ సాంకేతిక నిపుణులతో మొబైల్స్ చోరీ చేస్తున్న వారు పరిచయాలను కలిగి ఉన్నారు. ధీంతో వీరి పని మరింత సులువవుతోంది. నగరానికి చెందిన ఓ బాధితుడు ఇటీవల తన ఫోన్ పోగొట్టుకున్నాడు. పాతఫోన్ అని పట్టించుకోలేదు. మరుసటి రోజు మరో ఫోన్‌లో పాత నెంబర్‌తో సిమ్‌కార్డ్ వేసి చూడగా డిజిటల్ చెల్లింపుల యాప్‌లు చూసుకోగా బ్యాంకు ఖాతాలోని 9 వేలు ఓ పెట్రోల్ బంక్‌లోని ఖాతాకు బదిలీ చేసినట్లు కనిపించడంతో అవాక్కయ్యాడు. ఆరా తీయగా ఫోన్ దొంగిలించిన వ్యక్తి, ఆ పని చేసినట్లు తెలుసుకున్నాడు. సెన్‌ఫోన్లు చోరీలు చేస్తున్న నేరగాళ్లు, తెలివిగా వాటిలోని యూపీఐ యాప్‌ల నుంచి ఖాతాల్లోని సొమ్ముకాజేస్తున్నారు. రహస్యంగా ఉంచాల్సిన యూపీఐ రహస్య పిన్‌ను కాంటాక్ట్ జాబితాలో సేవ్ చేయడం ఫోన్ పోయిన వెంటనే సిమ్, బ్యాంకు ఖాతాలు బ్లాక్ చేయకపోవడం ఖాతాల్లోని డబ్బుపోవడానికి ప్రధాన కారణమని పోలీసులు చెబుతున్నారు. ఫోన్ పోగొట్టుకున్నా చోరీ జరిగినా ఖరీదైన కొన్ని ఫోన్లు మినహా సాధారణ సెల్‌ఫోన్లు అన్‌లాక్ చేయడం తేలిక. నగరంలోని చాలా చోట్ల సెల్‌ఫోన్ దుకాణాదారులు ఫోన్లను అన్‌లాక్ చేసి కొత్త సెక్యూరిటీ కోడ్‌లు పెట్టడం వంటివి క్షణాల్లో చేసేస్తున్నారు. ఆ తర్వాత నేరగాళ్లు ఫోన్‌లోని యూపీఐ యాప్‌లను డిలీట్ చేస్తున్నారు. సిమ్‌కార్డు ఫోన్‌లోనే ఉండడంతో మళ్లీ యూపీఐ యాప్‌లు డౌన్‌లోడ్ చేసి ఆ డబ్బుతో ఖరీదైన వస్తువులు కొనుగోలు చేయడం లేదా ఇతరులకు డబ్బు బదిలీ చేసి నగదు తీసుకోవడం వంటివి చేస్తున్నారు. అదంతా గంటల వ్యవధిలోనే జరుగుతోంది. భవిష్యత్‌లో సమస్యలు రాకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫోన్ పోగొట్టుకున్నా, చోరీ అయినా ఆలస్యం చేయకుండా బ్యాంకు ఖాతాను తాత్కాలికంగా నిలిపి వేయించాలని చెబుతున్నారు. గూగుల్‌పే, ఫోన్‌పే, ఇతర డిజిటల్ చెల్లింపుల యాప్‌లను వెంటనే బ్లాక్ చేయాలని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఈఐఆర్? పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# సూపరింటెండెంట్ పాలన అట్టర్ ప్లాప్..!!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని అయిన కేజీహెచ్ హాస్పిటల్ ఎప్పుడు వివాదాలలో చిక్కుకుంటుంది.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన,ఏ సూపర్డెంట్ బాధ్యతలు చేపట్టిన కేజీహెచ్ లో పరిస్థితులు మారడం లేదు. ఎప్పుడు ఏదో సమస్యతో మీడియాకు ఎక్కిన సంఘటనలు..అనేక ఘటనలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి..ప్రస్తుతం సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆ అధికారి పాలన అట్టర్ ప్లాప్ గా కనిపిస్తుంది..!!ఈ సూపర్డెంట్ వచ్చినప్పటి నుంచి కూడా ఇక్కడ సమస్యలు మరింతగా పెరిగాయని రోగులు చెబుతున్నారు.ఈ ఆసుపత్రిలో ఏమి జరిగినా సూపర్డెంట్ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.కేజీహెచ్ లో ప్రతి సమస్యపై దృష్టి సారించి దాని పరిష్కరించాల్సిన సూపర్డెంట్ తనకు ఎటువంటి సంబంధం లేనట్లు వ్యవహరించడం పట్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి.అటు కేజీహెచ్ లో పనిచేసే సిబ్బంది కానీ ఇటు రోగులు కానీ అలాగే రోగుల బంధువులు కానీ సూపర్డెంట్ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.తాజాగా గురువారం మధ్యాహ్నం జరిగిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది.కేజీహెచ్ లో సుమారు 12 గంటల పాటు విద్యుత్ నిలిచిపోయి అక్కడ వివిధ వార్డులలో ఉన్న రోగులు ఇబ్బంది పడటం జరిగింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కేజీహెచ్ లో విద్యుత్తు లేకపోవడంతో అటు రోగులు ఎన్నో అవస్థలు పడ్డారు. ఒకరికి ఆక్సిజన్ సరిగా అందగా ప్రాణాలు విడిచిన సంఘటన కూడా చోటుచేసుకుంది.ఒకవేళ విద్యుత్తు ఉంటే ఆ వ్యక్తి ప్రాణం నిలిచి ఉండేది. దీనికి కారణం ప్రభుత్వమేనని విపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.గతంలో ఇక్కడ సిబ్బంది లంచాల పేరుతో రోగులను ఇబ్బంది పెట్టడం ఒక సమస్యగా మారింది. సుమారు 500 నుంచి 1000 రూపాయల వరకు రోగుల ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు.ఇది నేటికి కూడా కొనసాగుతుంది.ఇక కొన్ని వార్డులలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కూడా కనిపిస్తుంది.రోగులకు సరైన వైద్యం అందక వారు చనిపోయిన సంఘటనలు కూడా ఇక్కడ చోటు చేసుకున్నాయి.

### 12 గంటల పాటు నిలిచిపోయిన విద్యుత్..

గురువారం ఇక్కడ విద్యుత్ నిలిచిపోవడంతో దాదాపు 12 గంటల పాటు పేషెంట్లు తీవ్ర అవస్థలు పడ్డారు. బాలింతలు గర్భిణీలు చంటి పిల్లలతో ఉక్కిరి బిక్కిరి అయిపోయారు.మొబైల్ వెలుతురులో వైద్యం అందిస్తూ, కొవ్వొత్తుల వెలుగులో విధులు నిర్వహిస్తూ నర్సింగ్ సిబ్బంది కూడా పడరాని పాట్లు పడ్డారు.రాజేంద్రప్రసాద్ వార్డు, భావనగర్ వార్డుతో పాటు చిన్నపిల్లల వార్డు, గైనిక్ వార్డులలోని పేషెంట్లు 12 గంటల పాటు నరకం చూశారు. వాష్ రూమ్లలో నీరు కూడా రాకపోవడంతో మహిళా పేషెంట్లు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒకానొక దశలో పేషంట్ల గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కేజీహెచ్ అధికారులు కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేకపోయారని తీవ్ర విమర్శలు గుప్పించారు.మద్రిపాలేనికి చెందిన దేవి (45) ఆసుపత్రిలోని రాజేంద్రప్రసాద్ వార్డు కరెంట్ లేక,ఆక్సిజన్ అందక మృతి చెందిందని..ఆమె బంధువులు కేజీహెచ్ వైద్యులు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మరో వైపు కేజీహెచ్



సూపరింటెండెంట్,వైద్యులు మాత్రం ఆమె అనారోగ్యంతో చనిపోయింది అని తేల్చేశారు.

### మార్చురీ వద్ద నిర్మాణ పనుల సమయంలో తెగిన విద్యుత్ వైర్లు !..

కేజీహెచ్ మార్చురీలో అండర్ గ్రౌండ్ పనులు నిర్వహిస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో కరెంట్ నిలిచిపోయినట్లు వెల్లడైంది. ఆసుపత్రిలోని ప్రధాన వార్డులకు విద్యుత్ అందలేదు. విద్యుత్ నిలిచిపోవడంతో నీటి సరఫరా కూడా ఆగిపోయింది. గురువారం రాత్రి కేజీహెచ్‌లో రోగులు చిమ్మచీకట్లో గడిపారు. ఈ ఆసుపత్రిలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ రాలేదు.గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో మార్చురీ సమీపంలో నిర్మాణ పనులు చేపట్టారు. అక్కడ భూగర్భ కేబుల్ ఉందనే హెచ్చరికలు ఉన్నా కాంట్రాక్టర్ పట్టించుకోలేదు. నిర్మాణ పనులు చేస్తున్న వారినీ హెచ్చరించలేదు. ఫలితంగా యూజీ కేబుల్



విద్యుత్ వైర్లు కట్ అయ్యాయి. ఈ కేబుల్ తెగిపోవడంతో సబ్ స్టేషన్‌కు వెళ్లే లైన్లు దెబ్బతిన్నాయి. దీంతో పలు వార్డులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

### విద్యుత్ లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ రోగులు..

విద్యుత్ సరఫరా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.మధ్యాహ్నం సరఫరా నిలిచిపోయినా అధికారులు సత్వరమే స్పందించకపోవడంతో అర్ధరాత్రి వరకూ అవస్థలు పడాల్సి వచ్చింది. సాయంత్రం సమయంలో ఈపీడీసీఎల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పునరుద్ధరణ పనులు చేపట్టడం ప్రారంభించారు. సాధారణంగా యూజీ కేబుల్ వెళ్లిన మార్గంలో ఏవైనా తవ్వకాలతో కూడిన పనులు జరిగినప్పుడు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలి. కానీ కేజీహెచ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా రోగుల ఆరోగ్య భద్రతను గాలికొదిలేశారు.కేజీహెచ్‌లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు విద్యుత్ సరఫరా కోసం భారీ సామర్థ్యం ఉన్న జనరేటర్లున్నాయి. కానీ గత కొద్ది నెలలుగా ఈ జనరేటర్లు పనిచేయడం లేదు. ఇటీవల మోంథా తుపాను సందర్భంగా ఉన్నతాధికారులు తనిఖీలు చేసిన సమయంలో జనరేటర్లను త్వరితగతిన సరిచేయాలని ఆదేశించారు. అయినా సదరు జనరేటర్ కాంట్రాక్టర్‌పై కనీస చర్యలు తీసుకోలేదు సరికదా.. వాటిని బాగుచేయమని కూడా కేజీహెచ్ అధికారులు ఆదేశించకపోవడం గమనార్హం. ఆ రోజే ప్రభుత్వం మేల్కొని జనరేటర్లను బాగుచేసి ఉంటే.. ఈ రోజున ఈ దుస్థితి వచ్చేది కాదని పలువురు పేర్కొంటున్నారు.

### ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని సూపర్డెంట్ ..!!

యూజీ కేబుల్ కట్ అయి.. సరఫరా నిలిచిపోయినా ప్రత్యామ్నాయం చూడలేకపోయారు. అర్ధరాత్రి వరకూ కేజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర నాయుడు, ఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్‌ఈ శ్యామ్ బాబు పర్యవేక్షణలో మరమ్మతులు చేపట్టారు.విద్యుత్ నిలిచిపోయిన వెంటనే స్పందించి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది.కానీ గంటల తరబడి అక్కడ విద్యుత్తు లేకపోవడం వల్ల కేజీహెచ్ లో వివిధ వార్డులలో ఉన్న రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కేజీహెచ్ లో ఇంత జరుగుతున్న సూపర్డెంట్ గాని సంబంధిత అధికారులు గానీ ఎవరు కూడా పట్టించుకోలేదు.ఈ సమస్య కాదన్నట్లుగా వ్యవహరించారు.ఈ కారణంగానే కేజీహెచ్ అంధకారంలోకి వెళ్లిపోయింది. ఆక్సిజన్ అందక ఒక రోగి మృతి చెందడం జరిగింది

### ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే..!!

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే కేజిహెచ్ లో విద్యుత్ నిలిచిపోయిన సంఘటన జరిగిందని వైసీపీ నాయకులు, విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు.విశ్వం తెలుసుకున్న వెంటనే ఆయన గురువారం సాయంత్రం కేజీహెచ్ కి వెళ్లి అక్కడ రోగులను పరామర్శించారు.చీకట్లో రోగులు పడుతున్న అవస్థలను చూసి నిర్ఘాంత పోయారు.కేజీహెచ్ సూపర్డెంట్ విద్యుత్తు నిలిచిపోయిన సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మధ్యాహ్నం విద్యుత్ నిలిచిపోతే అర్ధరాత్రి వరకు జుత్తు పునరుద్ధరించే వరకు రోగులు ఎదురుచూడాల్సి వచ్చింది అన్నారు.సుమారు 10 గంటలపాటు ఇక్కడ విద్యుత్ నిలిచిపోవడం జరిగిందన్నారు. మధ్యాహ్నం విద్యుత్ నిలిచిపోతే వెంటనే తగిన ప్రత్యామ్నాయ మార్గాలు చూడకుండా సూపర్డెంట్ కాలయాపన చేయడం వలన ఒక రోగి ప్రాణం పోయిందని ఆరోపించారు.

# భారీ స్కేచ్ ను కొల్లగొట్టిన సైబర్ క్రైం పోలీసులు...!

- 89 లక్షల కు బాధితుడు కి శఠగోపం పెట్టిన 10 మంది నేరస్తులు
- సిపి ఆదేశాలతో రంగంలో దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు
- పూర్తిస్థాయిలో విచారణ
- 10 మంది నేరస్తులకు అరదండలు వేసిన సైబర్ క్రైం పోలీసులు
- కెట్టుగాళ్ళ తో అప్రమత్తంగా ఉండాలని సీపీ ప్రజలకు సూచన



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

భారీ మొత్తంలో బ్యాంక్ కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి ఢిల్లీ,బెంగళూర్,గోవా, భోపాల్,ఇండోర్ వంటి ప్రాంతాలో మోసపూరిత ట్రేడింగ్,బెట్టింగ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ముఠా సభ్యులు తో కలిసి ఇంటర్నేషనల్ లెవెల్ లో సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడుతున్న 10 మంది ముద్దాయి లను గోవా, భీమవరం,నిడదవోలు ప్రాంతాల్లో పట్టుకొని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.ఎండాడ ప్రాంతానికి చెందిన జైబి అహ్మద్ అనే భాదితుడికి ఇన్వెస్ట్మెంట్ పేరుతో సుమారుగా 89 లక్షల రూపాయలను లూటీ చేసి మోసం జరుగగా వెంటనే సీపీ ఆదేశాలతో సైబర్ క్రైమ్



పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ దర్యాప్తులో పలు నిజాలు బయటపడ్డాయని చెప్పారు.మొదటగా బాధితుడు 1930 కాల్ చేసి ఫిర్యాదు చేసిన వెంటనే ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో కంప్లయింట్ రిజిస్టర్ చేసిన తర్వాత ఎన్ సి ఆర్ పి పోర్టల్ ఇచ్చిన డేటా ఆధారంగా ఫండ్ ఫ్లో అందరూ అధిక మొత్తం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణ జిల్లాలకు చెందిన వ్యక్తుల కరెంట్ బ్యాంక్ అకౌంట్లకి జమ కావడం జరుగుతుందని గుర్తించడం జరిగిందన్నారు. డబ్బులు అక్కడ నుంచి వెంటనే వేరే వేరే రాష్ట్రాల్లో ఉన్న వ్యక్తుల కరెంట్ అకౌంట్ కి జమవుతుందని పేర్కొన్నారు.అక్కడి నుంచి డబ్బులు విత్డ్రా అయిన తర్వాత క్రిప్టో కరెన్సీ లోకి మారిపోతుందని, ఈ విధంగా నేరగాళ్లు ఎన్ సి ఆర్ పి 1930 లేయర్ సిస్టర్ ని బ్రేక్ చేసేందుకు ఈ విధమైన పన్నాగం చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల ఫండ్ మొదటి లేదా రెండవ లేయర్లోనే విత్డ్రాయి విత్డ్రా లేయర్ సిస్టం ని బ్రేక్ చేస్తున్నారని వెల్లడించారు. ఈ కేసులో పశ్చిమగోదావరి పాలకొల్లు మండలం చెందిన కావలి కోదండ రామాంజనేయులు అలియాస్ బాబి గతంలో రొయ్యల ,చేపల చెరువులు వ్యాపారం చేసి నష్టాలు రావడం చేత నిలిపివేసిన తర్వాత డబ్బులు అవసరాల కోసం తప్పుదారి పట్టి విశాఖలో ఉన్నటు వంటి రాజకుమార్ అనే వ్యక్తి ద్వారా సుమారుగా 10 కరెంటు బ్యాంక్ అకౌంట్ లు తెరిచి ఎకౌంట్ ని యాక్టివేట్ అయిన తర్వాత సైబర్ నేరస్తులు చెప్పిన భోపాల్, బెంగళూర్, గోవా ,ఇండోర్ ప్రాంతాలకు వెళ్లి ఇక్కడ వాళ్లతో హోటల్ రూమ్ తీసుకొని కరెంట్ అకౌంటు నుంచి భారీ మొత్తంలో ట్రాన్సాక్షన్ చేయటానికి ఓటిపి కోసం లింకెడ్ మొబైల్ నెంబర్ వాళ్లకి ఇచ్చి అదిక మొత్తంలో ట్రాన్సాక్షన్స్ చేసేవారని పేర్కొన్నారు. ఎకౌంటు ఫ్రీజ్ అయిన తర్వాత అక్కడి నుంచి తిరిగి విశాఖ కి చేరుకునేవాడని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం చెందిన తోటకూర రాజ్ కుమార్ ప్రధమ సూత్రధారి అని పేర్కొన్నారు. అకౌంట్ హోల్డర్స్ కి ప్రధాన ముఠా సభ్యులకి మధ్య సంధానకర్త అన్నారు. పదుల సంఖ్యలో ముఖ్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ లో కరెంట్ బ్యాంక్ అకౌంట్లను ఓపెన్ చేయించేవారని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం కి చెందిన మొహమ్మద్ గౌస్ షరీఫ్ ఐటిఐ చదువుకొని కావలి కోదండ రామాంజనేయులు వద్ద రొయ్యల, చెరువు చేపల బిజినెస్ చేసేవాడని పేర్కొన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నందు బ్లూ పార్క్ సి ఫుడ్స్, "శ్రీ రామా సి ఫుడ్స్ పేరు మీద కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి కమిషన్ కోసం ఇండోర్, ఢిల్లీ , బెంగళూరు కి వెళ్ళి సైబర్ నేరస్తులతో చేతులు కలిపేవారని అన్నారు.వెస్ట్ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం రామన్నపాలెం , బందరు పేటకి చెందిన మైలబత్తుల పవన్ డిగ్రీ మధ్యలో చదువు ఆపివేసి విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంవిపి బ్రాంచ్ లో హేమ ఏజెన్సీస్ అనే పేరుతో పర్ము ఓపెన్ చేసి ఫ్లైట్లో విశాఖపట్నం నుండి ఇండోర్ కు వెళ్ళిన తర్వాత ఒక రూమ్లో ఉండి సిమ్ కార్డు జి- మెయిల్ ఐడి సైబర్ క్రిమినల్ ముఠా కి అందించి తర్వాత భారీ మొత్తంలో ట్రాన్సాక్షన్ జరిగి సదరు అకౌంటు సుమారు మూడు నుంచి నాలుగు రోజులు రన్ అయిన తర్వాత బ్లాక్ అయిన వెంటనే కమిషన్ డబ్బులు తీసుకొని విశాఖపట్నంకి వచ్చేవాడని వెల్లడించారు. వెస్ట్ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, పెద్దమెరామ్ విల్లెజ్ కి చెందిన పెనుమత్స ప్రసాద రాజు బీటెక్ మెకానికల్ చదువు కొని హైదరాబాద్ నందు కోటక్ మహేంద్ర బ్యాంక్లో కరెంట్ అకౌంట్ ను ఓపెన్ చేసి మంచి కమిషన్ ఇస్తారని బ్యాంకు అకౌంట్స్ ను సైబర్ క్రైమ్ నేరస్తులకు కమిషన్ కోసం అందించేవాడిని తెలిపారు. విశాఖ పట్నం ఎండాడ సిరిగురి నగర్ కు చెందిన కరుటూర వెంకట నరేష్ ఎంబీఏ వరకు చదువుకుని ఎక్సెస్ బ్యాంక్ ఎంవిపి కాలనీ బ్రాంచ్ లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తూ సరైన డాక్యుమెంట్స్, ఎలాంటి ఫీల్డ్ విజిట్ లేకుండా ఆక్వా సి ఫుడ్స్ ధనుంజయ సి ఫుడ్ మరికొన్ని కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేయటానికి సహాయం చేశాడని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లా, సక్కినేటిపల్లి , అంతర్వేది టేకిశెట్టిపాలెం ప్రాంతానికి చెందిన కొలనాటి శివ వర్మ డిప్లొమా డిస్ కంటిన్యూ చేసి భీమవరంలో సీ ఫుడ్స్ కంపెనీ లో గ్రేడర్గా పనిచేసేవాడని, రాజకుమార్ తో జతకట్టి వినాయక ట్రేడర్స్ పేరుమీద బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ నందు కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి రాజ్ కుమార్ ద్వారా ఇండోర్ కి వెళ్లి అక్కడ సైబర్ నేరస్తులతో హోటల్లో ఉండి భారీ మొత్తంలో ట్రానా క్షన్ నిర్వహించి ఎకౌంటు ఫ్రీజ్ అయిన తర్వాత మరల భీమవరం చేరుకుని మరల శివ ట్రేడర్స్ పేరిట కర్ణాటక బ్యాంకులో అకౌంట్ తెరిచి రాజ్ కుమార్ కి అందించాడని వెల్లడించారు. వెస్ట్ గోదావరి జిల్లా తణుకు మండలం తెనాలికి చెందిన గుంటూరు పృద్విరాజ్ బీటెక్ కంటిన్యూ చేసి విశాఖపట్నం లో కన్స్ట్రక్షన్ కమిషన్ సూపర్వైజర్ చేసేవాడని, కమిషన్ కోసం ఇతను రాజ్ కుమార్ తో కలిసి బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంవిపి బ్రాంచ్ లో పృథ్వీ గ్లోబల్ ట్రేడర్స్ అకౌంట్ ఓపెన్ చేసి రాజ్ కుమార్ తో కలిసి ఇండోర్ వెళ్ళి అక్కడ వున్న ఆకాశ అనే వ్యక్తికి అందించేవాడని అన్నారు. ఇలా అతను కమిషన్ రూపంలో కొంత అమౌంట్ ని పొందేవాడని చెప్పారు. పశ్చిమగోదావరి తణుకు మండలం తెనాలికి చెందిన నడింపల్లి దిలీప్ పదో తరగతి వరకు చదువుకొని కన్స్ట్రక్షన్ కంపెనీలో సూపర్వైజర్ చేస్తూ బ్యాంక్ ఆఫ్ బరోడా నందు రియాన్స్ వర్మ ఎంటర్ప్రైజెస్ ఫారం పేరు మీద కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి రాజ్ కుమార్ తో కలిసి ఇండోర్ ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఫ్లైట్లో వెళ్లి అక్కడ ఉన్న వ్యక్తులకు ఎకౌంటు ఇచ్చి భారీ మొత్తం లో ట్రాన్సాక్షన్ చేసి అకౌంట్ బ్లాక్ అయిన వెంటనే తిరిగి భీమవరం చేరుకునేవాడిని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం చెందిన సాగి సాయి సూర్య సత్య కుమార్ రాజు బ్యాంక్ ఆఫ్ బరోడా నందు కరెంట్ అకౌంట్ లో ఓపెన్ చేసి రాజకుమార్ ద్వారా ఇండోర్ వెళ్లి నేరాలకు పాల్పడేవాడని,ఈ కేసు లో ప్రధాన ముద్దాయి అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో పనిచేస్తున్నందున ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేసామని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# జిల్లా ప్రజా పరిషత్ లో 150 ఏళ్ల 'వందే మాతరం ఉత్సవం

**విశాఖ సిటీ, నవంబర్ 7, మేజర్న్యూస్:** వందే మాతరం జాతీయ గీతం రచనకు 150 ఏళ్ల పూర్తియిన సందర్భంగా విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో శుక్రవారం చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభించారు. వందే మాతరం గీతం ఉత్సవాన్ని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఏడాది పొడవునా నిర్వహించబడుతున్న ట్లు ఈ సందర్భంగా అమే తెలిపారు. వేడుకలు ఈ ఏడాది నవంబర్ 7 నుండి వచ్చే నవంబర్ 7 వరకు సాగుతాయన్నారు. బంకిమ్చంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇది మనలోని దేశభక్తి భావనను మరియు మాతృభూమి పట్ల గౌరవాన్ని మేల్కొల్పే శక్తిని కలిగి ఉంది. ఈ ఘనతోత్సవ కార్యక్రమం ద్వారా యువతరం ఆ గీతంలోని భావోద్వేగాన్ని, చారిత్రక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ఇది ఒక సువర్ణావకాశం" అని పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. నారాయణమూర్తి, డెప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. రాజ్ కుమార్, పంచాయితీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. నారాయణమూర్తి మాట్లాడుతు ఏడాది పొడవునా జరిగే వేడుకలు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయితీల స్థాయిలో నిర్వహించ బడతాయన్నారు.



పాఠశాలల్లో వాదోపవాదాలు, వ్యాస రచన, పోస్టర్ తయారీ పోటీలు, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి ఒక్కరూ వందే మాతరం గీతంతో ఐక్యమవ్వాలని మేము అశిస్తున్నామన్నారు. ప్రజా పరిషత్ అధికారులు, ఉద్యోగులు మానవ హారంగా ఏర్పడి 'వందే మాతరం' బృందగానం చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఆకర్షణగా నిలిచింది. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కె.రాజ్ కుమార్, డిప్యూటీ సి.ఇ.ఓ. శ్రీనివాస్, యస్. సత్తిబాబు, వందే మాతరం యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతపై గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ఎలా ప్రేరణనిచ్చిందో వివరించారు. వారు జిల్లాలోని అన్ని స్థాయిలలో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి అవసరమైన సూచనలు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాబోయే రిపబ్లిక్ దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం వంటి ప్రధాన సందర్భాలలో ఈ వేడుకలు మరింత వైభవంగా కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. శ్రీనివాస్, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పరిపాలనాధికారులు పి.వి.వి.ఎన్. మూర్తి (ప్లానింగ్), ఎం.ఎన్. మూర్తి (ఎల్), పి.వి.వి.సతీస్.(జి) డి. మంజువాణి (పరిపాలన), రాజేశ్వరి (సి), ఏపీఎన్జీఓ సంయుక్త కార్యదర్శి ఎ. మన్మోహన్ సహా సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులచే వందేమాతరం గీతాలాపన



**మెరకముడిదాం నవంబరు 7 మేజర్ న్యూస్ :** వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారత స్వాతంత్రోద్యమంలో వందేమాతరం గీతం పోషించిన చారిత్రక ప్రాముఖ్యతను వివరిస్తూ బుదరాయబలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో గీతాలాపన చేయించారు. గీతం స్ఫూర్తిని స్మరించుకుంటూ శుక్రవారం జడ్పీ హైస్కూల్ మెరకముడుదాం నందు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు టీచర్స్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బంది అందరూ వందేమాతరం గీతాంజలి ఆలపించారు. అనంతరం వందేమాతర గీతం ప్రాముఖ్యతను దాని యొక్క చారిత్రక ప్రాధాన్యతను స్మరించుకున్నారు.

## ఉపాధి పని కల్పించండి

### – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, నవంబరు 07, మేజర్ న్యూస్ :** ప్రతి మండలంలో రోజుకు కనీసం వెయ్యిమందికి తక్కువ కాకుండా ఉపాధిపనులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై శుక్ర వారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. పనుల పురరోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల వేగాన్ని పెంచాలని, పనిలో పాల్గొనే వేతనదారులను సంఖ్యను గణనీయంగా పెంచాల్సి ఉందని చెప్పారు. ముఖ్యంగా తక్కువ ప్రగతి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. వందరోజుల పనికల్పనలో వెనుకబడిన మండలాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపడాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో ఫారం పాండ్స్ పనులను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. వచ్చేవారం నాటికి కనీసం 20 శాతం పనులనైనా మొదలు పెట్టాలని ఆదేశించారు. హార్టీ కల్చర్, అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, 12వ తేదీ తరువాత ఆమోదం తీసుకోవాలని సూచించారు. ఈ వారాంతానికి ఈ కెవైసి పనులను 95 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సరాసరి వేతనం పెంచేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకోవాలని, వారానికి కనీసం 10 రూపాయలైనా పెరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి ఎస్.శారదాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం జాతీయ గేయం ఆలాపన





**బొబ్బిలి, నవంబర్ 07, మేజర్ న్యూస్ :** బొబ్బిలి తాహసిల్దార్ కార్యాలయంలో శుక్ర వారం ఘనంగా వందే మాతరం జాతీయ గేయం ఆలాపన కార్య క్రమం తాహసిల్దార్ ఎం.శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గేయాన్ని అధికారులు, సిబ్బంది, మాజీ సైనికులు, పాఠశాల విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందే మాతరం జాతీయ గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి కోరిక మేరకు నిర్వహించడం జరిగిందని, దీని విలువను, స్ఫూర్తిని భావితరాలకు అందించడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిటి టికెవి సుబ్బారావు, ఈడిటి గౌరీ శంకర్రావు, సిఎస్ డిటి సాయి కృష్ణ, ఆర్ఐ రామకుమార్, మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, తాండ్ర పాపారాయ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ అంతా నిశ్శబ్దం..

### బోసిపోయిన భోగాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏసీబీ దాడులే ఇందుకు కారణమా





**భోగాపురం, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా భోగాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రతి నోట్లో నానుడిగా మారింది. అక్కడ ఏం జరుగుతోంది.. ఏం జరగబోతోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కీలకంగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దారిదోపిడి కథలకు చెల్లు చీటీ పడేలా మారిందంటూ కొందరు బహిరంగంగా వాపోతున్నారు. ప్రధానంగా ఉత్తరాంధ్రలోనే భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం కంటే అధికంగా ఇక్కడ ఆదాయం వస్తుందని అధికార గణాంకాలే చెబుతున్నాయి. కార్యాలయం మంచిదే అక్కడ "కీ" రోల్ మాత్రమే మంచిది కాదంటూ పలు విమర్శలకు దారితీస్తున్నాయి. మొన్న వాడు.. నిన్న వీడు.. రేపు మరొకడు.. అన్న ఏక వచనంతో ప్రజల నుండి వచ్చే మాటలు వింటుంటే అసహనానికి కూడా హద్దులు ఉంటాయా అన్నది ఇప్పుడే తెలుస్తోంది. పాపం పండితే వారే పోతారు అన్న కోణం.. ప్రశ్నించే తత్వం లేకపోవడం.. బ్రోకరిజాన్ని ప్రోత్సహించడం ఇవన్నీ లోబర్చుకునే పద్ధతులనే ఆదాయ మార్గాలుగా చేసుకుంటూ కొందరు అధికారులు రెచ్చిపోతున్నారు. ఇక ఈ ఏసీబీ సోదాల వల్ల మార్పు ఎవరిలో వస్తాదో వేచి చూడాల్సిందే..

## ఆర్థిక పరిస్థితి పెంపొందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే లోకం నాగమాధవి




**భోగాపురం, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితి పెంపొందించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నానని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. శుక్రవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వ హించిన జనవాణి పలు వినతులు వచ్చాయి. మత్స్య సంపదనే జీవనాధారంగా చేసుకున్న మూడు ముఖ్య తెగల మత్స్యకారుల ఆర్థికాభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. చెరువుల్లో చేపల పెంపకం, సంరక్షణ, వాటిని కాపాడుకోవడం ఎలా, వాటి ద్వారా సంపదను పెంచుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఎమ్మెల్యే వారితో చర్చించారు. మన ప్రాంతంలోనే హోల్‌సేల్ మార్కెట్లను ఏర్పాటు చేయడం ద్వారా మత్స్య సంపద మీద ఆధారపడిన కులాల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి చేపట్టాల్సిన చర్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, క్లస్టర్ ఇంచార్జ్ పల్లంట్ల జగదీష్, సిహెచ్సి కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, పడాల శ్రీనివాసరావు, మత్స్యకార సంఘ నేతలు, నాయకులు పాల్గొన్నారు.

## తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** బంగారమ్మ తల్లి దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలో గడసాం గ్రామంలో శుక్రవారం శ్రీబంగారమ్మ తల్లి గుడి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రామస్తులు ఐక్యమత్యంతో ఆలయ నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రత్యేక పండగ వాతావరణంలో గ్రామ దేవతలను ఆరాధించడం చాలా శుభ పరిణామం అన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు.

ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జడ్పీటిసి రౌతుజేశ్వరి, వైస్ ఎంపీపీ మిత్తి రెడ్డి రమేష్, సర్పంచ్ నేతేటి దీపిక, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్ర శేఖర్, మాజీ అధ్యక్షులు బోడ సింగి సత్తిబాబు, స్థానిక నాయకులు మజ్జి మహేష్, నేతేటివెంకటరమణ, మజ్జి అప్పల నాయుడు, రేవల్ల ప్రసాద్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని, ప్రసాదములు స్వీకరించారు.

## ఉపాధి హామీ పథకం వేతనదారులకు పని కల్పించాలి: ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, నవంబర్ 07: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో ఉపాధి హామీ పథకం కీంద ఎక్కువ మందికి పని కల్పించాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఉపాధి హామీ పథకం పనులపై స్థానిక ఏపీవో తో ఈసీ మరియు టెక్నికల్ అసిస్టెంట్లతో శుక్రవారం అత్యవసర సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగినది. వేతన దారులు ఎక్కువమంది పనిచేసేలాగా అవేర్నెస్ కల్పించవలసిందిగా ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం బొబ్బిలి నందు అందరు పంచాయతీ కార్యదర్శులు తో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఉన్నారు. అందు శానిటేషన్, క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్, స్వమిత్వ, కౌశలం, వాట్సాప్ అవగాహన, ఆధార్ అప్డేషన్‌పై తగు సూచనలు జారీ చేయడం అయినది.

## విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు

### – అధ్యక్షుడిగా లింగాల నరసింగరావు
### – ప్రధాన కార్యదర్శిగా వేదుల సత్యనారాయణ





**విజయనగరం టౌన్, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా లింగాల నరసింగరావు, ప్రధాన కార్యదర్శిగా వేదుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా బట్టు డేవిడ్ రాజు, సంయుక్త కార్యదర్శి ఎం. రవికుమార్, కోశాధికారిగా ప్రత్తిపాటి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా సునీతా రెడ్డి, విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఏపియూడబ్ల్యూజేకు అనుబంధంగా ఈ సంక్షేమ సంఘం ఉంటుందని సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింగరావు చెప్పారు.

# నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి..

**- ధర్మాన కృష్ణచైతన్య**



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పార్టీ కార్యాలయంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శుక్రవారం ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న నరసన్నపేట పట్టణం లో నిరసన ర్యాలీ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు, పార్టీ నాయకులు ప్రజలు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ పార్టీలకతీతంగా విద్యార్థులు, యువకులు, మేధావులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు అవ్వాలని కోరారు . ఈ కార్యక్రమం లో ఎంపీపీలు ఆరంగి మురళిధర్, వాన గోపి,జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, జిల్లా కార్యదర్శి మెజ్జాడ శ్యామలరావు , నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్ , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, మండల రైతు విభాగ అధ్యక్షులు చెంచల జోగారావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విఠల్ రావు మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు దువ్వరపు ప్రసాద్, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు , జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాస్, మండల యూత్ ఉప అధ్యక్షులు కళ్యాణం శ్రీనివాస్, సర్పంచ్ ఆడంగి సూరి , రాజారావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మూలపేట పోర్ట్ యాజమాన్యం దౌర్జన్యం


**- హైకోర్టు ఆదేశాలు బేఖాతార్**

**- పరిహారం చెల్లించకుండా రోడ్డు ఎలా నిర్మిస్తారు?**

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉప్పు పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు**



**సంతబొమ్మాళి, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మూలపేట పోర్ట్ యాజమాన్యం ఉప్పుమడుల్లో దౌర్జన్యంగా రైల్వే లైన్ కోసం రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఎన్.ఎస్ కంపెనీ చెందిన యాజమాన్యం, ఉప్పు కార్మికులు, సిబ్బంది శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే నౌపడ సాల్ట్ రన్ 1956 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గత 65 ఏళ్లుగా 375.64 ఎకరాల్లో ఉప్పుసాగును చేస్తున్నారు. ఏటువంటి సమాచారం ఇవ్వకుండా నష్టపరిహారం చెల్లించకుండా ఉప్పుమడుల మీదుగా పోర్ట్ యాజమాన్యం రైల్వే లైన్ కోసం రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఉప్పు తయారీ యాజమాన్యం, కార్మికులు పోర్ట్ రోడ్డు నిర్మాణం పనులను ఆపాలని చెప్పిన దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణ పనులను పోర్ట్ సిబ్బంది చేపడుతున్నారు. హైకోర్టు ఆర్డర్ ఉన్న పోర్టు యాజమాన్యం దౌర్జన్యంగా ఉప్పుమడుల మీదుగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నరని, దీంతో ఉప్పు పంటకు నష్టం జరిగిందని యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ పరిశ్రమలో చుట్టుపక్కల వివిధ గ్రామస్తులు పనిచేస్తున్నారని వాళ్ళకి ఇబ్బంది కలిగే అవకాశం ఉందని యాజమాన్యం తెలుపుతోంది. కోర్టు స్టేటస్ కో ఆర్డర్ జారీ చేసినప్పటికీ పోర్టు యజమాన్యం హైకోర్టు ఆదేశాలు పట్టించుకోకుండా బేఖాతార్ చేయడం విశేషం. పోర్ట్ యాజమాన్యం స్పందించి ఉప్పు పరిశ్రమకు న్యాయం చేయాలని ఉప్పు యాజమాన్యం కోరుతుంది.



# ప్రజాసమస్యల పరిష్కారమే నా ధ్యేయం

**- ప్రజాదర్బార్ కు అశేష జనవాహిని**

**- ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం నవంబర్ 7 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు.శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం .. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిష్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్ లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు శుక్రవారం జనవాహినితో కిక్కిరిసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు.శంకర్ తనదైన శైలిలో పరిష్కారమార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, వికలాంగుల బృందం, ప్రజాదర్బార్ కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిష్కారమే నా ధ్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం కూడా జరిగింది.

# చట్టాలపై అవగాహన కలిగివుండాలి

**- ఫుల్ అడిషనల్ చార్జి సివిల్ జడ్జి ఎం.రోషిణి**

**కోటబొమ్మాళి, నవంబరు 7, మేజర్‌న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని కోటబొమ్మాళి ఫుల్ అడిషనల్ చార్జి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), మండల న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ కుమారి ఎం.రోషిణి తెలియజేసారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు మేరకు కోటబొమ్మాళి కోర్టు నందు ఈ నెల 9న జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పిల్లలకు "ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మరియు భారత రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు" వాటి మీద వ్యాస రచన పోటీలను నిర్వహించి పిల్లలకు బహుమతులను అందించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం వుండాలని తెలియజేసారు. అలాగే ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మరియు భారత రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు, విద్య హక్కు మొదలైన చట్టాలు గురించి వివరించారు. ఈ సదస్సులో కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు శ్రీ ఎల్.శ్రీనివాసులు, ఇతర న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మహేంద్రతనయ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మహేంద్రతనయ ఆఫ్షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి మెళియాపుట్టి, పలాస, వజ్రపుకొత్తూరు, నందిగాం తదితర మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాజెక్టు పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టు పనులకు ప్రధాన అడ్డంకిగా ఉన్న భూసేకరణ సమస్యలపై కలెక్టర్ దృష్టి సారించారు. భూసేకరణ ఇతర పనులకు సంబంధించిన పాత పెండింగ్ బిల్లులు దాదాపు రూ. 16.20 కోట్లు తక్షణమే విడుదల చేయడానికి ప్రతిపాదనలు పంపాలని వంశధార భూసేకరణ విభాగాన్ని కలెక్టర్ ఆదేశించారు. పునరావాసం, పునర్నిర్మాణం ప్యాకేజీలు అందించడానికి అదనంగా రూ. 24.50 కోట్లు (భూసేకరణకు రూ. 12 కోట్లు, ఆర్ అండ్ ఆర్ లబ్ధిదారులకు రూ. 12.50 కోట్లు) అవసరమని అధికారులు నివేదించగా, ఈ నిధుల ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. పలాస– పర్లాకిమిడి డైవర్షన్ రోడ్డుకు సంబంధించిన భూసేకరణ దాదాపు పూర్తయిందని అర్హులైన వారికి చెల్లింపులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజీలు, డబుల్ స్టోర్డ్ భవనాలు, డబుల్ చెల్లింపులు వంటి సమస్యలపై ఆర్డీవో, టెక్కలి, సంబంధిత తహసీల్దార్లు పూర్తిస్థాయి నివేదికలను త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి జాప్యం జరగడానికి వీలు లేదని, రైతులకు సాగునీరు పలాస – కాశీబుగ్గ పట్టణానికి మంచి నీరు అందించాలనే లక్ష్యాన్ని అధికారులు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.వెంకటేష్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణ మూర్తి, ప్రత్యేక ఉప కలెక్టర్ జయ దేవి, టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, వంశధార ఇంజినీరింగ్ అధికారులు హాజరయ్యారు.

# సమస్యలు పరిష్కారమే నా ఎజెండా ..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** కత్తిరివానిపేటకి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు.ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వాళ్ళు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎస్. రమేష్ 8వ వర్ధంతి కార్యక్రమం




**ఆనందపురం, నవంబరు 7, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామంలో కామ్రేడ్ ఎస్. రమేష్ 8వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎస్. రమేష్ భవన్‌లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగరాణి ,ద్రాక్షాయిని మాట్లాడుతూ కామ్రేడ్ రమేష్ మహిళల అభ్యున్నతికి, ప్రజా సేవలకు చేసిన కృషి అపారమని తెలిపారు. కార్మికులు కర్షకుల కోసం రమేష్ సేవలు మరుపు రాని ఉన్నారు.ఆయన సేవలను స్మరించుకుంటూ సామాజిక న్యాయం కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కే. దక్షయణి, కే. నాగరాణి, ముత్యాలమ్మ, జి. దుర్గారావు, రామలక్ష్మి, నర్సీయమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటి పురుషుల మహిళల జూడో జట్టు ఎంపిక

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్శిటీ పురుషుల, మహిళల జూడో జట్టు ఎంపిక జరిగింది. ఈపోటీల సౌత్ వెస్ట్ జోన్ జూడో పోటీలు భూపాల్ ఎస్ఎజిఈ యూనివర్శిట్‌లో ఈనెల 9 నుంచి 11 వరకు మహిళల జూడో పోటీలు, 11 నుంచి 13 వరకు పురుషుల జూడో పో టీలు జరుగుతాయని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజ యమోహన్ తెలిపారు. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యావిభాగం క్రీడా మైధా సంలో క్రీడాకారులను ఏయూ వీసీ ఆచార్య జీపీ శేఖర్‌అభినందనలు తెలిపారు.యూ నివర్శిటి ఆడే క్రీడా కారులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నా రు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టీ షారోన్ రాజు, ఏయూ చీఫ్ సెక్రూరిటీ డీన్ ఆచార్యసిహెచ్ ఆషాఇమ్మానియల్ రాజ్, ఇంటర్నేషనల్ హాస్ట ల్ చీఫ్ వార్డెన్ ఆచార్య యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతం ఆలాపన




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం క్రీడా మైదానం వద్ద దేశభక్తిని తెలియజేస్తూ వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఏయూ క్యాంపస్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని వందేమాతర గీతాన్ని గానం చేశారు. ఏయూ సంగీత విభాగం విద్యార్థులు శ్రావ్యమైన గానానికి వందలాది మంది యువత గళం తోడయ్యింది. దేశభక్తిని యువతలో నింపుతూ, జాతీయ భావాన్ని చాటే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, కె.సీతామాణిక్యం, ఆర్. పద్మశ్రీ, ఎం.వి.ఆర్. రాజు,నగ రాజ కుమార్, జి. గిరిజా శంకర్, జి. శశిభూషణ రావు, క్రీడా విభాగం సందాలకులు ఆచార్య ఎన్ విజయ మోహన్, డీన్లు ఆచార్య ఎన్. ఎం యుగంధర్, ఆచార్య సి. హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, ఆచార్య టి. షారోన్ రాజు, ఆచార్య ఏ.పల్లవి, ఆచార్య ఎస్. హరనాథ్, కె శ్రీనివాస రావు త దితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో అందరిలోను భావోద్వేగాన్ని పెంపొందించిందన్నారు.

## డాక్టర్ ఎల్ బి కళాశాలలో భారత్ స్కౌట్స్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఎల్ బి కళాశాలలో భారత్ స్కౌట్స్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌటింగ్ ఉద్యమంలో లార్డ్ బాడెన్ పావెల్, ఒలావా బాడెన్ పావెల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లును ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.కె. చక్ర వర్తి, కె. సోమేస్వర్ రెడ్డి. ప్రిన్సిపాల్ జూనియర్ కళాశాల అర్పించారు. మేజర్ టి. బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ బి.ఆర్.ఎస్ లక్ష్మణ రెడ్డి, రేంజర్ లీడర్ జి. సూర్య, కె. స్వాతి యాద ఏ. విద్యార్థులు పాల్గొన్నారు.

# సింహాచలం స్టేషన్‌లో మాక్ డ్రిల్..!

- ఒక్కసారిగా ప్రయాణికుల్లో అలజడి
- ప్రమాదాల నుండి ఎలా బయట పడాలి అనే విధంగా మాక్ డ్రిల్ నిర్వహణ
- డ్రిల్ ను సెక్సాస్ గా నిర్వహించిన రైల్వే డిఆర్ఎం లలిత్ బోహ్రా

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ సింహాచలం రైల్వే స్టేషన్‌లో రియల్-టైమ్ రెస్క్యూ డ్రిల్ ను శుక్రవారం నిర్వహించారు.బహుళ విభాగాలలో అత్యవసర సంసిద్ధత మరియు సమన్వయంపై దృష్టి సారించే విధంగా మాక్ డ్రిల్ చేపట్టారు.ఈ సిమ్యులేషన్‌లో దశలవారీ రైలు పట్టాలు తప్పడం, ప్రయాణీకుల తరలింపు మరియు తక్షణమే ప్రథమ చికిత్స అలాగే మెకానికల్, క్యారేజ్ అండ్ వ్యాగన్, భద్రత,ఆపరేషన్స్, వాణిజ్య, రైల్వే రక్షణ దళం, వైద్య, పౌర రక్షణ, సిబ్బంది శాఖ, ఆర్థిక మరియు సిగ్నల్ అండ్ టెలికాం బృందాలు చురుకుగా పాల్గొన్నాయి. ఇంటర్-ఏజెన్సీ సహకారం మరియు ప్రతిస్పందనను అంచనా వేయడానికి స్థానిక అగ్నిమాపక సేవలు మరియు అంబులెన్స్ యూనిట్లు కూడా ఈ మాక్ డ్రిల్ పాల్గొన్నాయి.ప్రమాదాలు మరియు విపత్తు నిర్వహణ సమయంలో సంసిద్ధత మరియు సమన్వయాన్ని అంచనా వేయడం ఈ డ్రిల్ యొక్క లక్ష్యం అని డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా తెలిపారు. వివిధ కోచ్‌ల నుండి ప్రయాణీకులను యాక్సెస్ చేయడం మరియు వారిని బయటకు తీసుకురావడం రెస్క్యూ బృందాలకు సహాయం చేయడానికి మూడు కోచ్‌లను ఉపయోగించామని చెప్పారు. ఒకటి ఎయిర్ కండిషన్డ్ మరియు రెండు నాన్-ఎసి ఈ డ్రిల్ లో వాడినట్లు తెలియజేసారు. ప్రయాణికులుగా నటిస్తున్న వారికి అక్కడికక్కడే వైద్య సంరక్షణ లభించింది మరియు దెబ్బతిన్న కోచ్ విభాగాలను భద్రతా ప్రోటోకాల్‌ల ప్రకారం తిరిగి తరలించారు.ఏసీ కోచ్‌ల నిర్దిష్ట నిర్మాణం కారణంగా,ప్రత్యేక సాధనాలు మరియు సాంకేతికతలు అవసరమయ్యాయి, వీటిని డ్రిల్ విజయవంతంగా పరీక్షించింది. జట్లు నీటి అడుగున రెస్క్యూ సామర్థ్యాలను కూడా ప్రదర్శించాయి, వివిధ రకాల అత్యవసర పరిస్థితులకు వారి సంసిద్ధతను హైలైట్ చేశాయి.వివిధ విభాగాల సీనియర్ అధికారులు కార్యకలాపాలను పర్యవేక్షించారు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర సామాగ్రి, ప్రథమ చికిత్స మరియు వైద్య ఏర్పాట్లను తనిఖీ చేశారు."ఊహించని సంఘటనల సమయంలో ప్రాణాలను కాపాడటానికి సంసిద్ధత చాలా ముఖ్యం. ఈ డ్రిల్ ప్రతి బృంద సభ్యుడు వారి బాధ్యతలను అర్థం చేసుకునేలా చేస్తుందిమరియు మా నిజ-సమయ సంక్షోభ ప్రతిస్పందనను బలపరుస్తుందని లలిత్ బోహ్రా తెలిపారు.

## 13వ వార్డు టిడిపి నూతన కమిటీ ఎన్నిక

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో....**

**- వార్డు అధ్యక్షుడిగా ఏడువాక సన్యాసిరావు**




**ఆరిలోవ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సమక్షంలో నాయకులు, కార్యకర్తలు మధ్య 13వ వార్డు నూతన అధ్యక్షుడిగా ఏడువాక సన్యాసిరావుని ఎన్నుకున్నారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శిగా తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులుగా మారిక జగన్నాథరావు,కిల్లం శెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా సోనాపురం సుధాకర్, గుంజ శ్రీనివాసరావు కార్యనిర్వహణ కార్యదర్శులుగా మంగరాజు గణపతి రావు, గలాల రమణమూర్తి కోశాధికారిగా నెల్లి అప్పారావు, ప్రచార కార్యదర్శిగా వారణాసి అప్పారావు,అధికార ప్రతినిధిగా పంగా రాధమ్మ కార్యవర్గ సభ్యులుగా ఓసెట్టి పైడ్రాజు, నేతల త్రినాధరావు, వై. సూరిబాబు,ఆర్ వెంకట్రావు,కే వెంకటేష్,చింతలపూడి నాగేశ్వరరావు, ప్రశాంత్, నరేష్ దేవర శ్రీనివాసరావు, ఎస్.కె సేద్ లను వార్డు నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ నూతన కమిటీ వార్డులో పలు కార్యక్రమాల్లో పాల్గొని పార్టీకి మంచి పేరు తేవాలని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి ఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ ఈ పదవి ఇచ్చినటువంటి విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి, పాత్ర కండ ధర్మారావుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ప్రతి కార్యక్రమంలో కమిటీ సభ్యులందరినీ కలుపుకుంటూ అహర్నిశలు పార్టీకి సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సంధ్య వేళ సాయంత్రం.. అనుభూతుల సంగమం

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నిత్యం పాఠాలు బోధించే ఆచార్యులు జీవిత పాఠాలను బోధిస్తూ విద్యార్థులకు మార్గదర్శ కులుగా మారిపోయారు. చల్లని సాయంత్రం వేళ విద్యార్థులతో మమేకమయ్యారు. వారి భవిష్యత్తును మలచుకోవడానికి విలువైన సూచనలు చేసారు. తాము ఆచార్యులమనే విష యాన్ని మరచి తల్లిదండ్రుల్లా విభాగ విద్యార్థులతో మాట్లాడారు. వారి సంతోషాలను, సమస్య లను ఎంతో ఓపికగా విన్నారు. వారి భవిష్యత్తు మలచుకోవడానికి అవసరమైన విలువైన సూచనలు అందించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నా విభాగం-నా కుటుంబం అనే నినాదంతో నూతనంగా శుక్రవారం సాయంత్రం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రారంభించిన "సంధ్య" కార్యక్రమం విశ్వవిద్యాల యంలో ఒక నూతన ఒరవడికి నాంది పలికింది. విభాగ విద్యార్థులు, ఆచార్యులు, బోధనేతర సిబ్బంది మధ్య మరింత సత్సంబంధాలు పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్, జూనియర్ విద్యార్థులంతా స్నేహితులుగా మారిపోయారు. బృందాలుగా కూర్చుని మనసుకు నచ్చిన అనేక అంశాలను ముచ్చటించారు. సీనియర్లు మ అనుభవాలను, అనుభూతులను జూనియర్ విద్యార్థులతో పంచుకున్నారు. అంతలోనే అక్కడకు చేరుకున్న ఆచార్యులు తమ స్తానాన్ని మరచి, వారి స్థాయికి దిగి విద్యార్థుల పక్క నే కూర్చుని మనసెరిగి వారి మాటలను, వారి ఆలోచనలు, భావాలను తెలుసుకునే ప్రయ త్నం చేశారు. కొత్తగా వర్సిటీలో అడుగుపెట్టిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల కలలను, చివరి సంవత్సరంలో ఉన్న విద్యర్థుల ఆకాంక్షలను, మధ్యసంవత్సరంలో ఉన్న విద్యర్థుల ఆశలను అడిగి తెలుసుకున్నారు. తాము ఎంచుకున్న రంగంలో నిష్ణాతులుగా ఎదగడానికి సూత్రాలు, ఉన్నత విద్యను పొందే అవకాశాలు వంటి అనేక అంశాలు ఇక్కచ చర్చకు వచ్చాయి. విద్యార్థినులు సైతం తమ సందేహాలు, సమస్యలు ఎటువంటి భయం లేకుండా తల్లితండ్రులతో సమానమైన ఆచార్యులతో స్వేచ్ఛగా పంచుకున్నారు. "సంధ్య" సమయం విభాగంలో ఒక నూతన సానుకూల ఆలోచనలకు, నూతన దిశానిర్దేశం అందించే వేదికగా నిలచింది. కార్యక్రమం అంతా నవ్వులు పంచుతూ ఎంతో ఆహ్లాదకరంగా సాగింది. కార్యక్రమాన్ని వినూత్నంగా విద్యార్థులతో జ్యోతి ప్రజ్వలన చేయిస్తూ ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ ప్రారంభించిన విధానం విద్యార్థులకు విశ్వవిద్యాలయం అందిస్తున్న ప్రాధినిధ్యానికి నిదర్శనంగా నిలచింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలోచనలకు పెంచుకునే వేదికగా ఈ కార్యక్రమం నిలవాలన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య సహృద్భావ వాతావరణం పెంపొందించడం కళాశాల రోజులు ఒక మధుర జ్ఞాపకంగా నిలవడం లక్ష్యమన్నారు. విభాగాధిపతి ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ఆచార్యుల మధ్య సంభాషణలు పెరగడానికి, విభాగంలో మంచి వాతావరణం పెంపొందించడానికి ఇవి ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, పీజీ, యూజీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న రూ.400 కోట్ల బిల్లులను చెల్లించాలి

**-జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**



**విశాఖపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** గత 13 నెలలుగా పెండింగ్ లో ఉన్న రూ.400 కోట్లలో కనీసం ఆరు నెలల బిల్లులను వెంటనే చెల్లింపు జరపాలని జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జీవీఎంసీ పరిధిలో వివిధ రకములైన అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లుల బకాయిలు చెల్లించాలని శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహ వద్ద నల్ల రిబ్బన్లు ధరించి ధర్నా చేపట్టారు. నిరసనలో ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఎస్డిఎఫ్, జిజిఎంపీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. తాము కడుతున్న డిపాజిట్లను ఈఎండి, ఎఫ్ ఎస్ డి, ఏ ఎస్ డిలు రెండు సంవత్సరాల కాల వ్యవధి అయిన వెంటనే తమకు అందేలా సాఫ్ట్వేర్ తయారు చేయాలని కోరారు. పద్ధతి ప్రకారం కాంట్రాక్టు పేమెంట్లు జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదారులో బిల్లులు ఇచ్చే విధానం పూర్తిగా నిలిపివేయాలన్నారు. జీవీఎంసీ బడ్జెట్ ఉన్న వర్కులకు మాత్రమే టెండర్లు పిలవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నిధి పోర్టల్ నుండి జీవీఎంసీ కి మినహాయింపు ఇవ్వాలని కోరారు. జీవీఎంసీ వారు చెల్లింపులు జరిపిన లిస్టును జీవీఎంసీ అకౌంట్స్ అధికారులు పోర్టల్ లో పొందుపరచాలని చెబుతూ పై సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధర్నా అనంతరం ర్యాలీగా వెళ్లి జీవీఎంసీ కమిషనర్, మేయర్ లకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో యూనియన్ అధ్యక్షుడు పీ.వీ.వి.నాగరాజు, గౌరవ అధ్యక్షులు టి వీరారెడ్డి, ఆర్వి రమణారావు, వైస్ ప్రెసిడెంట్ జి సింహాచలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రమేష్, అధిక సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.




## లెక్చరర్ నారాయణరావును అరెస్టు చేసిన పట్టణ పోలీసులు

**నర్సీపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నర్సిపట్నం, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఎకనామిక్స్ గెస్ట్ లెక్చరర్ కోన నారాయణరావు, అదే కాలేజీ లో డిగ్రీ మొదటి సం.రం చదువుచున్న అమ్మాయిని లైంగికంగా హెరాస్ చేసిన విషయమై స్టూడెంట్ ఇచ్చిన స్టేట్మెంట్ పై శుక్రవారం ఉదయం సి.ఆర్.ఎన్.ఓ.: 234/2025 ఖ/ం 75 (1) , 78 (1) బి.ఎన్.ఎస్. గా కేసును నమోదు చేసి. అరెస్టు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు దర్యాప్తు లో భాగంగా కొంతమంది విద్యార్థులు ను, కాలేజీ సిబ్బందిని విచారణ చేసి మధ్యాహన్నం సదరు ఎకనామిక్స్ గెస్ట్ లెక్చరర్ ను నర్సిపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అరెస్టు చేసి దర్యాప్తు అనంతరం గౌరవ నర్సిపట్నం .ఏ జె ఎఫ్ సి ఎం కోర్టు వారి ముందు హాజరు పరిచమని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



## మరమ్మతులకు గురైన పాఠశాలల పరిశీలన



**దేవరాపల్లి, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మరమ్మతులకు గురైన మండలంలోని ముసిడిపల్లి, ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సర్వ శిక్ష అభియాన్ డిఈ గణేష్ శుక్రవారం పరిశీలన చేశారు. అదేవిధంగా భవిత సెంటర్, కేజీబీవీ, ఎంఆర్సి భవనాలను పరిశీలించి మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. భవిత సెంటర్ పిల్లల టాయిలెట్ రిపేర్లకు గ్రాంట్ చేస్తామన్నారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న భవనాలను పరిశీలించారు. ఆయన వెంట ఈఈ నరసింహారావు, ఎంఈఓ 2 వి ఉషారాణి, ఆయా పాఠశాల హెచ్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ పరీక్ష కేంద్రాల పరిశీలన



**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , అచ్యుతాపురం పదో తరగతి పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ అధికారి ఎ. శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ రామరాజు ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో డెస్కులు, విద్యుత్, నీటి సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీటి వసతి తదితర అంశాలపై ఆరా తీస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానంలో అభివృద్ధి పనులుకు శంకుస్థాపన

**పరవాడ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోని స్మశాన వాటికకు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు చొరవతో ఎన్ టి పి సి ఎస్ ఆర్ నిధులు 12 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.గ్రామం స్మశాన వాటిక అభివృద్ధి పనులుకు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంపౌండ్ వాల్, ఆధునిక టైల్స్, చనిపోయిన వారి బంధువులు వేచి ఉండేందుకు వెయిటింగ్ హాల్ నిర్మాణంతో ఈ స్మశాన వాటిక సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పైల రామచంద్రరావు, పెద్ద చెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ

### – రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

**అచ్యుతాపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలో ఉన్న రైతులు ,మహిళలు సాయంత్రం తర్వాత పాలు పట్టుకుని ఇంటికి మరియు పాలకేంద్రానికి వెళ్తున్న సమయంలో చీకటిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ , రాజకీయాలకు అతీతంగా సొంత నిధులతో 12 మూల సంఘాలకు వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని గత నెలలో జరిగిన మునగపాక రైతు సంఘం సమావేశంలో హామీ ఇచ్చారు. ఆ హామీని నేటి రోజు శనివారం నెరవేర్చారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలోని ములబంద గోడి రైతు సంఘానికి స్వయంగా వెళ్లి, అక్కడి రైతులతో కలిసి సొంత నిధులతో వీధి దీపాల ఏర్పాటు చేపట్టారు. రాత్రి నాటికి దీపాల అమరిక పూర్తవ్వడంతో, సాయికృష్ణ రైతు సంఘం సభ్యులతో కలిసి వీధి దీపాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. చేల దాకా వెలిగిన లైట్లతో గ్రామం ప్రకాశమానమై, ప్రజల్లో ఆనందం నెలకొంది. సాయికృష్ణ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు, ప్రజల అవసరాలను గుర్తించి సొంత నిధులతో చేసిన ఈ సేవా



కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా ములబంద గోడి రైతులు మరియు మునగపాక రైతు సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, గ్రామా శాఖ అధ్యక్షుడు దాడి శివ, ములబంద గోడి రైతు సంఘం అధ్యక్షుడు తెలుగు దొడ్డి నుకరాజు, కార్యదర్శి దాడి శివ నాగ అప్పారావు, సురిసేట్టి దుర్గినాయుడు, సురిసేట్టి శ్యాం మరియు ములబంద గోడి రైతులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో ఉన్న కర్రి సాయికృష్ణ గారి ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో విశేషంగా ప్రశంసలు అందుకున్నారు.

## కామ్రేడ్ రమేష్ కి నివాళి అర్పించిన సిఐటియు




**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ రమేష్ ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా అచ్యుతాపురంలో నివాళులర్పించడం జరిగింది. ముందుగా రమేష్ చిత్రపటానికి రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు పూలమాలవేశారు . అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, అచ్యుతపురం మండల కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుతూ కామ్రేడ్ రమేష్ విద్యార్థి దశ నుండి తన జీవితాన్ని ప్రజలకి అంకితం చేశారని విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ఉమ్మడి విశాఖ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి గా చిట్టివలస జూట్ మిల్లు కార్మికులు సమస్యలపై అలుపెరును పోరాటం చేశారని ఆశ, అంగన్వాడీ, మిడ్ డే మిల్, విఆర్ఏ, ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ కార్మికుల సమస్యలపై పనిచేసి ఎస్ ఈ జడ్, పరవాడ ఫార్మా ,ఎన్ ఏ ఓ బి, బార్కు నిర్వాసితుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు ఎస్ ఈజెడ్ ప్రాంతంలో కార్మిక చట్టాలు, కనీస వేతనం అమలు చేయాలని, ప్రమాదాల నుండి కార్మికులకు రక్షణ కల్పించాలని అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించి క్యాన్సర్ వ్యాధితో మరణించారు ఆయన ఆశయ సాధన కోసం మనందరం కలిసి పనిచేయాలని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులను ఐక్యం చేసి పని గంటల పెంపు, మహిళలు రాత్రి విధులకు పెట్టాలని, వీడిఏ పాయింట్లు కుదింపు వంటి నిర్ణయాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే పైడ్రాజు, రాములమ్మ ,వై రాజు ,ఏ తిరుపతిరావు ,పి శ్రీనివాసు, దుర్గారావు ,మహేష్ పాల్గొన్నారు.

## కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మాకవరపాలెం పెట్టడాన్ని తీవ్రం గా ఖండిస్తున్నా...

### – మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి

**కొయ్యూరు, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వం లో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ కోసం కొయ్యూరు మండలం డౌనూరు లో స్థల సేకరణ చేసి శంకుస్థాపన చేయడం జరిగిందనీ మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి అన్నారు. కానీ గత కొన్ని రోజులుగా ప్రాసెసింగ్ యూనిట్ ని నర్సీపట్నం నియోజవర్గం మాకవరపాలెంలో పెట్టడం కోసం సన్నాహాలు జరుగుతున్నాయని వివిధ పత్రిక మాధ్యమాల్లో తెలియజేయడం జరిగిందనీ మాధవి తెలిపారు. డౌనూరు అలానే కొయ్యూరు మండలంలో కొన్ని గ్రామాల్లో చాలా వరకు నర్సీపట్నంలో ఉన్న ఉష్ణోగ్రతలు సరి సమానంగా ఉన్నట్టు ఎక్కడాకూడా తేడా లేకుండా ఉంది.గిరిజన ప్రాంతాల్లో ఎక్కడ పెట్టినా సరే అవి గిరిజనులకు ఉపయోగపడే విధంగా ఉంటుందని గత వైసీపీ ప్రభుత్వం ఆలోచించి గిరిజన పంట మీద వచ్చే ఆదాయం గిరిజనులకే ఉపయోగం ఉండాలి అని డౌనూరు గ్రామం లో పెట్టడం జరిగింది ఆమె తెలిపారు. కానీ ఇప్పుడు వివిధ కారణాలతో మాకవరపాలెం పెట్టి డౌనూరు లో గోడౌన్ కింద మాత్రమే వాడుకుంటామని అధికారులు తెలియజేయడం జరిగిందని మాధవి ఆరోపించారు. గోడౌన్ గా వాడుకోవటం వలన ఎవరికి కనీసం ఉపాధి చేకూరదు ఉండదు అని ప్రాసెసింగ్ యూనిట్ వల్ల కొన్ని కుటుంబాలు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని,గిరిజనులు పంట వారు కి ఉపయోగ పడేలా ఉండాలని మరొకసారి దీని గురించి చర్చించి గిరిజన ప్రాంతాల్లో కొయ్యూరులో ఉన్న కింద గ్రామాల్లో ఏదో ఒక ప్రదేశంలో ప్రాసెసింగ్ యూనిట్ పెట్టాలని అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అవసరం అయితే ఈ విషయం మీద సీఎం చంద్రబాబు దృష్టి కి తీసుకెళ్తానని మాధవి తెలిపారు.






## ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఎ పిఒ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఏరియా ఆసుపత్రిని శుక్రవారం పాలకొండ సబ్ కలెక్టర్, ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో రోగులతో వైద్యం గురించి మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సదు పాయలు కల్పించాలన్నారు. ఈయనతో ఆసుపత్రి సూపరిండెంట్ డా. చిరంజీవి, వైద్యులు డా. రవి, డా. యశశ్వని, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సత్యంనాయుడు తదితరులు వున్నారు.

## జాతీయస్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలి కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి




**సీతానగరం, నవంబర్ 7 మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో గెలుపొందిన విజేతలు జాతీయ స్థాయి పోటీలకు వెళతారని, అక్కడ తమ ప్రతిభతో జాతీయస్థాయిలో గెలుపొంది రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మానసిక శక్తి సామర్థ్యాలను రూపొందించే ఆట చదరంగం అని, క్రీడా కారులు ఈ ఆటలోనే కాక అన్ని క్రీడల్లో తమ ప్రతిభను చాటాలన్నారు. ఖర్చు లేని ఆటల్లో చదరంగం ఒకటని, కావున పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి తప్పక ఈ ఆటను నేర్చుకోవాలని ఉద్బోదించారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మనవాళ్లే ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. 69వ ఏపీ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ చెస్ ఛాంపియన్ షిప్ 2025-26 పోటీలు అండర్ 14,17,19 బాల బాలికలు మండలం జోగింపేట

ఏపీ గిరిజన సంక్షేమ వసతి పాఠశాలలో శుక్ర వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చదరంగం పోటీలను ప్రారంభించి, చదరంగం ఆడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది గెలుపొందనున్న విజేతలను అభినందిస్తూ, మిగిలిన క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మరింత పట్టు దలతో ముందుకు వెళ్లాలని సూచించారు. చదరంగంలో ఆన్ లైన్ టోర్నమెంటులు జరుగుతాయని, అందులో పాల్గొని మీ క్రీడా ప్రతిభను మరింత మెరుగుపరచు కోవాలని ఆకాంక్షించారు. ప్రతీ క్రీడాకారుడు కూడా ఆన్ లైన్ నమోదు చేసుకోవాలని, చేసుకోలేని వారిని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయు లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాస్థాయి చెస్ పోటీల్లో గెలుపొంది అందరినీ ఓడించి రాష్ట్రస్థాయికి చేరుకోవడం గొప్ప విషయమన్నారు. జీవితంలో ప్రతీ చోటా పోటీనీ ఎదుర్కోవలసి ఉంటుందని, చదరంగం దాన్ని అధిగమించే శక్తినిస్తుందన్నారు. చదరంగంలో ప్రతీదీ ప్రణాళిక బద్ధంగా వెళ్లాల్సి ఉంటుందని, అదేవిధంగా జీవితంలో కూడా సరైన ప్రణాళిక అవసరమని కలెక్టర్ గుర్తు చేసారు. ఇతర క్రీడల మాదిరిగా కాకుండా ఖర్చు లేని క్రీడల్లో చదరంగం ప్రధానమని, ఇది మానసిక శక్తి సామర్థ్యాలను రూపొందించే క్రీడ కాబట్టి దీనిని తప్పనిసరిగా ప్రతీ పాఠశాలలో ప్రతి విద్యార్థి నేర్చుకొని తీరాలన్నారు. ప్రతి ఏడాది చదరంగం నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని, రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త ఆర్.తేజేశ్వరరావు, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు. నీటిపారుదల సంఘం చైర్మన్ టెంట్ అప్పలనాయుడు. మండల విద్యాశాఖ అధికారి రమణ.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, ఇతర అధికారులు, రాష్ట్రస్థాయిలో వచ్చిన క్రీడాకారులు, కోచ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శంబర శ్రీ పోలమాంబ దేవస్థానం నూతన ట్రస్టీ నియామకం

- మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలిసిన కమిటీ సభ్యులు - మంత్రి సూచించన మేరకే నూతన కమిటీ ఏర్పాటు





**మక్కువ, నవంబర్ 7, (మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన, ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత, పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోల మాంబ అమ్మవారి ఆలయం నకు నూతన ధర్మకర్తల మండలి నియామకం జరిగింది. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రతిపాదించిన మేరకే ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారు నియామక ఉత్తర్వులు జారీ చేసినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. కమిటీలో పదిమంది సభ్యులను నియమిం చడం జరిగింది. అందులో ఒకరిని చైర్మన్‌గా ఎన్ను కుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో ఆలయ అధికారులతో పాటు నూతన ధర్మ కర్తల మండలి సభ్యులు మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలసి ధర్మకర్తల మండలి బోర్డు నియామక ఉత్తర్వులు ప్రతిని విడుదల చేసినారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన ధర్మకర్తల మండలి బోర్డు చైర్మన్‌తో కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు.

**జాతర తేదీల ఖరారు మంగళవారం నాటికి వాయిదా :** వచ్చే ఏడాది జనవరి నెలలో జరగనున్న శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర తేదీల ఖరారును ఈనెల 11వ తేదీ మంగళవారానికి వాయిదా వేశారు. శు క్రవారంనాడు జాతర తేదీలు ఖరారు చేసేందుకు చదురు గుడిలో గ్రామ పెద్దలతో పాటు ఆలయ అధికారులు నూతన ట్రస్టీ సభ్యులు సమావేశమైనప్పటికీ, అనివార్య కారణాలవల్ల మంగళవారానికి వాయిదా వేశారు. మంగళవారం నాడు జాతర తేదీలను ఖరారు చేయనున్నారు.

## ఎన్జీ రంగా జన్మదినం సందర్భంగా రైతులకు శిక్షణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కిరప గ్రామం లో ఆర్ట్స్ ఎన్.జి.ఓ, నాబార్డ్ ఆధ్వర్యంలో నడుస్తున్నటు వంటి మన్యం సహజ ఉత్పత్తుల కంపెనీ అదేవిధంగా వ్యవసాయ పరి శోధనా స్థానం సీతంపేట ఆధ్వర్యం లో ఆచార్య ఎన్జీరంగా 125వ జన్మదిన సందర్భంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్యంగా రబీలో పొలాలను కాళీ ఉంచకుండా తక్కువ పంట కాలమైన అపరాలను సాగు చేయమని మరియు తక్కువ నీటితో పంటను ఎలా పొందాలి అనే విష యాలపై పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ పి వెంకట రావు తెలియజేశారు. మన్యం సహజ FPO CEO B శంకర రావు మాట్లాడుతూ ఆదివాసి ఉత్ప త్తులను దళారులకు అమ్మ కుండా మన్యం సహజ ఉత్పత్తుల సంఘానికి విక్రయిం చాలని కోరారు. అనంతరం ఆచార్య ఎన్‌జి రంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యవసాయ పరిశోధన స్థానం సీతం పేటలో కూడా మృత్తికా శాస్త్రవేత్త పి సౌజన్య మరియు సిబ్బంది మరియు కృషి విజ్ఞాన కేంద్రం రస్తుకుంట బాయ్ శాస్త్రవేత్తలు డా.ఎం. అనంత విహారి, యస్. స్రవంతి రావెప్ విద్యార్థులు ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా 150వ వందేమాతరం గీతం దినోత్సవ సందర్భంగా వందేమాతరం పాడి దేశ భక్తిని చాటుకున్నారు.

## రావివలస పిహెచ్‌సిని పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని మండల పరి షత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని రావి వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు శు క్రవారం ఎంపీడీవో పైడి తల్లి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించడంతో పాటు ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరుతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం తోపాటు వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని వైద్యా ధికారి డాక్టర్ కాశి కార్తీక్ కు సూచించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య సహాయం నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సహాయమును అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలపై ఎంపిటిఓ పైడితల్లి ఆరా తీశారు.

అత్యవసర మందులతో పాటు మామూలు మందులు కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ గ్రామంలోనైనా వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్య శిబిరమును నిర్వ హించాలని డాక్టర్ కార్తీక్ కు ఎంపీ డీవో పైడితల్లి తెలియజేశారు. ఈ పరిశీలనలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావు, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు,గ్రామ పంచా యతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రకాష్, గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా వందేమాతరం గేయ సంస్మరణ దినోత్సవం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వందే మాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గేయ సంస్మరణ దినోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ హాజరై భారతదేశ స్వాతంత్రోద్యమంలోనూ అటుపైన భారత ప్రజలలో నిరంతరం దేశభక్తిని పెంపొందించడానికి బంకించంద్ర చటర్జీ రచించినటువంటి ఈ వందేమాతరం గేయం ఎంతో దోహదపడుతూ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవీ రంగారావు, మండల విద్యాశాఖ అధికారి& ఉపవిద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి వారి ఆధ్వర్యంలో జరిగింది. మండల పరిషత్ అదనపు అభివృద్ధి అధికారి కృష్ణరావు, ఐకెపి ఎపిఎం , మండల పరిషత్ ఏఓ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిటీలో ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## – వైయస్సార్ కమిటీలో సామాజిక న్యాయం కొరవడిందన్న ఆవేదన



**మెరకముడిదాం నవంబరు 7 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం నవంబరు 7 మేజర్ న్యూస్. మెరకముడిదాం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సంబంధించి 16 మందితో నూతన కమిటీని ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కమిటీ నియామకంలో, సమన్యాయం, సమానత్వం పాటించలేదని మెరకముడిదాం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఎంపీటీసీ బోనెల. గోపి, లక్ష్మణ రావు, శంకర రావు, రేగిడి.రామకృష్ణ, అలజింగి. రాము, విజయ్, సంకిలి.నాగేశ్వర రావు తో పాటు దళిత యువజన నాయకులు విడుదల చేసిన పత్రికా ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీకి సంబంధించి వైస్సార్సీపీ పార్టీ తరుపున 24-10-25 తేదీన పార్టీ మండల ప్రెసిడెంట్ తో పాటుగా వైస్ ప్రెసిడెంట్ లు గా- 2, జనరల్ సెక్రటరీ లు- 4 సెక్రటరీలు గా 5 ,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్-16 మంది తో కూడిన కమిటీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించినది.

అయితే ఈ యొక్క కమిటీ లో సమానత్వం కానీ, సామాజిక న్యాయం అనేది ఏ విధముగా చూసినా కనిపించలేదని మెరక ముడిదాం దళిత వైస్సార్సీపీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. వైయస్సార్ పార్టీకి సంబంధించి బిసి, ఓసిల తప్ప యస్సీ ఎస్టీ మైనారిటీ మరియు మహిళలకు ఆ కమిటీలో ప్రాతినిధ్యం లేదన్నారు. మండల కమిటీలో పేర్లు చేర్చడానికి, మండలంలో మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ మహిళలు లేరా! అని వారు ప్రశ్నించారు. యస్సీ, ఎస్టీలలో పార్టీ కోసం తమ సాయశక్తుల పనిచేసేవారు ఉన్నారని, వారి ఓట్లు పార్టీ కి అవసరం తప్ప కమిటీ లకు అవసరం లేదని భావించారా! అనేది పెద్దలు పునరాలోచించు కోవాలన్నారు. మెరకముడిదాం మండలంలో పార్టీకి అహర్నిశలు కష్టపడిన వారికి ప్రాధాన్యత అనేది లేదని ఈ కమిటీ కూర్పు తో అర్థమైందన్నారు. వైస్సార్సీపీ పార్టీ కి సంబంధించి ఏ కార్యక్రమం లోనైనా అందరినీ సమన్వయం చేసుకోకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రశ్నించడం తప్పదన్నారు. కమిటీ లో మార్పులు చేసి యస్సీ, ఎస్టీ మైనారిటీ, మహిళలకి మరీ ముఖ్యముగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడే వారికి అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బోనెల గోపి ఎంపీటీసీ, లక్ష్మణరావు, శంకరరావు, రేగిడి రామకృష్ణ, అలజంగి రాము, విజయ్,సంకిలి నాగేశ్వరావు, సభ్యులు యూత్ కోరడమైనది.

**వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు కోట్ల." స్పందన" :** మండల కమిటీలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత తగ్గిందన్న , ఆరోపణలు వస్తున్న విషయం పై మెరకముడిదాం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట్ల. విశ్వేశ్వర రావు స్పందించారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. వైయస్సార్ పార్టీ లో దళితుల పాత్ర కీలకం అన్నారు. వారికి పార్ట్ సముచిత కల్పిస్తుందన్నారు. దళితుల అభివృద్ధికి వైయస్సార్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. మెరక ముడిదాం యస్సీ ఎస్టీ లకు మండల కమిటీలో సముచిత స్థానం కల్పించాలని వారు చేసిన విన్నపాన్ని తప్పక నెరవేర్చుతామని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షుని దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం కు మండల పార్టీ అధ్యక్షుడు గా తన వంతు కృషి చేస్తానని అన్నారు. అయితే యస్సీ, ఎస్టీ లకు సంబంధించిన ప్రత్యేక అనుబంధ కమిటీలు ఉంటాయన్న ఆలోచనతో మండల కమిటీలో ప్రాతినిధ్యం ఇవ్వలేక పోయి ఉండవచ్చునన్నారు. ఏది ఏమైనా ఈ సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# 150 ఏళ్ళ వందేమాతర దినోత్సవం నిర్వహించిన రామభద్రపురం ఉన్నత పాఠశాల






**రామసభద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వంగపండు గోపాలనాయుడు ఆధ్వర్యంలో 150 ఏళ్ళ వందేమాతర దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు అందరి చేత సామూహిక వందేమాతర పఠనం ఉదయం సరిగ్గా 10.00 గం చేయించారు. ఈ సందర్భంలో వందేమాతర గీతం యొక్క చరిత్రను పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుకె. దాలినాయుడు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం స్కౌట్స్ ఫ్లాగ్ డే కూడా ఈరోజే కావడం చేత డ్రిల్ టీచర్ శ్రీదేవి స్కౌట్స్ పతాక ఆవిష్కరణ, స్కౌట్స్ ప్రార్థన గీతం జండా గీతాన్ని కూడా స్కౌట్స్ విద్యార్థుల చేత ప్రత్యేకంగా ఆలపింపజేసారు.

విద్యార్థుల్లో దేశభక్తులు ఇబ్బందులు చేయడమే ప్రధాన లక్ష్యమని హెచ్ఎం గోపాల్ నాయుడు స్కౌట్ విద్యార్థుల ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవస్థానం భూముల రైతులకు ఎరువులు ఇవ్వకుంటే ఎలా?

## – సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు




**నెల్లిమర్ల, నవంబరు 7, మేజర్ న్యూస్ :** దేవస్థానం భూములకు ప్రభుత్వం ఎరువులు ఇవ్వకుంటే రైతులు ఎలా వ్యవసాయం చేస్తారని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు ప్రశ్నించారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన నెల్లిమర్ల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయశాఖపై చర్చజరుగున్న సందర్భంలో సురేష్ బాబు మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని సాక్షాత్తు సిఎం చంద్రబాబు చెప్పడం తగదన్నారు. రైతులకు సరిపడు యూరియా ప్రభుత్వం అందించడంలో విఫలమైందని చెప్పారు. మొంథా తుఫాన్ వల్ల జరిగిన పంటనష్టం అంచనా వేసి, రైతులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. జెసితో మాట్లాడి దేవస్థానం భూములకు ఎరువులు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అర ఎకరం ఉన్నా, పది ఎకరాలు ఉన్నా ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏమిటని పారసాం సర్పంచి గొలజాన నారాయణరావు ప్రశ్నించారు. గొర్లిపేటలో దేవస్థానం భూములకు ఈ క్రాప్ చేయాలని సర్పంచి పరిశినాయుడు కోరారు. విద్యాశాఖపై చర్చ జరుగుతున్న సందర్భంలో ఎల్ ఎన్ పేటలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ప్రాథమిక పాఠశాలలోకి తరలించారని చంద్రంపేట సర్పంచి కర్రోతు వెంకటరమణ ప్రశ్నించారు. ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాన్ని ఎందుకు తరలించారని ఐసిడిఎస్ సూపరువైజర్ శారదని ప్రశ్నించారు. సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మాట్లాడుతూ సీజనల్ జ్వరాలకు తగిన వైద్య సేవలు అందించామని చెప్పారు. అలాగే యాంటీ స్నేక్ , యాంటీ రాబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సమావేశంలో ఎ ఎం చైర్ పర్సన్, గేదెల గాయిత్రి, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశభక్తి జ్వాలను రగిలించిన 'వందేమాతరం'

## – ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ



**బాడంగి, నవంబర్ 7 (మేజర్ న్యూస్) :** వందేమాతరం గీతం దేశమాత ఆరాధనతో సమానమని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వందేమాతరం 150వ స్మారకోత్సవం సందర్భంగా బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, "వందేమాతరం గీతం ప్రజల్లో ఆత్మవిశ్వాసం, ప్రేరణ నింపుతుంది. భక్తి భావాన్ని కలిగిస్తుంది. సామూహిక గీతాలాపన హృదయాన్ని స్పృశిస్తుంది" అన్నారు.బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ 1838 జూన్ 27న పశ్చిమ బెంగాల్‌లో జన్మించి వందేమాతరం గీతాన్ని రచించారు. జాతీయ గేయంగా నిలిచిన ఈ గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ ఆవరణలో వెలుగు, ఎంజిఎన్ఆర్జిఎస్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొని గీతాన్ని ఆలపించి గౌరవ నివాళులు అర్పించారు. వెలుగుఎపిఎం రత్నకుమార్,ఎపిఓ కె.సాయిరాం పాల్గొన్నారు.

## ముగడ తల్లి వనరుల కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, నవంబర్ 7 (మేజర్ న్యూస్) :** ముగడ గ్రామంలోని ముగడ తల్లి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్.ఎం.టి వై.ఈశ్వరరావు సూచించారు. ముగడ యూనిట్ పరిధిలోని మల్లంపేట గ్రామంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో రైతులతో కలిసి పంచగవ్య తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈశ్వరరావు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల కషాయాలు ఈ వనరుల కేంద్రంలో లభిస్తాయని చెప్పారు. పంచగవ్యను ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం, అరటిపండ్లు, పంచామృతాలతో తయారు చేసి ఎకరాకు ఆరు లీటర్ల చొప్పున వాడితే పంటల్లో చీడ పీడలు, తెగుళ్లు తగ్గుతాయని వివరించారు. అనంతరం రైతు ఎస్.రామయ్య మామిడి తోటను పరిశీలించి పంచగవ్య పిచికారీ చేయమని సూచించారు. కార్యక్రమంలో ఎస్.గోపయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీత రచయితకు జోహార్లు



**మెరకముడిదాం నవంబర్ 7 మేజర్ న్యూస్ :** వందేమాతర గీతం.. అవమాన గాయం లోంచి పుట్టుకొచ్చిన గేయం.1950 జనవరి 24 భారత రాజ్యాంగ సభ వందేమాతరాన్ని రిపబ్లిక్ జాతీయ గీతంగా ఆమోదించింది. "బంకించంద్ర ఛటర్జీ" రచించిన సంస్కృత గీతం వందేమాతరం. అహింసాయుత భారత స్వాతంత్ర ఉద్యమంలో రణన్నినాదంగా ఈ గీతం ఉపయోగపడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది. స్ఫూర్తి మంత్రమై, వందేమాతర గీతం స్వాతంత్ర పోరాటంలో ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. ఈ గీతము స్ఫూర్తి సామాన్యులను సమరయోధులుగా మార్చింది. సమస్త జాతిని ఒక్కటి చేసిన ఈ సమర నినాదానికి సరిగ్గా 150 ఏళ్లు. కోట్ల మందిలో స్ఫూర్తి నింపిన వందేమాతర గేయానికి 150 సంవత్సరములు పూర్తి కానున్న సందర్భముగా, సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం మెరకముడిదాంలో ర్యాలీ మరియు మానవ హారంను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భం గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, మండల రెవెన్యూ అధికారిని శ్రీమతి ఆకుల. సులోచనారాణి, మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ పట్నాయిక్, మండల విద్యాశాఖ అధికారి-2 ధర్మశ్రీను, ఉపాధి హామీ పథక ఇంజనీరింగ్ కన్సల్టెంట్, నరేంద్ర కుమార్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందే మాతరం అనేది నిరంతరం స్ఫూర్తి మంత్రం



**గుర్ల, నవంబర్7, మేజర్ న్యూస్ :** వందే మాతరం అనేది నిరంతరం స్ఫూర్తి మంత్రం అని ఎంఈఓ ఎస్.భాను ప్రకాష్ తెలిపారు.వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పురస్కరించుకొని స్థానిక అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కస్తూరిబా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ జాతీయ గేయం వందేమాతరం గీతం రచించి150 సంవత్సరాలు గడిచినప్పటికీ భావితరాలకు జాతీయ గీతం ప్రాధాన్యత తెలుసుకోవాలన్నారు. జాతీయ గీతం ఆవశ్యకతలోభాగంగా, ప్రేమ, అనురాగం, దేశభక్తి, ఆప్యాయత తదితర అంశాలు ఇమిడి ఉన్నాయని అన్నారు. నవంబర్7.1975న బంకించంద్ర ఛటర్జీ రచన చేశారని ఉత్తమ దేశభక్తి గేయంగా కీర్తి కెక్కిందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం అనే గర్జన ఒక స్ఫూర్తి వంతమైన రణ నినాదం.నాటినుండి నేటి పరిస్థితులు వరకు నిరంతరం ఉత్తేజాన్నిఅందిస్తూ భవిష్యత్ భారత్ సమగ్రాభివృద్ధికి పదానికి అవసరమైన ప్రేరణదాయికమైన మంత్రం అని భారతదేశపు ఔన్నిత్యాన్ని,సామాజిక చైతన్యాన్ని,ఆధ్యాత్మిక వారసత్వాన్ని, భౌగోళిక వైవిధ్యాన్ని వివరిస్తూ ఈ ప్రేరణతో దేశ స్వాతంత్రం కోసం ప్రతి ఒక్కరూ శక్తినంత కూడ తీసుకొని ఎదురు తిరగాల్సిన బాధ్యత గుర్తు చేసుకుని అద్భుతమైన పదజాలంతో వందేమాతరం గీతాన్ని రచించిన మహనీయుని తలుచుకోవడం మనందరి అదృష్టం అన్నారు.అదే స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా భావి భారత పౌరులుగా నడుచుకోని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొనగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎస్ఐ నారాయణరావు పాల్గొని విద్యార్థులతో మాట్లాడి వందేమాతరం ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యం.రావివలసలో కోటి సంతకాల సేకరణకు స్పందన



**మెరకముడిదాం నవంబర్ 7 మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలును ప్రైవేటు భాగస్వామ్యం లో నిర్వహించాలని ప్రభుత్వం చేస్తున్న మొండి వైఖరిని విడనాడాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం యం.రావి వలసలో పర్యటన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. మెడికల్ కాలేజీలలో ప్రైవేటు వ్యక్తులకు భాగస్వామ్యము కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద విధానాన్ని వ్యతిరేకిస్తూ మెరకముడిదాం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల. విశ్వేశ్వర రావు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున కోటి సంతకాల సేకరణ గడచిన 10 రోజులుగా జరుగుతోంది.

ఇందులో భాగంగా శుక్రవారం యం.రావివలసలో, కోటి సంతకాల సేకరణ ను మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కోట్ల.విశ్వేశ్వర రావు, జిల్లా డిసియంయస్ మాజీ అధ్యక్షుడు సిరువూరి వెంకట రమణ రాజు ఉరఫ్ పెదబాబు, స్థానిక వైయస్సార్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ సుగుణ, చినబంటుపల్లి ఎంపీటీసీ పల్లి కృష్ణ మూర్తినాయుడులు విస్తృతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాలకు, గ్రామస్థులు, కార్య కర్తలు భారీగా హాజరయ్యారు.

మెడికల్ కాలేజీలు పిపిపీ విధానం ను వ్యతిరేకిస్తూ కోటి సంతకం ల సేకరణ రోజు రోజుకు ఊపందుకుంటోంది. పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగ్గా అందాలనే దృక్పథంతో జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ పరంగా చేపడితే, అలాంటి మెడికల్ కాలేజీలను తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేట్ పరంగా, వ్యాపార దృక్పథంతో చేపట్టటం ఎంతవరకు సమంజసం అని మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కోట్ల. విశ్వేశ్వర రావు, పెదబాబు, కృష్ణ మూర్తి నాయుడు లు ప్రజలకు వాస్తవాలను వివరించారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి ఈ మెడికల్ కాలేజీలనుపాత పద్ధతిలో చేపట్టి, ప్రభుత్వమే నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కోట్ల. విశ్వేశ్వర రావు రావు, సిరువూరి.వెంకట రమణ రాజు పెదబాబు, పల్లి. కృష్ణ మూర్తి నాయుడు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నిర్ణయం కోటి సంతకాలతో దగ్ధం

**– మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక పవనాలు – భోగాపురం మండలంలో కోటి సంతకాల సేకరణ**



**భోగాపురం, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలు వస్తే ఈ రాష్ట్రంలో వైద్య వృత్తికి మరింత వన్నె తెచ్చే విధంగా ఉంటుందన్న వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు వెన్నుపోటు పొడిచే ఈ కూటమి నాయకుల తీరును ప్రజలే దుయ్యబడు తున్నారని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. భోగాపురం మండలంలోని దల్లిపేట, గూడెపువలస గ్రామాలలో సర్పంచ్ ప్రతినిధి దల్లికాంతమ్మ, వైసీపీ మండల కార్య నిర్వాహక సభ్యుడు దల్లి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కొల్లి రామూర్తి, ఎంపీటీసీ ప్రతినిధి కొయ్య లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియపరిచి, చైతన్యవంతులను చేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి సుందర హరీష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి పచ్చిపాల గురునాథ్, మండల కార్య నిర్వాహక సభ్యుడు కొండపు లక్షణ్ రెడ్డి, దల్లిపేట, గూడెపువలస పంచాయతీల పార్టీ నాయుకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కొవ్వాడ స్వయంభు వెలసిన రుద్రునికి భక్తుల తాకిడి

**మహిమాన్విత ప్రదేశంలో ఉన్న ఈ రుద్రుని దర్శించుకుంటే శుభాలు జరుగుతాయని భక్తులకు విశ్వాసం : 4వ సోమవారం లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు**







**పూసపాటి రేగ, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** నిరాకారుడు ఒకప్పుడు నిరాధారణకు గురయ్యాడు. శిథిలావస్థలో ఉన్న ఆరుద్రుని పూజలు చేసి శివాలయం నిర్మిస్తామని గతంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు ప్రయత్నించినప్పటికీ అభివృద్ధి చేస్తే ఏదో కీడు సంభవిస్తుందని అపోహలు చోటు చేసుకోవడంతో ఆ రుద్రుని పరిసర ప్రాంతాలకే ఎవరూ వెళ్లేవారు కాదు. ఎంతటి 17వ శతాబ్దానికి చెందిన స్వయంభు వెలసిన శివలింగాలతో పాటు, నందీశ్వర్లు, అలాగే రుద్రుని సమీపంలో శివకేశవులతోపాటు బ్రహ్మ వంటి పురాతన శిల్పాలు ఈ ప్రాంతంలో దర్శనమిస్తున్నాయి. వీట్ అపోహలన్నీ కేవలం కల్పితమని భావించే అక్కడ సర్పంచ్ చొరవతో శివాలయ కమిటీ గ్రామానికి చెందిన యువకులతో నిర్వహిస్తూ, శిథిలావస్థలో ఉన్న స్వయంభు శివలింగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా శివునికి నిత్య పూజలు, పచ్చ తోరణం అన్న చందాన ఆ ప్రాంతం శోభాయమానంగా విరాజిల్లుతోంది. మహిమాన్విత రుద్రునిగా విరాజిల్లుతున్న ఆ ప్రాంతమే మండలంలోని కొవ్వాడలో ప్రాచీర్యంలోకి వచ్చిన స్వయంభు రుద్రునిగా భక్తులన ప్రగాఢ విశ్వాసం అని చెప్పవచ్చును. నిరాకారుడు నిరాధారణకు గురైన ఈ రుద్రు ని చారిత్రక విశేషాలను పరిశీలిస్తే 17వ శతాబ్దం కాలం నాటి స్వయంభు వెలసిన శివలింగంగా పూర్వీకులు చెబుతుంటారు. ఈ శివలింగానికి రెండు వైపులా నందీశ్వరులతోపాటు నాలుగడుగుల దూరంలో పురాతన శివకేశవులతోపాటు బ్రహ్మకు సంబంధించిన రాతితో ఉన్న శిల్పాలు దర్శనమిస్తుంటాయి. అదే విధంగా స్వయంభు వెలసిన శివలింగానికి ఈశాన్య భాగంలో స్మశాన వండడంతోపాటు అక్కడకు అర కిలోమీటరు దూరంలో మహిషాసుర మర్దని రూపంలో ఉన్న ఇంజమ్మ తల్లి కూడా వెల్లడంతో ప్రతిరోజు ఉషోదయం సమయంలో శివలింగంకు వచ్చిన కార్తి కిరణాలు అర కిలోమీటర్ దూరంలో ఉన్న ఇంజమ్మ తల్లి పై కూడా ప్రసరించేవని చరిత్ర చెబుతుంద ని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. అయితే 17వ శతాబ్దం కాలం నాటి ఈ శివలింగాన్ని తరలించేందుకు రాత్రి సమయంలో నాటు బళ్ళు పై తరలించేందుకు తవ్వకాలు నిర్వహించినప్పటికీ రుద్రుని అడుగుభాగం కానరాక పోవడంతో విడిచిపెట్టి వెళ్లి పోయారన్నది చరిత్ర చెబుతోంది. 13వ శతాబ్దం కాలంనాటి ఈ శివలింగం, ఇక్కడ ఉన్న మిగిలిన రాతి శిల్పాలు అప్పట్నుంచి నిరాదరణకు గురవుతూ వచ్చాయి. దీనితో ఇంత ప్రసిద్ధి చెందిన పురాతన చారిత్రక శివలింగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చేందుకు గత కొంతకాలం %స్త్రు% కొవ్వాడకు చెందిన పెద్దలు ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈ శివలింగాన్ని అభివృద్ధి చేస్తే ఏమి జరుగుతుందోనని అపోహలతో మరల వెనక్కి తగ్గిపోయేవారు. దీనితో కొవ్వాడకు చెందిన సర్పంచ్ కోట్ల రఘు స్వయంభు వెలసిన ఈ శివలింగాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. శివలింగం ట్రస్ట్ సభ్యులను అందులో గ్రామానికి చెందిన యువతతో పాటు గ్రామ పెద్దల సహకారంతో జ్యోతిర్లింగాలలో ఒకటిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ రఘు అందరు సహకారంతో కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఈ శివలింగం చుట్టూ టైల్స్ తో పాటు భక్తులు సౌకర్యార్థం తాగునీటి సదుపాయం, చలువ పందిళ్ళు కథ కొంతకాలం కిందట ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఈ శివలింగానికి గ్రామానికి చెందిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా ఈ మహిమాన్విత శివలింగానికి ప్రతి సోమవారం అభిషేకాలు నిర్వహిస్తూ వస్తున్నారు. స్వయంభు వెలసిన ఈ శివలింగానికి భక్తులు రోజురోజుకు పెరుగుతుండడంతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు కూడా పాడిపంటలతో పాటు ఉపాధి ఉద్యోగాలలో ఉన్నత రీతిలో అభివృద్ధి సాధిస్తున్నట్లు కొవ్వాడ ప్రాంతానికి చెందిన పలువురు చెబుతుంటారు. గ్రామం కూడా దినదినాభివృద్ధి చెందడంతో నాలుగో సోమవారం శివునికి ప్రీతికరమైన కార్తీక మాసపు పర్వదినం కావడంతో లక్ష దీపార్చన కార్యక్రమానికి సర్పంచ్ కోట్ల రఘు తన సొంత ఏర్పాట్లు చేసేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆ రోజున భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ప్రత్యేక వసతులతో పాటు వచ్చే భక్తుల కోసం నువ్వుల నూనె, నీతి దీపాలతో లక్షద్వీపోత్సవానికి రుద్రుడు వెలుగుందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే రోజున ఉదయం 6 గంటల నుంచి గ్రామానికి చెందిన ప్రతి ఇంటి నుంచి శుద్ధ జలాలతో మహిళలు బిందెలతో వచ్చి రుద్రునికి జలాభిషేకాలను నిర్వహిస్తారు. అనంతరం నిష్ణాతులైన పండితులతో రుద్రాక్షేకాలను నిర్వహిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు లక్షద్వీపోత్సవానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు దీపోత్సవంలో పాల్గొనే విధంగా గ్రామానికి చెందిన వారు చర్యలు తీసుకోవడంతో ఈ కార్యక్రమం ద్వారా రుద్రుడు మరింత శక్తివంతమైన ప్రాంతంగా కొలువై ఉంటాడని ఈ ప్రాంత వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# కోట్ల మందికి స్ఫూర్తినిచ్చిన గేయం

**– భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పింది వందేమాతరం**

**– ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు**



**భోగాపురం, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** సామాన్యులను సమర యోధులుగా మార్చి సమస్త జాతిని ఒక్కటి చేసిన వందేమాతరం గీతాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిలో ఉందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పోలిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణ నుంచి కిలోమీటర్ దూరం వరకు నాయకులు గ్రామస్తులు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాతో నిర్వహించిన ఈ ర్యాలీ అనంతరం వందేమాతరం గీతాన్ని భక్తి భావంతో ఆలపించారు. బంకించంద్ర చటర్జీ రచించిన ఈ గేయానికి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుజాతి గౌరవానికి మరో నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, వెంపడం మాజీ సర్పంచ్ పిన్నింటి శ్రీనివాసరావు, కోలా రామసూరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైదా శ్రీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## 150 ఏళ్ల అఖండ ప్రేరణ..వందేమాతరం



**బాడంగి, నవంబర్ 7 (మేజర్ న్యూస్) :** జాతీయ గీతం 'వందే మాతరం' 150 ఏళ్ల పూర్తి సందర్భంగా శుక్రవారం బాడంగి జడ్పీ హైస్కూల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా స్థానిక ఎస్సై తారకేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్ఐ మరియు హెచ్‌ఎం సత్యన్నా రాయణ మాట్లాడుతూ వందేమాతరం దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణ నిచ్చిన గీతమని పేర్కొన్నారు. రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ 1875–76లో ఈ గీతాన్ని రచించినట్లు వివరించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, రమేష్ విద్యార్థులకు వందేమాతరం పుట్టుక, సాహిత్య విలువలు, స్వాతంత్ర్య పోరాటంలో దీని పాత్రపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుగా**

# కిల్లాడ సురేంద్ర బాబు మాదిగ



**మెరకముడిదాం నవంబరు 7 మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా మెరకముడిదాం మండలం ఉత్తరావల్లి గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడు, మృదు స్వభావి కిల్లాడ. సురేంద్ర బాబు మాదిగ ఎంపికయ్యారు. గురువారం జరిగిన కార్యవర్గ సమావేశములో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి. నాగరాజు మాదిగ ప్రకటించారు. ఈ సందర్భంగా కిల్లాడ . సురేంద్ర బాబు మాదిగ కు జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ అభినందనలు తెలియజేశారు. సురేంద్ర బాబు మాదిగకు పదవి రావడం పట్ల ఆయన అభిమానులు, సహచర మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# రామగోవిందుకు వైకాపా కీలక బాధ్యతలు

**– దల్లిపేట పంచాయతీ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక**



**భోగాపురం, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలు చూస్తున్నారని, ప్రధానంగా యువ నేతలను దృష్టిలో పెట్టుకొని మంచి అవకాశాలు కల్పించడం ఎంతైనా శుభ పరిణామమని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. భోగాపురం మండలం దల్లిపేట గ్రామ పంచాయతీ అధ్యక్షునిగా యువనేత దల్లి రామ గోవిందుని ఏకగ్రీవంగా నియామకం జరిగింది. వైకాపా మండల పెద్దలు, గ్రామ పంచాయతీ పార్టీ పెద్దలు సమక్షంలో ఈ ఎన్నిక చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి సుందర హరీష్, దల్లిపేట, గూడెపువలస గ్రామాల సర్పంచ్ ప్రతినిధి దల్లికాంతమ్మ, వైసీపీ మండల కార్య నిర్వాహక సభ్యుడు దల్లి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కొల్లి రామూర్తి, ఎంపీటీసీ ప్రతినిధి కొయ్య లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి పని కల్పించాలి



**బాడంగి, నవంబర్ 7 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ గ్రామ పంచాయతీలో క్లస్టర్ ఏపీడీ చంద్రకుమారి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కంపోస్ట్ పిట్స్ పనులను, అలాగే భీమవరం గ్రామ పంచాయతీలో మినీ గోకులం వర్క్‌ను పరిశీలించారు.

తదుపరి, మండలంలోని ఎంఎన్ఆర్ఇజీఎస్ సిబ్బందితో పాటు టీఏఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ చంద్రకుమారి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రైతులకు ఉపయోగపడే హార్టికల్చర్, కంపోస్ట్ పిట్స్, ఫార్మ్ పాండ్స్, బౌండరీ ట్రెంచ్ వర్క్స్, క్యాటిల్ షెడ్స్ వంటి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని సూచించారు.ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని ఆమె ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీఓ కె. సాయిరామ్, జేఈ హరినారాయణ, టీఏఎస్, సీఓఎస్, బీఎఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాస్ఫూర్తికి ప్రతీక స్కౌట్స్ అండ్ గైడ్స్ దినోత్సవం

బాడంగి, నవంబర్ 7 (మేజర్ న్యూస్) : పీఎంశ్రీ జడ్పీ హైస్కూల్ బాడంగిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్కౌట్ మాస్టర్ కొల్లి ఈశ్వరరావు, కెప్టెన్ ఉమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యన్నారాయణ మాట్లాడుతూ సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపు స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు డ్రిల్, ఫ్లాగ్ ప్రొసీడ్యూర్, గ్రూప్ యాక్టివిటీస్ ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎస్సై తారకేశ్వరరావు, సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధ్యత పెరిగింది...! : ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ శివ ప్రసాద్



**విజయనగరం టౌన్, నవంబర్ 7: మేజర్ న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎంపిక కావడం పాత్రికేయ బాధ్యతని మరింతగా పెంచిందని పివిఎస్ ఎస్ వి ప్రసాద రావు (శివ) అన్నారు. విజయనగరంలోని జి ఎస్ ఎస్ ఆర్ హోటల్లో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖలో పలు పదవులను నిర్వహిస్తూ అనేక సేవలు అందించినట్లు తెలిపారు. ఈ సేవలను గుర్తించిన యూనియన్ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించిందన్నారు. ఫలితం ఆశించగా నిస్వార్థంగా చేసే సేవకు ఎప్పుడైనా ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. రాష్ట్రంలోనే యూనియన్ జిల్లా శాఖకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని ఈ కారణంగానే జిల్లాకు రెండు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను మరో రెండు జాతీయ కౌన్సిల్ సభ్యులను కూడా కేటాయించారన్నారు. జిల్లాస్థాయిలో యూనియన్ నాయకత్వం నిబద్ధతతో ప్రణాళిక బద్ధంగా పనిచేయడంతో పాటు రాష్ట్ర నాయకత్వ సూచనలతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారము సంక్షేమం కోసం కీలక భాగస్వామ్ వహించడమే ఇందుకు కారణంగా ఆయన పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి నెలలో విజయవాడలో నిర్వహించే ఐజేయు ప్లీనరీ సమావేశాలలో కూడా జిల్లా యూనియన్ తన వంతు ఆర్థిక భాగస్వామ్యాన్ని వహిస్తుందన్నారు. ఐజెయు సెక్రటరీ జనరల్గా యూనియన్ కు చెందిన సోమ సుందరికి అవకాశం ఇవ్వడం ముదావహం అన్నారు. అక్రిడేషన్ కమిటీలో యూనియన్ కు సంబంధించి ఒక ప్రాతినిధ్యం అలాగే అనుబంధమైన ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి మరో ప్రాతినిధ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించనుందని తెలిపారు. జర్నలిస్టుల కు ఆర్థిక భద్రతను సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శివ తెలిపారు. ఈ సంఘాన్ని త్వరలోనే రిజిస్ట్రేషన్ చేస్తామని ఒక నిధిని ఏర్పాటు చేస్తామని తద్వారా జర్నలిస్టులకు ఆర్థిక చేయూతని సామాజిక భరోసాని కల్పించడం జరుగుతుందన్నారు. వృత్తి నిర్వహణలో మార్గదర్శనం కూడా కల్పిస్తామన్నారు. అలాగే సమాచార శాఖలో చిన్న పత్రికలకు సంబంధించి సమస్యలపై ఇటీవల కాలంలో సంబంధిత జిల్లా రాష్ట్రస్థాయి అధికారులను సంప్రదించినట్లు ఆయన తెలిపారు. చిన్న పత్రికల నిర్వహణ కష్టతరమైందని ఈ విషయంలో కఠిన నియమ నిబంధనలకు అవకాశం లేకుండా వెసులుబాటు కల్పించే విషయమై అధికారులతో మాట్లాడటం జరిగిందని దీనిపై త్వరలోనే మరోసారి అధికారులను కలిసి చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రజలకు అధికారులకు రాజకీయ నేతలకు అందరికీ కూడా అందుబాటులో ఉండే విధంగా సమగ్రంగా ఫోన్ నెంబర్లతో ఒక ఫోల్డర్ బ్రోచర్ను కూడా వేయనున్నట్లు శివ తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటినీ త్వరలో నిర్వహించే యూనియన్ పిక్నిక్ లో ప్రారంభించిన ఉన్నట్లు వెల్లడించారు. నిత్యం సమాచార సేకరణలో శారీరక మానసిక ఒత్తిడికి గురయ్యే జర్నలిస్టులకు కాస్తంత వెసులుబాటు కల్పించే ఉద్దేశంతో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పిక్నిక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను గుర్తించి పరిష్కరించడంతోపాటు వారి సంక్షేమం కోసం పనిచేసే విషయంలో తాను ఎంపికైన యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పదవి మరింత బాధ్యతని పెంచిందని అది గుర్తి మరిన్ని సేవలు అందించగలనన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వి మహాపాత్రో ఇన్చార్జి కార్యదర్శి బట్టు డేవిడ్ రాజు జాతీయ కౌన్సిల్ సభ్యులు వేదుల సత్యనారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎమ్ ఎస్ ఎన్ రాజు,టి రాధాకృష్ణ చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కేజే శర్మ విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నరసింగరావు ఏపీడబ్ల్యూజే ఉపాధ్యక్షులు పంచాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంనాయుడు కుటుంబ సభ్యులకు ఎంపీపీ రామారావు పరామర్శ

– సత్తిబాబు కుటుంబ సభ్యులకు ఎంపీపీ రామారావు,పురుషోత్తం నాయుడు పరామర్శ – మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన ఎంపీపీ రామారావు

**గరుగుబిల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ పెదిరెడ్డి సింహాచలంనాయుడు ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా కొత్తూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన పెద్దింటి సత్తిబాబు కుటుంబ సభ్యులను మండల పరిషత్తు అధ్య క్షులు ఉరిటి రామారావుతో పాటు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడులు పరామర్శించారు. ఈమేరకు గరుగు బిల్లి గ్రామంలోని స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపమును



తెలియ జేశారు. సింహాచలంనాయుడు మృతి కి గల కారణాలను కుమారుడు శ్రీనివాసరావు నాయుడును ఎంపీపీ రామారావు అడిగి తెలుసు కున్నారు.

కొత్తూరు గ్రామంలో పెద్దింటి సత్తిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలుగు దేశం పార్టీ నాయకులు ఎడ్ల శ్రీను వాసరావు, బోను చంద్రశేఖర రావు,నల్ల శ్రీరాములునాయుడు, పెద్దింటి శ్రీధర్ , ఏగిరెడ్డి సింహాచలం నాయుడు, అక్కేన రామక్రిష్ణ,అక్కేన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.




## పెద్ద ఎత్తున పారిశుధ్యం కార్యక్రమం

**గరుగుబిల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.అదే విధంగా పరిసరాలు పరి శుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టా రు.గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరచడం జరిగింది.గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడులు తెలిపారు.ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నా మని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు తెలిపారు.గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు తెలిపారు. గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు వెల్ల డించారు.రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరిగిందన్నారు. దోమల నివారణకు కాలువల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతోందని పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు.

## వందేమాతరం స్ఫూర్తిని నిలబెట్టాలి : జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి





**విజయనగరం, నవంబరు 07, మేజర్ న్యూస్ :** వందేమాతర గీతం స్ఫూర్తిని నిలబెట్టేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పిలుపు నిచ్చారు. వందేమాతరం గీతం రచించి, 2025 నవంబర్ 7వ తేదీ నాటికి సరిగ్గా 150 సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భంగా, దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా స్మారక ఉత్సవాలకు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా వందేమాతర గీతాలాపనతో జిల్లా మారుమ్రోగింది. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో, ప్రయివేటు సంస్థల్లో సైతం సరిగ్గా ఉదయం 10 గంటలకు వందేమాతర గీతాన్ని ఆలపించారు. స్థానిక బాబామెట్ట పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో జరిగిన కార్యక్రమానికి డిఆర్ఓ శ్రీనివాసమూర్తి ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో లక్షలాది మందికి ఉద్యమ గీతంగా, పోరాట నినాదంగా నిలిచి, దేశ ప్రజలను ఒకే తాటిపై నడిపిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో పౌరులంతా ముందుకు నడిచి ఐకమత్యంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు మాట్లాడుతూ, ప్రఖ్యాత బెంగాలీ కవి బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన ఈ అమర గీతాన్ని రచించారని చెప్పారు. ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం, ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని 2025 నవంబర్ 7 నుండి 2026 నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా "వందేమాతరం 150" ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ దిలీప్ మోడి, సెట్విజ్ సిఈఓ వి.విశ్వేశ్వర్రావు, మేనేజర్ కెవి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సామూహిక గీతలాపన :** దేశభక్తి స్ఫూర్తిని రగిలించేందుకు, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు, శుక్రవారం ఉదయం 10:00 గంటలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఒకే నిర్ణీత సమయంలో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్నినిర్వహించారు. దీనిలో భాగంగా విజయనగరం కోటలోని విద్యాసంస్థల్లో వందేమాతరం 150 వ వసంతాల వేడుక ఘనంగా జరిగింది. విద్యార్థులు సామూహికంగా గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కెవిఎల్ఎన్ రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సాంబశివరావు, ఎంబిఏ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిఎస్ఎన్రాజు, సెట్విజ్ సిఈఓ వి.విశ్వేశ్వర్రావు, మేనేజర్ కెవి రమణ తదితరులు హాజరయ్యారు.

## శ్రీశ్రీశ్రీ అరుణాచల ఈశ్వర ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, నవంబర్ 07, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో గల రాజ్ మహల్ సమీపంలో నూతనంగా నిర్మించబోయే శ్రీశ్రీశ్రీ అరుణాచల ఈశ్వర ఆలయ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొద్దల సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

## కొత్తపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



**గరుగుబిల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు మండల పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరమును నిర్వహిం చారు. ఉచిత పశువైద్య శిబిరమును గ్రామపంచాయతీ సర్పంచ్ గొట్టాపు శ్రీవేణి ప్రారంభిం చారు. ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు గరుగు బిల్లి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో వైద్యాధి కారులు పశు వైద్యాధికారులు డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డిఎల్డిఏ డాక్టర్ జగదీష్ డాక్టర్ అనులు వైద్య పరీక్షలు నిర్వ హించారు.అదే విధంగా పశు వులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామిరెడ్డి మాట్లా డుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిం చడం జరుగు తుందని పేర్కొన్నారు.ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టాపు తేజేశ్వర రావు, పశువైద్య సిబ్బంది పైడిరాజు, గణేష్, భారతి పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏ స్థాయి క్రీడా పోటీలు

**సీతంపేట నవంబర్ 7మేజర్ న్యూస్ :** జన జాతీయగౌరవదినోత్సవం సందర్భంగా శనివారం ఐటీడీఏ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించడం జరుగుతుంది, ఈ క్రీడలకు మూడు క్లస్టర్ల నుండి ఎంపికైన క్రీడాకారులు జిల్లాస్థాయి క్రీడలకు హాజరగును ఈ క్రీడలు ప్రారంభోత్సవానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ పవార్ స్వప్నికల్ జగన్నాథ్ హాజరు కానున్నారు.

## గర్భిణీలు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

**సూచనలు సలహాలు అందజేసిన ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అంద జేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మండలంలోని రావివలస గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో పైడి తల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు మరియు బాలింతలు కేంద్రంకు వచ్చే పిల్లలకు అందుతున్న సేవలు గురించి అంగన్వాడి వర్కర్ను అడిగి తెలుసుకున్నారు.

అదే విధముగా అంగన్వాడి కేంద్రంకు వస్తున్న పిల్లలకు భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకునేలా తగు చర్యలు చేపట్టాలని అంగన్వాడీ కార్యకర్తకు ఎంపీడీవో పైడితల్లి సూచించారు.అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గర్భిణీలు మరియు బాలింతల్లో రక్తహీనత నివారణ ధ్యేయంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమును అందజేయడం జరుగుతుందన్నారు. గర్భిణీలు విధిగా పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవా లని కోరారు.రక్తహీనత వంటి సమస్యలపై సూచనలు చేయాలని అంగన్వాడీ వర్కర్కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశి భూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యలు పరిష్కారానికి చర్యలు

**- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



**గరుగుబిల్లి, నవంబరు 7, మేజర్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వర్ అన్నారు.గుమ్మలక్ష్మీపు రంలోని శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్య క్రమంలో మండలానికి సంబంధించి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు నాయకులు వినతులు అందజేశారు. ఈమేరకు రాష్ట్ర కొప్పల వేలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ మరియు సంతోషపురం గ్రామ పంచా యతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) ,తోటపల్లి కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయ కులు గుంట్రెడ్డి అప్పలనాయుడు, గుంట్రెడ్డి శంకర్రావు, మార్కొండ పకీరు నాయుడు, కురుపాం వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంబటి రామకృష్ణ, తదితరులు పలు సమస్యలు పరిష్కారం కోరు తూ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి వినతి పత్రమును అందజేశారు. అనంతరం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు విన తుల రూపంలో అందించిన సమ స్యలను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నియో జకవర్గంలోని ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించడానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందన్నారు.నియోజ కవర్గంలోని ప్రజలు ఈఅవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జగదీశ్వరి కోరారు.

## కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలి : కలెక్టర్



**విజయనగరం, నవంబర్ 07, మేజర్ న్యూస్ :** స్థానిక మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కూరగాయల పెంపకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో సీజనల్‌గా డిమాండ్ ఉన్నటువంటి పూల తోటల పెంపకం, అరటి తోటలు, బొప్పాయి, పుట్ట గొడుగు, ఆకు కూరలు తదితర పంటల విస్తీర్ణాన్ని పెంచడం పై ఉద్యాన అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే మార్గాలను అన్వేషించి రైతులకు అవగాహన కలిగించాలని తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శుక్రవారం ఉద్యాన, పశుసంవర్ధక, అటవీ,ఏ.పి.ఎం.ఐ.పి శాఖలపై సమీక్షించారు. ప్రతి మండలంలో కనీసం 500 ఎకరాల్లో ఉద్యాన పంటల అభివృద్ధి జరగాలని సూచించారు. విశాఖ, అనకాపల్లి వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా విజయనగరం పై కూరగాయల డిమాండ్ అధికంగా ఉంటుందని అన్నారు. దీనిని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకునేల అధికారులే చూడాలన్నారు. అదే విధంగా ఆయిల్ పామ్, కోకో సాగుపై కూడా రైతులకు అవగహన కలిగించి సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి కృషి చేయాలన్నారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా జిల్లాలో 3 వేల హెచ్టర్లను లక్ష్యంగా చేసుకోవడం జరిగిందని, వచ్చే మార్చి నాటికి 823 హెక్టార్ల లో యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎక్కడెక్కడ బిందు సేద్యానికి అవకాశం ఉందొ గుర్తించి శత శాతం ఏర్పాటు చేయాలనీ పి.డి. లక్ష్మీనారాయణకు సూచించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశు గ్రాసాన్ని పెంచడం ద్వారా పాడి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జే.డి. డా.మురళీ కృష్ణకు ఆదేశించారు. జిల్లాలో గొరక్షణ కోసం ఉపాధి హామీ ద్వారా 1425 గోకులాలు మంజూరు కాగా 521 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటికీ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జిల్లాలో గ్రీన్ కవర్ శాతం 2029 నాటికీ 37 శాతాన్ని పెంచడానికి లైన్ డిపార్టుమెంటుల సహకారం తీసుకోవాలని అటవీ అధికారి ప్రసాద్ కు సూచించారు. ఉద్యాన శాఖ, పి.సి.బి, ఉపాధి హామీ, విద్య శాఖ, రైల్వే, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖల కన్వర్జెన్స్ తో పచ్చదనాన్ని పెంచడానికి శాఖల వారీగా ప్రణాళికలను 10 రోజుల్లో తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు.

## రావివలసలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం : పరిశీలించిన ఎంపీడీవో



**గరుగుబిల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీల్లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే ఫ్రైడే కార్య క్రమంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. పైడితల్లి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావులు పరిశీలించారు.

అదేవిధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీడీవో జి పైడితల్లి, సర్పంచ్ బొత్స అప్పడు, ఈవోపీఆర్డి ఎల్.గోపాలరావులు పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని పక్కా కాలువల్లో ఆయిల్ బాల్స్ రిలీజ్ చేశారు.

పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించాలని తెలి పారు.పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తితో భారతమాతకు సేవలు అందించాలి

**కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఓ సుగుణకుమారి : గరుగుబిల్లి అంగన్వాడి కేంద్రంలో వందేమాతరం గీతం ఆలాపన**



**గరుగుబిల్లి నవంబర్ 7,మేజర్ న్యూస్ :** వందేమాతరం గీతం స్ఫూర్తితో భారతమాతకు సేవలు అందించాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి అన్నారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీ యుల స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం (2)లో పిల్లలతో కలిసి వందేమాతరం జాతీయ గీతమును ఆలపించారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధి కారి సుగుణకుమారి మాట్లాడుతూ బంకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన వందేమాతరం గీతాన్ని దేశవ్యాప్తంగా ఆలపించుకుంటున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈగీతము ఇచ్చిన శక్తితో ప్రతి పౌరునిలో ఉద్య మ పూర్తి పెరిగిందని పి.ఓ సుగుణ కుమారి పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి,పి బంగారమ్మలు మాట్లా డుతూ వందేమాతరం గీతం స్ఫూర్తితో భారతదేశ ఔన్నత్యాన్ని పెంచే దిశగా ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని కోరారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణవేణి, మూడడ్ల స్వాతి తదితరులు పాల్గొ న్నారు.

## ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలి : ఏపీఎన్జీవో తాలూకా అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు డిమాండ్



**భోగాపురం, నవంబర్ 7, మేజర్ న్యూస్ :** పంచాయతీ రాజ్ ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించాలని, వైద్యశాఖలో జీతం ఒక చోట పని మరొక చోట విధానాన్ని రద్దు చేయాలని ఏపీఎన్జీవో తాలూకా అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు డిమాండ్ చేశారు. శుక్రవారం భోగాపురంలో తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ పి.ఆర్.సి కమిటీని నియమించి ఐ.ఆర్. మంజూరు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయలు జి.ఎఫ్.ఏ.పి.జి.ఎల్ లు, సరండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని, వైద్యశాఖలో 143 జి.ఓ ని రద్దు చేయాలన్నారు. అనంతరం భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో ఎన్జిఓ సభ్యత్వం వేగవంతం చేసేందుకు సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో ఎన్జిఓ తాలూకా యూనిట్ కోశాధికారి. కె. చిన్నారావు, ఉపాధ్యక్షులు సి.ఎచ్ సత్యనారాయణ ఉమాపతి, మహిళా కార్యదర్శి పి.కృష్ణవేణి, సంఘ ప్రతినిధి ప్రసన్న పాల్గొన్నారు.

## అవగాహనతో క్యాన్సర్ దూరం : మెడికల్ అధికారి అపర్ణ



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** అవగాహనతో కాన్సర్ బారిన పడకుండా దాన్ని దూరం చేయొచ్చని ఆరికతోట పిహెచ్‌సి వైద్యాధికారి అపర్ణ గాయత్రి సూచించారు. శుక్రవారం నాయుడువలస గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సిహెచ్ భవాని ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ ని గ్రామ సర్పంచ్ నిడగంటి లక్ష్మీ ప్రారంభించారు వైద్యాధికారి అపర్ణగాయత్రి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలి మరియు ముందస్తు పరీక్షల ద్వారా కాన్సర్‌నునివారించవచ్చన్నారు.ఇంగ్లీష్ పాఠశాల సహాయకులు, రోటరీ జిల్లా అధ్యక్షులు జెసి రాజు మాట్లాడుతూ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను ముందస్తుగానే గుర్తింపవచ్చని అన్నారు.ముందస్తుగా గుర్తించటంద్వారా చికిత్స సులభం అవుతుందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు మధు, పాఠశాల హెచ్ఎమ్ రెడ్డి వెణు. ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ ఏఎన్ఎమ్ భవాని ఆశవర్కర్‌లు లక్ష్మీ, సుబ్బలక్ష్మి

## విద్యార్థులచే వందేమాతరం గీతాలాపన



**మెరకముడిదాం నవంబరు 7 మేజర్ న్యూస్ :** వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారత స్వాతంత్రోద్యమంలో వందేమాతరం గీతం పోషించిన చారిత్రక ప్రాముఖ్యతను వివరిస్తూ బుదరాయబలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో గీతాలాపన చేయించారు. గీతం స్ఫూర్తిని స్మరించుకుంటూ శుక్రవారం జడ్పీ హైస్కూల్ మెరకముడుదాం నందు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు టీచర్స్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బంది అందరూ వందేమాతరం గీతాంజలి ఆలపించారు. అనంతరం వందేమాతర గీతం ప్రాముఖ్యతను దాని యొక్క చారిత్రక ప్రాధాన్యతను స్మరించుకున్నారు.

# అంగన్వాడీ పాలపేకెట్లు దుర్వినియోగం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు



**రామభద్రపురం, నవంబరు 7( మేజర్ న్యూస్) :** అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాలను దుర్వినియోగం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఏపీ డెయిర్ డవలప్ మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజర్ జే. రాకేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఉన్న పాల గోదామును శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లోనే పాలు వినియోగం చేయాలని, ఇతర మార్కెట్లకు పాలను వినియోగం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్టణం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయ నగరం జిల్లాల్లో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17 లక్షల 88 వేల 145 లీటర్లు ప్రతీరోజూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రతీనెలా 1 నుంచి 10వ తేదీలోగా ఈ కేంద్రాలకు పాలపేకెట్లు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్లైన్లో ఇండెంట్ తీసుకొని ఈ టెట్రాపేక్ మిల్కు సరఫరా చేస్తున్నామని అన్నార ఎ. అనంతరం గోదాములో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్టు ఇన్చార్జ్ పవన్ కుమార్, స్థానిక గోదాము ఇన్చార్జ్ బండారు నాగరాజులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలి



**రామభద్రపురం, నవంబరు 7 (మేజర్ న్యూస్) :** సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో శుక్రవారం వందే మాతర గీతం రచన చేసి 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మంచి ఆలోచనతో నడుచుకోవాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతీ ఒక్కరూ మంచి భావాలు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా యువత ఫోన్కు ఎంత దూరంగా ఉంటే అంతవ ంచిదని అన్నారు. అలాగే స్వాతంత్ర్య సమరంలో ఎంతో మంది త్యాగధనులు ప్రాణాలు అర్పించి పోరాడారని గుర్తుచేశారు.

## పి.జి.ఆర్.ఎస్.దర కాస్తులపై దర్యాప్తు చేసిన మండల ప్రత్యేక అధికారి



**తెర్లాం నవంబరు 7 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదే నుసారం పి.జి. అర్.ఎస్. పిర్యాధులపై మండల ప్రత్యేక అధికారి జి.టి.రామా రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెర్లాం ఎం.అర్. అగ్రహారం ఆమిటి సచివాలాయాల అన్ని శాఖల పి.జి.అర్.ఎస్ దరకాస్తులు పరిశీలించారు. అలాగే అక్కడ ప్రజా సమస్యలపట్ల ప్రజలను అడిగి దరకాస్తుల పరిష్కరించడంలో అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించి అధికారుల మన్ననలను పొందాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తహశీల్దార్ జి.హేమంత్ కుమార్ ఎస్ఐ సాగర్ బాబు ఆర్.ఐ.ఎం. కృష్ణమూర్తి నాయుడు వీఆర్వోలు రెవెన్యూ సచివాలయం ఉద్యోగులు పిర్యాదు దారులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాదిమంది భారతీయుల గుండెచప్పుడు వందేమాతరం : భీశెట్టి బాబ్జి



**విజయనగరం టౌన్ నవంబరు 7 మేజర్ న్యూస్ :** కోట్లాదిమంది భారతీయుల గుండెచప్పుడు వందేమాతరం అని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి పేర్కొన్నారు.వందేమాతరం గీతానికి 150 ఏళ్ల నేపథ్యంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో గురజాడ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతీయుల దేశభక్తికి ప్రతీక వందేమాతరం, భారతీయుల గుండెల్లో శాశ్వతంగా స్థానాన్ని సంపాదించిందని అభివర్ణించారు. గురు ప్రసాద్ మాట్లాడుతూ 150 ఏళ్ల క్రితం బంకిం చంద్ర చటర్జీ కలం నుండి జాలువారిన వందేమాతరం భారతీయులకు స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిన మంత్రమని, భారత జాతికి జాగృతి గీతంగా నిలిచిందన్నారు. వందే మాతరం గీతం భారత జాతి భావోద్వేగాలను వీణ వలె మీటిందని, భారతీయుల వెన్ను తట్టి స్వాతంత్ర సమపార్జన కోసం సమష్టి కార్యాచరణకు బాటలు వేసిందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి, కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు, ఆర్ఎస్ఎస్కు చెందిన టి.పరమహంస, టి.రాజారావు, భారతీయ జనతా పార్టీ విజయనగరం పట్టణ విభాగం నార్త్ అధ్యక్షులు ఈమంది సుధీర్, పాఠశాల కరస్పాండెంట్ స్వరూప, ప్రధానో పాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలాదారుల అన్నప్రసాదానికి 31 బియ్యం బస్తాలు వితరణ



**విజయనగరం టౌన్ , నవంబరు 7, మేజర్ న్యూస్ :** వాసవి చారిటీ మిత్రుల గ్రూప్ మాలాదారుల అన్న ప్రసాదా నికి 31 బస్తాలు బియ్యం వితరణ చేశారు. శుక్రవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా చారిటీ గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ గ్రూప్ తరపున మిత్రులందరి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. 41 రోజులు పాటు నిర్వహించే మహా అన్నదానం కార్యక్రమంనకు చారిటీ గ్రూప్ ద్వారా 31 బస్తాలు అందజేసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు, విజ్జపు విజయ్ కుమార్, కల్లూరి సతీష్, దేవాలయం కన్వీనర్ పెంటపాటి కామరాజు,దివ్వెల మణికిరీటి, మాటమ్రి శ్రీనివాస రావు, అడ్డా నరసింగరావు, ఏ.వి.కృష్ణారావు పాల్గొన్నారు.

# వందేమాతరం మనందరి స్ఫూర్తి

– ఎస్సై జయంతి



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** వందేమాతరం గేయం స్ఫూర్తిని మనందరం స్మరించుకోవాలని పెదమానపురం ఎస్సై జయంతి సూచించారు. మండలంలో స్థానిక కేజీబీవీ పాఠశాలలో వందేమాతరం గేయం ఆలాపన కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడారు. వందే మాతరం గేయం భారత స్వాతంత్రోద్యమంలో పోషించిన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.150 ఏళ్ల క్రితం బంకించంద్ర చటర్జీ కలం నుండి జూలివారిన వందేమాతరం భారతీయులకు స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిన మంత్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, పలువురు ఉపాధ్యాయణిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొబ్బిలి పోలీసు స్టేషన్‌లో వందేమాతరం జాతీయ గేయం కార్యక్రమం




**బొబ్బిలి, నవంబర్ 07, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పోలీస్ స్టేషన్లో శు క్రవారం వందేమాతరం జాతీయ గేయం కార్యక్రమం సి ఐ కే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గేయాన్ని అధికారులు, సిబ్బంది , మాజీ సైనికులు, పాఠశాల విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి కోరిక మేరకు నిర్వహించడం జరిగిందని, దీని విలువను, స్ఫూర్తిని భావితరాలకు అందించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జ్ఞాన ప్రసాద్, పోలీసు సిబ్బంది, బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు రేవళ్ల కిరణకుమార్, ఎస్సార్ మోహనరావు, జీవీ నాయుడు, ఎం ధర్మారావు, కే టి రావు, పి నారాయణ రావు, కే శ్రీనివాసరావు, వైవి రావు, గెంబలి శ్రీనివాసరావు, వియన్ శర్మ, తదితర సంఘం సభ్యులు, డిఫెన్స్ అకాడమీ కోమటిపల్లి పోటీ పరీక్షల విద్యార్థులు, తాండ్ర పాపారాయ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం గ్రామంలో ప్రవాస్ యోజన కార్యక్రమం



**గుర్ల,నవంబర్ 7, మేజర్ న్యూస్ :** మండ లంలో ఆనందపురం గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రవాస్ యోజన కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు కనకరాజు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన బిజెపి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరించారు. ముందుగా గ్రామ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేసి అనంతరం కనక రాజు మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, స్ఫూర్తితో గ్రామాల్లో భాజపా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే భారతీయులందరూ స్వదేశీ విధానాన్ని పాటిస్తూ స్వదేశీ వస్తువులను కను గోలుచేసి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇంట్లోనూ, పనిలోనూ, సమాజం లోనూ భారతీయ ఉత్పత్తులకు ప్రాథమిక ఇచ్చి దేశ అన్నదాతలు, చేతి వృత్తి కళాకారులకు మద్దతు ఇచ్చి స్థానిక పరిశ్రమలకు తోడ్పాటు అందించాలని సంకల్పం ప్రజల్లో కలగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ రహితమైన స్వదేశీ ఉత్పత్తులపై భారతీయులందరూ దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శిలు కొండపల్లి శ్రీనివాసరావు.చింతపల్లి అప్పారావు, బీజేపీ నాయుకులు ఆకుల మహేష్ ఇతర బీజేపీ మండల నాయుకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం వేతనదారులకు పని కల్పించాలి



**బొబ్బిలి, నవంబర్ 07: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో ఉపాధి హామీ పథకం కీంద ఎక్కువ మందికి పని కల్పించాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు ఉపాధి హామీ పథకం పనులపై స్థానిక ఏపీవో తో ఈసీ మరియు టెక్నికల్ అసిస్టెంట్లతో శుక్రవారం అత్యవసర సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగినది. వేతన దారులు ఎక్కువమంది పనిచేసేలాగా అవేర్నెస్ కల్పించవలసిందిగా ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం బొబ్బిలి నందు అందరు పంచాయతీ కార్యదర్శులు తో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఉన్నారు. అందు శానిటేషన్, క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్, స్వమిత్వ, కౌశలం, వాట్సాప్ అవగాహన, ఆధార్ అప్డేషన్ పై తగు సూచనలు జారీ చేయడం అయినది.

## ఆదివారం బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ కలయిక



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన, ఆత్మీయ కలయిక, ఈనెల 9 ఆదివారం కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఏ ఎం ఏ ఏ హైస్కూల్ వద్ద , అంగరంగ వైభవంగా సంఘ పెద్దలు బాపట్ల ప్రకాష్, డాక్టర్, ధర్మాల సాంబమూర్తి, కొడుకుల సూర్యనారాయణ సహాయ సహకారాలతో సంఘ గౌరవ అధ్యక్షులు కె.వి గౌరీపతి, రేజేటి రామాచార్యులు, కే ఎస్ ఎస్ శర్మ సూచనలతో నిర్వహిస్తున్నామని అనకాపల్లి సంఘ అధ్యక్షులు గంటి రవికుమార్, కార్యదర్శి కొడుకుల ఫణి సుబ్రహ్మణ్యం, తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో శుక్రవారం రవికుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూ అనకాపల్లి అసెంబ్లీ, మునగపాక మండలంలో నివసిస్తున్న బ్రాహ్మణ కుటుంబాలకు ఆహ్వానం అందజేశామన్నారు. ఒకవేళ ఎవరికైనా అందని పక్షంలో ఇదే ఆహ్వానంగా స్వీకరిస్తారని, పత్రిక ముఖంగా తెలియజేస్తున్నామని తెలిపారు.! ఈ ఆత్మీయ సమావేశమునకు దాదాపుగా 4000 మంది హాజరు అవుతారని, దానికి తగ్గట్టు ఏర్పాట్లు అన్ని, ఏటువంటి లోటుపాట్లు లేకుండా, ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారన్నారు! మాకు అన్ని విధాల సహకరిస్తున్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు “కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ లకు ప్రత్యేకమైన అభినందనలు, కూటమి నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు . ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు తమ్మి రాజు మల్లీ బాబు, పేరూరి బుజ్జి, ఎన్ ప్రశాంత్,(కశింకోట) సహాయ కార్యదర్శి దొరబాబు, కోశాధికారి మంగిపుడి కామేశ్వరరావు, సహాయ కోశాధికారి పరిటి సోమశేఖర్ (మునగపాక) , తమ్మీ రాజు శ్యాం కుమార్ కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ ప్రోత్సాహకులు తదితరులు పాల్గొన్నారు.నవంబర్ 7 మేజరు న్యూస్.. ఎలమంచిలి కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మరియు జిల్లా న్యాయ సేవాధికారి కార్యదర్శి ఆర్ .సన్యాసి నాయుడు, వెచువల్ మూడులో పారా లీగల్ వాలంటీర్లకు దరఖాస్తులు పరివేక్షణ లో భాగంగా ఎలమంచిలి ప్రధాన జూనియర్స్ సివిల్ జడ్జ్ జి .స్పందన , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు దరఖాస్తులు సేకరించి వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు. వాలంటరీ చేయవలసిన విధులు నిర్వహణల పై వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ప్రజలకు న్యాయస్థానాలకు వార దులుగా ఉంటూ ప్రతి సమస్య న్యాయబద్ధంగా పరిష్కరించేసేలా ఓర్పు సహనంతో నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమం సెక్రటరీ రామకృష్ణారావు .డి, వెంకట్రావు,తుంపాల నూకరాజు , బి ,హరి ,శంకర్ రావు, ఆధ్వర్యంలో పారాలి వాలంటీర్ల ఎంపిక ప్రక్రియ జరిగినది దీనిలో భాగంగా 25మందిని నియమించడం జరిగినది మరియు సోమ ,మంగళ, బుధవారం ల్లో వీరికి శిక్షణలు నిర్వహిస్తారు సబ్ కోర్ట్ హాల్లో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

## నేడు అనకాపల్లి జిల్లాలో పాఠశాలలకు శెలవు లేదు

అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 7, మేజర్ న్యూస్: నవంబర్ 8 వ తేది రెండవ శనివారం జిల్లాలో గల అన్ని యాజమాన్యం లలో పనిచేయుచున్న ప్రాధమిక, ప్రాధమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలు యధావిధిగా పని చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు మొంథా తుఫాన్ కారణముగా ఇచ్చిన సెలవు నకు ప్రత్యామ్నాయంగా నవంబర్ 8 వ తేది రెండవ శనివారం సదరు పాఠశాలలు పని చేయవలసిందిగా ఆదేశించారని తెలిపారు.

## ఘనంగా వందేమాతరం గేయ పండుగ



**దేవరాపల్లి, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం గేయం 150 ఏళ్ల కావడంతో మండలంలోని రైవాడ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సమరంలో కోట్ల మంది భారతీయుల గుండెల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటికీ 150 ఏళ్లు పూర్తయ్యని జామి అప్పారావు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు బంకింగ్ చంద్ర చటర్జీ వందేమాతరం గేయం బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేయన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షులు చల్లా నాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుకు నేలమట్టమైన మిరప బొప్పై పంటలకు నష్టపరిహారం అందించాలి

**– అధికారులు స్పందించకపోతే ఎమ్మార్వో ఆఫీస్ ను ముట్టడిస్తాం**

**– సిపిఎం నాయకులు**




**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** ముంతా తుఫాన్ పోయి పది రోజులవుతున్న ఈరోజుకి పంటలు చనిపోతున్న పరిస్థితిని అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామంలో పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మరియు కార్మిక నాయకులు సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు మడుతూరు గ్రామంలో సుమారు 30 నుండి 50 ఎకరాలు బొప్పాయి తోటలో మరియు మిరప అరిటి తోటలో ముంత తుపానుకు చనిపోవుచున్నవి అయినా ఈరోజుకి వ్యవసాయ అధికారులు కానీ హార్టికల్చర్ అధికారులు కానీ రెవెన్యూ ప్రజా ప్రతినిధులు గాని పరిశీలన చేయలేదు నష్టపరిహారం రాయలేదు అని రైతులు చెబుతున్నారు ఇప్పటికైనా సమయించే అధికారం స్పందించి నష్టపరిహారం నమోదు చేస్తారని కోరుచున్నాము లేనియెడల ఎంఆర్ఓ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరిక చేయడం జరిగింది రైతులు తోట వెంకటేశ్వరరావున నడిపూరి సోములు మోటు భద్రాద్రి నడుపురి నాగేశ్వరరావు పప్పల రాము చిన్ని నరసింగరావు తోటల పరిశీలించడమైనది.

## పాఠశాల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష



**దేవరాపల్లి, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల సమస్యలపై జడ్పిటిసి కర్రీ సత్యం ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రస్తావించారు. దీనిపై స్పందించిన అధికారులు శుక్రవారం పాఠశాలలో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, అదనపు తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు మండల విద్యాశాఖ అధికారి వి. ఉషారాణి తదితరులు ఉన్నారు.

## దోసూరు పంచాయతీలో రోడ్లపై పారుతున్న మురుగు నీరు



**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో దోసూరు పంచాయతీలో రోడ్లపై పారుతున్న మురుగునీరు పట్టించుకోని పంచాయతీ సెక్రటరీ వర్షం పడేటప్పుడు ఎలాగైనా రోడ్లమీద నీరు పారుతాదని కానీ ఎండ కాసేటప్పుడు కూడా దోసూరు పంచాయతీలో రోడ్లపై మురుగనీరు పారుతుంది దీనివలన వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది గురవుతున్నారు. ఈ విధంగా పారిశుద్ధ్యం ఉండడం వలన గ్రామంలో ఉన్న ప్రజలకు అనేక రకాలు వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ నియమాలను పాటించమని అధికారులపై ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ కుమారు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు కొన్ని పంచాయతీల్లో నూతనంగా కరెంటు మ్యాటరు ఏర్పాటు చేసుకోవాలన్న నూతనంగా ఇంటి పనులు కట్టాలన్న లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులు మాములుతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీలో సర్పంచులతో పాటు ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. నూతనంగా ప్రభుత్వం జారీ చేసిన జీవోను కూడా సెక్రెటరీ పట్టించుకోకుండా పంచాయతీల్లో ప్రైవేట్ లేఔట్స్ పై ఎంక్వయిరీ చేసి బోర్డులు ఏర్పాటు చేయమన్న కార్యదర్శులు చేయడం లేదు చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికోటిస్తున్నారు . ఇకనైనా వీరిపై ఎంక్వైరీ చేసి ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి ప్రజానీకానికి ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రపంచంలోని మొదటి టెలీసర్జన్ కన్సోల్ 'ఎస్ఎస్ఐఐ మంత్రాసన్' ప్రారంభం

**విశాఖపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** ఆధునిక సర్జికల్ రోబోటిక్ టెక్నాలజీ వికాసకుడు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, రోబోటిక్ సర్జరీని ప్రపంచమంతా సులభతరంగా మార్చేందుకు పని చేస్తున్న సంస్థ మరోసారి ఇన్నోవేషన్ పరిమితులను అధిగమిస్తూ ప్రపంచంలోనే మొదటి టెలీసర్జన్ కన్సోల్ ఎస్ఎస్ఐఐ మంత్రాసన్ ను అవిష్కరించింది. ‘మంత్రాసన్’ అనేది ప్రపంచంలోనే మొదటి పూర్తిగా ఇంటిగ్రేటెడ్, ఆర్గోనోమిక్, పోర్టబుల్ టెలీసర్జరీ కన్సోల్. ఇది రిమోట్ ప్రెసిషన్‌తో రోబోటిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పును సూచిస్తుంది. ఒక ప్రత్యేక శస్త్రచికిత్స నిపుణుడి ఆఫీస్ నుంచి టెలీసర్జన్ కన్సోల్ జాగుర్తైన కన్ఫిగరేషన్ ద్వారా సరళతగా విస్తరించవచ్చు. టెలీసర్జరీ కోసం మొత్తం ఆపరేటింగ్ రూమ్‌ను కన్సోల్‌తో అనుసంధించాల్సిన అవసరం ఉండకపోవచ్చును. రోబోటిక్ టెక్నాలజీ ఈ విజ్ఞానం సర్జికల్ కేర్ లో కీలకమైనదై నిలవబోతుంది, దీనివల్ల నిపుణ శస్త్రచికిత్సకులు చిత్తశుద్ధితో, కాంపాక్ట్, సెల్ఫ్‌కంటైన్డ్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా దూరస్థంగా ఆపరేషన్ నిర్వహించగలరు. ముఖ్యంగా ఈ సిస్టమ్ భారతదేశంలో డిజైన్, తయారీ చేయబడింది. ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తావ్ మాట్లాడుతూ టెలీసర్జన్ కన్సోల్‌తో ఆధునిక సర్జికల్ కేర్‌ను అందరికి సులభతరంగా చేసుకోవాలని ఒక అడుగు వేశామన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ అమ్ములు గుమ్మలమ్మ అమ్మవారి పండగ

**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో కొలువైయున్న నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఇంటి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ అమ్మలు గుమ్మళ్ళమ్మవారి పండుగ మహోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి. తొలుత అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సుందరపు సత్యనారాయణ ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల శాఖ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ సుందరపు రవి వారి కుటుంబ సభ్యులతో పాటుగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, చింతకాయల అయ్యన్నపాత్రుడు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఎమ్మెల్యేలు. పలువురు నాయకులు, ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వైభవంగా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో జరిగింది. ఈ ఊరేగింపులో కోలాట బృందాలు, తప్పెట గుళ్ళు, చిడతలు వేసే వాళ్ళు, భజన బృందాల వారు పాల్గొన్నారు. ఈ పండుగ వేడుకల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుపొందిన విజేతలకు



బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో కొత్తూరు గ్రామస్తులతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు భక్తుల కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు..

# అద్వాన రహదారులపై మండిపడ్డ అధికార పార్టీ ఎంపీటీసీలు

**రావికమతం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో అద్వాన రహదారులు నరకాన్ని తలపిస్తున్నాయని, అధికారపార్టీకి చెందిన ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ మండల సర్వ సభ్య సమావేశంలో ధ్వజమెత్తారు.. ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన శుక్రవారం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్బంగా వీరు మాట్లాడుతూ బి. ఎన్ రోడ్డు, రావికమతం నుంచి తోటకూరపాలెం ఆర్ ఈ సి రోడ్డు గతుకులమయంగా మారిందని ఎన్నిసార్లు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని, సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలే ప్రభుత్వ చేతగానితనాన్ని విమర్శించడంతో ప్రతిపక్ష ఎంపీటీసీ సర్పంచ్ లు విస్మయం వ్యక్తం చేశారు. పాఠశాల భవనం శిదిలమై ,ప్రస్తుతం దేవాలయం లో పాఠశాలను కొనసాగిస్తున్నామని ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదని సర్పంచ్ రవికుమార్ మండిపడ్డారు. కొత్తకోట పి హెచ్ సి లో రెండో వైద్యాధికారి సక్రమంగా విధులకు హాజరు కాలేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీలు గుర్తించినప్పటికీ ఈ వైద్యాధికారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంపై , ఎంపిటిసి దేవా ఆగ్రహం వ్యక్తం చేశారు. తట్టబంద పంచాయతీ శివారు బూరుగుపాలెం గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్నా ఏ ఈ పట్టించుకోలేదని తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ ఆరోపించారు. గత సర్వ సభ్య సమావేశంలో ప్రతి ఎరువుల



దుకాణాలు ముందు ధరలు, వివరాలు తెలిపే బోర్డు లు ప్రదర్శించాలనన్న డిమాండ్ చేసాను నేటికీ అమలు కాలేదని రావికమతం ఎంపీటీసీ వేపాడ లక్ష్మి నాగేశ్వరరావు ఆక్షేపించారు. అక్రమ కట్టడాలు, బెల్ట్ షాప్ లపై చర్యలు కు, సంబంధిత అధికారులు కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు .. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలు ఉన్నతదికారులకు తెలియజేసి తగిన చర్యలకు కృషి చేస్తా మని ఎంపీడీఓ మహేష్ తెలిపారు ఈకార్యక్రమంలోతహసీల్దార్ అంబేద్కర్, డిప్యూటీ ఎంపీడీఓ స్వామి, వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్, దంట్ల రమణ,మండల శాఖ అధికారులు, ఎంపీటీసీ, సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 7, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనముల మంజూరు కొరకు 2025-26 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కె. శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదలచేస్తూ నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (పీ.ఎం. యశస్వీ ) నందు అనకాపల్లి జిల్లా లోని అన్ని మండలాల పాఠశాల, కళాశాలలో 9 వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బీ.సీ.ఈ బీ.సీ. మరియు డి.ఎన్.టి. (సంచార జాతులు) విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ధరఖాస్తు చేసుకొనేటప్పుడు తమ గత సంవత్సరపు మార్కులు జాబితా, విద్యార్థి బ్యాంక్ ఖాతా వివరములు, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే ఎంపిక చేయబడిన పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులని కావున అర్హులైన విద్యార్థులు సంబంధిత పాఠశాల, కళాశాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. సంబంధిత సమాచారం కొరకు డివిజన్ పరిధిలో సహాయ సంక్షేమాధికారుల కార్యాలయాలకు సంబంధించి (చోడవరం, నర్సిపట్నం 9989458416, ఎలమంచిలి, అనకాపల్లి 9701399963, నెంబర్లను సంప్రదించవచ్చు అని ఆమె తెలిపారు.

# కమల బంద రోడ్డు ,డ్రైనేజీల నిర్మాణానికి స్పందనలో ఫిర్యాదు

**డుంబ్రిగూడ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని సోవ్వ పంచాయితీ సోవ్వ రోడ్డు జంక్షన్ నుంచి కమలబంథ మీదుగా సాగరి వలస వరకు రోడ్డు నిర్మాణం తో పాటు పలు గ్రామాల్లో డ్రైనేజీలు నిర్మించాలని కోరుతూ శుక్రవారం పాడేరు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్లు ఆ పంచాయతీ సర్పంచ్ పి అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ పి రాంప్రసాద్ ,వైసీపీ నాయకుడు వి గురు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొరంజిగూడ మోడల్ స్కూల్కు అదనపు పాఠశాల భవనం నిర్మాణం చేసి, దేముడువలస, గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణంతో సిసి రోడ్డు నిర్మాణంతో పాటు కమలబంథ , కొట్రగొంధి ,కొరంజిగూడ, పనస వలస, కరకవలస గ్రామాలకు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా నిర్మించి ,ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జాతీయ కాన్సర్ పై అవగాహనా ర్యాలీ

**- కాన్సర్ పై అవగాహన తప్పని సరి**

**- జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కె. అనిత**

**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** కాన్సర్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలని, మొదటి దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తిస్తే కాన్సర్ ను జయించవచ్చని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కే.అనిత అన్నారు. స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ పరిపాలన విభాగంలో జాతీయ క్యాన్సర్ అగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్. కే.అనిత మరియు రెడ్ క్రాస్ చైర్మన్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ క్యాన్సర్ రావడాని కారణాలు, లక్షణాలు, నివారణ, చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడమీ ముఖ్య ఉద్దేశంగా ఈ రోజుని క్యాన్సర్ అగాహన దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. దేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో మొదటి స్థానం గుండె జబ్బులనిదని, తరవాత స్థానం క్యాన్సర్‌దేనన్నారు. క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి వ్యాధి ముదిరిన తరవాతే ఇది నిర్ధారణ అవుతోందని, అందువల్ల బతికే అవకాశాలు తగ్గిపోతున్నాయని, దీనిపై సరైన అవగాహన లేక క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అవగాహన లేక పోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోందని తెలిపారు. అలాగే పొగాకు, మద్యపానం, ఊబకాయం, ఆహారపు అలవాట్లు, ఇన్ఫెక్షన్లు ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలు మెండని, మన దేశంలో క్యాన్సర్ కారకాలలో 70% నివారించదగినవేనన్నారు. 40% పొగాకుకు సంబంధించినవి, 20% ఇతర వ్యాధుల వల్ల కలిగేవి, 10% ఇతర కారణాల వల్ల సంభవించే క్యాన్సర్లన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు మాట్లాడుతూ అనారోగ్యకర ఆహారపు అలవాట్లను ప్రతీ ఒక్కరు మార్చుకోవాలని, అధిక కొవ్వు పదార్థాలు, ముఖ్యంగా సాల్టెడ్ ఫుడ్స్ తినడం, తక్కువ పండ్లు, కూరగాయలు తినే అలవాట్ల వల్ల అనేక రకాల క్యాన్సర్లు చుట్టే ముట్టే ముప్పు ఉందని, పొగాకు తాగడం( సిగరెట్టు/ బీడీ/ చుట్ట/ హుక్కా), పొగాకు నమలడం(జర్దా, గుట్కా), లేక నషం పీల్చడం పూర్తిగా మానేయాలని, ఆ వ్యసనం నుంచి బయట పడటానికి అవసరమైతే వైద్యుల సహాయం తీసుకోవాలన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, శారీరకంగా చురుకుగా ఉండటంతో పెద్దపేగు, రొమ్ము, ఎండోమెట్రియల్ క్యాన్సర్‌ల ముప్పులను తగ్గించడంలో



సహాయపడుతుందన్నారు. క్యాన్సర్ అనగానే చికిత్స లేని జబ్బని అనుకుంటారని కానీ, ఇప్పటి అధునాతన విధానాలతో తొలి దశలో గుర్తించ గలిగితే కొన్ని రకాల క్యాన్సర్లకు మెరుగ్గా చికిత్స అందించవచ్చున్నారు. అనంతరం కాన్సర్ పై అవగాహన ర్యాలీ ని రెడ్ క్రాస్ చైర్మన్ జగన్ మోహన్ రావు ప్రారంభించి, రెడ్ క్రాస్ పరిపాలన విభాగం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎంసీ మెంబెర్ కళ్యాణ్, చిన్మయ రావు, ఏవో నర్సింగ రావు, జిల్లా. రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, కే. సత్యనారాయణ, బి.సతీష్, గుణాకర్, ఉమా శంకర్, ప్రతినిధులు హర్ష, సుజాత, జగదీష్ సంతోషి, జిల్లా వైద్యశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదు జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

**నరసన్నపేట / జలుమూరు, నవంబర్ 07, మేజర్న్యూస్:** ఓఓ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర ఆలయం సమీపంలో ఈ నెల 9వ తేదీ



ఆదివారం జరగనున్న బాలియాత్ర మహొూత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి, ఆదేశించారు. జిల్లా ఎస్పీ శుక్రవారం పోలీసు అధికారులు, దేవస్థానం అధికారులు, రెవెన్యూ,పంచాయతీ రాజ్, అగ్నిమాపక,ఇరిగేషన్,స్థానిక నిర్వాహకులతో కలిసి బాలియాత్ర జరుగనున్న ఆలయం పరిసరాల్లో నదీ తీరం,తీర్థ ఘాట్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని దృష్ట్యా పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు,సీసీ కెమెరాలు ఏర్పాటు తోసహ పటిష్టమైన బారికేడ్లు, క్యూలైన్లు నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు.రోప్ పార్టీలు, మూవింగ్ పార్టీలు విధుల్లో ఉండాలని,భక్తులు వచ్చే%-%వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉండేలా పథకం సిద్ధం చేయాలని సూచించారు.అలాగే నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమన్వయం జరిపి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. తాత్కాలిక లైటింగ్, రహదారి మార్గాలు, పార్కింగ్ ఇతర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. ఎంత మంది భక్తులు వస్తారు,ఎంతమంది పోలీసులతో బందోబస్తు అవసరం ఉంటుందని బందోబస్తు స్కీమ్ సిద్ధం చేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు, నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు,జలుమూరు ఎస్ఐ అశోక్ బాబు దేవస్థానం, రెవెన్యూ, ఇతర విభాగాలు అధికారులు, నిర్వాహకులు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# విజేతలుగా తిరిగి రావాలి...

## – సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు



**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్న్యూస్:** నవంబర్ లో గుంటూరు సత్తెనపల్లి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం క్రీడాకారులకు క్రీడా సామగ్రిని, దుస్తులను అందజేశారు. పట్టుగలతో కృషి చేసి పథకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర నలుమూలల చేతలని ఆయన తెలిపారు. స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలకు అవకాశాలు అధికంగా ఉన్నాయని క్రీడాకారులు చిత్తు శుద్ధితో కృషి చేసి పథకాలు సాధించాలని ఆయన చెప్పారు. రాష్ట్రాల్లో సాఫ్ట్ బాల్ క్రీడకు ఆదరణ అధికంగా ఉందని క్రీడాకారులు ఈ ఆట పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి తోడ్పడతాయని చెప్పారు. క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండాలని ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తున్నాయని సూర శ్రీనివాసరావు వివరించారు. యువత ప్రతి ఒక్కరూ ఆటలాడుతారని కానీ కొందరికే అవకాశాలు వస్తాయని వాటిని వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో కాసింఖాన్, కరణం మల్లేశ్వరి, నీలం శెట్టి లక్ష్మీ వంటి ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, దేశ స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారని చెప్పారు. అదే కోవలో నేటితరం క్రీడాకారులు కూడా రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పేర్కొన్నారు.

# పిల్లల్లో సృజనాత్మకత వెలికి తీయాలి..



**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్న్యూస్:** పిల్లల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేసి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు.. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్కిల్ పోటీలు జరిగాయి.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. దేశంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.. విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు వినూత్న రీతిలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని.. ఒక పక్క చదువు మరో పక్క ఉపాధి లక్ష్యంగా విద్యా ప్రమాణాలు సాగుతున్నాయని అన్నారు.. ప్రాథమిక.. ప్రాథమికొన్నత పాటశాల స్థాయి నుండి వివిధ రకాల స్కిల్స్ పై విద్యార్థులకు అవగాహన రావటానికి ఇట్లాంటి ప్రోగ్రామ్స్ ఎంతో తోడ్పడతాయి అని అన్నారు.. వృత్తి విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయి అని అన్నారు.. కస్తూరీ బా గాంధీ పాటశాలలు జిల్లాలో రోల్ మోడల్ గా నిలుస్తున్నాయి అని కొనియాడారు.. జిల్లా స్థాయి స్కిల్స్ పోటీల్లో పది రకాల ప్రదర్శనలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఎస్. శశిభూషణ్ రావు.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై పోలినాయుడు.. విద్యాశాఖ అధికారులు.. జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్వ శిక్ష అభియాన్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్.. సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. అంతకన్నా ముందు ఎమ్మెల్యే విద్యార్థులు స్వయంగా తయారుచేసిన అద్భుతమైన ప్రదర్శనలు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు..

# ఉపాధి బకాయి బిల్లులు చెల్లించాలి



**డుంబ్రిగుడ, నవంబర్ 7, మేజర్న్యూస్:** ఉపాధి హామీ పథకం పనులు చేసిన ఉపాధి కూలీలకు బకాయి పడ్డ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండల, పంచాయతీ పరిధిలో గల గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన గోతులు,మొక్కలు నాటిన పనుల బకాయిలు బిల్లులు అందక ఉపాది కూలీలు ఆర్థకలితో ఇబ్బందులు పడుతున్నారన్నారు.సుమారు తొమ్మిది వారాలు చేపట్టిన బకాయిలు బిల్లులు చెల్లించాలని అయన కొరారు.ఈ కార్యక్రమంలో పి మోహన్ దాస్,సద్దు,దనుర్జాయ్,జగన్నాథం పాల్గొన్నారు.

# ఎం జె పురం లో మూడు నెలలు పూజలందుకున్న వినాయకుడు ఊరేగింపు నేడే

**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజర్న్యూస్:** మండలంలో ఎం జగన్నాథపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక ఊరేగింపుకు మూడు నెలలు పూర్తి చేసుకున్న గణపయ్య పూజలు నేడు సిద్ధి వినాయక నిమగ్నం మహొూత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# పారా లీగల్ వాలంటీర్లకు దరఖాస్తులు పరివేక్షణ....

**అచ్చుతాపురం, నవంబర్ 7, మేజరున్యూస్:** ఎలమంచిలి కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మరియు జిల్లా న్యాయ సేవాధికారి కార్యదర్శి ఆర్ .సన్యాసి నాయుడు, వెచువల్ మూడులో పారా లీగల్ వాలంటీర్లకు దరఖాస్తులు పరివేక్షణ లో భాగంగా ఎలమంచిలి ప్రధాన జూనియర్స్ సివిల్ జడ్జ్ జి .స్పందన , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు దరఖాస్తులు సేకరించి వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు. వాలంటరీ చేయవలసిన విధులు నిర్వహణల పై వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ప్రజలకు న్యాయస్థానాలకు వార దులుగా ఉంటూ ప్రతి సమస్య న్యాయబద్ధంగా పరిష్కరించేసేలా ఓర్పు సహనంతో నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమం సెక్రటరీ రామకృష్ణారావు .డి, వెంకట్రావు,తుంపాల నూకరాజు , బి ,హరి ,శంకర్ రావు, ఆధ్వర్యంలో పారాలి వాలంటీర్ల ఎంపిక ప్రక్రియ జరిగినది దీనిలో భాగంగా 25మందిని నియమించడం జరిగినది మరియు సోమ ,మంగళ, బుధవారం ల్లో వీరికి శిక్షణలు నిర్వహిస్తారు సబ్ కోర్ట్ హాల్లో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.



# ఘనంగా వందేమాతరం దినోత్సవ కార్యక్రమం



**అనంతగిరి, నవంబర్ 7, మేజర్న్యూస్:** అనంతగిరి మండలం, చిలకలగెడ్డమండల పరిషత్ ఆదర్శ పాఠశాల ఆవరణలో వందేమాతర దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు నరాజి మల్లేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. వందేమాతరం గీతం 150 సంత్సరముల సందర్భంగా నేడు ప్రభుత్వ నిబంధనల మేరకు పది గంటలకు గీతలాపన జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలకలగెడ్డ పంచాయతీ కార్యదర్శి లావణ్య గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లుంగపర్తి ఉపాధ్యాయులు తడబరికి. బాలకృష్ణ మాట్లాడుతూ, వందేమాతరం భారతదేశ జాతీయ గేయం ఈ గీతాన్ని ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన మొదట సంస్కృతం మరియు కొంత బాంగ్లా భాషలో రచించారు. ఇది 1882 లో పబ్లిష్ చేయబడిన ఆయన రాసిన 'ఆనందమఠ్' నవలలో భాగం. వందేమాతరం అంటే ఓ తల్లీ! నీకు నమస్కారాలుఅని అర్థం. ఈ గీతం మాతృభూమిని పూజించే భావనను ప్రతిబింబిస్తుంది.భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం రణన్నినాదంగా మారి, దేశభక్తిని, జాతీయ భావాన్ని ప్రజలలో పెంపొందించింది. లక్షలాది మంది భారతీయులను ఉద్యమం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జీ దీనికి సంగీతం కూర్చి, 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలపించారు.ద్విజాతీయవాద కాంగ్రెస్ అగ్రనేత ఒకతడు తమ మతానికి ఈ గీతం వ్యతిరేకం అంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన వెంటనే వందేమాతరం నీ ముక్కలు చేశారో మరో దార్శనిక అగ్రనేత అయినా తదనంతరం దేశం అతడి అంగీకారంతోనే ముక్కలు కూడా చేయబడినది. ఇప్పటికీ విభజన గాయాలు మానలేదు.ఇప్పటికీ భారత్ లో కొందరు వందేమాతరం మేము పాడము అనడం దాన్ని కొందరు మేధావులు కూడా వ్యతిరేకంచకపోవడం దేశానికి ఏమాత్రం మంచిది కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతంలోని మొదటి రెండు చరణాలనే అధికారిక జాతీయ గేయంగా స్వీకరించింది. జనగణమన' జాతీయ గీతంతో సమానమైన హొదాను, గౌరవాన్ని పొందింది. ఇది మన దేశంలోని వివిధ భాషలు, సంస్కృతులు గల ప్రజలందరినీ ఐక్యం చేసే జాతీయ ఐక్యతకు చిహ్నం. ఈ పాట ద్వారా శ్రీ బంకించంద్ర ఛటర్జీ గారు తమను ప్రతిక్షణం కాపాడే మాతృభూమిని ప్రేమించి, గౌరవించమని, దేశంకోసం త్యాగాన్ని, దేశభక్తి అలవర్చుకోవాలని ఈ సందర్భంగా తెయజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జమితి. లక్ష్మణమ్మ, శ్రీ దేవి,టీచ్ టూల్ రిసోర్స్ పర్సన్ కేత రామారావు,బొర్రా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు కొర్ర అప్పన్న సిఆర్పిలు జోగి రవి,ఆంజనేయులు,సునీత గణేష్ మరియు సచివాలయం సిబ్బంది గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతాన్ని భావితరాలకు తెలియాలి

### : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతాన్ని భావితరాలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. భారతదేశ జాతీయ గీతం 'వందే మాతరం' 150 సంవత్సరాల స్మరణోత్సవాన్ని గుర్తుచేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సామూహిక గాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని 1875 నవంబర్ 7వ సంవత్సరంలో బంకిం చంద్ర ఛటర్జీ రచించినట్లు చెప్పారు. ఈ గేయాన్ని ఆయన తొలిసారి రాసిన ఆనందమఠం నవలలో ప్రచురితం చేసినట్లు పేర్కొన్నారు. ఆయన బెంగాలీలో వ్రాసిన ఈ గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో చాలా ప్రాచుర్యం పొందిందన్నారు. 1950వ సంవత్సరంలో భారతదేశ జాతీయ గేయంగా స్వీకరించబడిందన్నారు. ఈ గీతం భారత స్వాతంత్ర్యోద్యమంలో ఒక ముఖ్యమైన నినాదంగా మారిందని, అనంతరం భారత జాతీయ గీతంగా స్వీకరించబడినట్లు వివరించారు. అంతకుముందు ఇన్ చార్జ్ డిఆర్ఓ లక్ష్మణమూర్తి ఆనాడు స్వాతంత్ర్యం కోసం దేశ నాయకులు చేసిన సేవలు గూర్చి వివరించారు. వందేమాతరం గీతం నినాదంతో స్వాతంత్ర్య పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, ఆయా విభాగాల పర్యవేక్షులు సురేష్, రాజేశ్వరరావు, కలెక్టరేట్ ఆయా విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం



**శ్రీకాకుళం, నవంబరు 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం జననీ గీతం పుట్టి 150 ఏళ్లైన ఈ చారిత్రాత్మక సందర్భం దేశ ప్రజలందరికీ గర్వకారణమని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన వందేమాతరం, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన ఓ అగ్నిగీతమని, ఈ జాతీయ గీతం దేశ భక్తిని, ఏకత్వాన్ని, త్యాగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర స్వహుతుల త్యాగాలను స్మరించుకునేందుకు, ఈ గీతం యొక్క పవిత్రతను మరింతగా పూజించేందుకు ఈ 150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. భారత మాతకు వందనం చేసే ఈ గీతం, దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి కొత్త స్ఫూర్తి నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "వందే మాతరం అనేది కేవలం ఒక నినాదం కాదు మన భారతీయుల అస్మిత, అభిమానం, ఔన్నత్యానికి ప్రతీక" అని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.

## జాతీయ స్ఫూర్తిగా ప్రతీక వందేమాతరం



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. జాతీయ సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం గీతం ఆలపించబడిందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ సాధనలో, ప్రజలందరిలో స్వాతంత్ర పీపాస రగిలించడంలో, వందేమాతరగీతం దోహద పడిందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు దేశ సమైక్యత, స్ఫూర్తికి దోహదపరిచే వందేమాతరం విశిష్టతను తెలుసుకొని, ఆల పెంచాలని పిలుపునిచ్చారు. వందేమాతర గీత విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, శిమ్మ చంద్రశేఖర రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## బగ్గువాని పేటలో సిమెంట్ రోడ్డుకు

### : ఎమ్మెల్యే శంకుస్థాపన



**శ్రీకాకుళం, నవంబర్ 07, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం, సింగుపురం పంచాయతీలోని మామిడి వలస గ్రామం, బగ్గువాని పేటలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గొండు శంకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ 300 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడవాడలా వందేమాతరం గీతాలాపన



**అరకులోయ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలో వాడవాడలా శుక్రవారం వందేమాతరం గీతాలాపన జరిగింది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి ఈనెల7వ తేదీ శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ గీతాన్ని ఆలపించారు. వందేమాతరం గీతం150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఏడాది పొడవునా పలు కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు,ఆసుపత్రులు, పాఠశాలలు,కళాశాలల్లో స్వరాజ్యం,స్వదేశీ,సమైక్యత అనే నినాదంతో ప్రభుత్వ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు,వైద్య సిబ్బంది వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.రాము మాట్లాడుతూ పోరాట స్ఫూర్తిని నింపిన బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గీతం గురించి భావితరాలకు తెలిపే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొండాం పంచాయతీ సర్పంచ్ దురియా.భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ భక్తితో వందేమాతరం గీతా ఆలాపన

### – ఘనంగా వందేమాతరం గీతం 150వ ఏళ్ల వేడుక



**శ్రీకాకుళం, నవంబర్ 07, మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పి శ్రీ కెవి మహేశ్వర రెడ్డీ ఐపీఎస్ గారు ఆదేశాలతో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వందేమాతరం గీతా ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి.రమణ మార్గదర్శకత్వంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వందేమాతరం దేశభక్తి గీతాన్ని ఏక స్వరంతో ఆలపించారు. ఈ గీతం దేశభక్తికి,త్యాగస్ఫూర్తికి గుర్తుగా వందేమాతరం 150 ఏళ్ళ వసంత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ు వందేమాతరం గీతం స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలకు ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో వందేమాతరం గీతా ఆలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో గోపినాథ్, సిఐ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ ప్రసాద్, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసిన ఆగని నిర్మాణాలు

**సంతబొమ్మాలి, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమిలాడ గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమించారని ఫిర్యాదు చేసిన నిర్మాణాలను యదేచిగా చేపడుతున్నారని గ్రామస్తులు అంటున్నారు. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఆక్రమణదారులు నిర్మాణాలను మరింత వేగమంతంగా చేపడుతున్నారని అంటున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించవలసిన అధికారులే చోద్యం చూడడంపై గ్రామస్తులు పలు అనుమానాలను సంధిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నారు.



## పివిటిజి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**అరకులోయ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని సుంకరమెట్ట పంచాయతీకి చెందిన పివిటిజి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు డిమాండ్ చేశారు. పాడేరులో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో మౌలిక సదుపాయాల కల్పన పై సర్పంచ్ ఆదిమ జాతి గిరిజనులతో కలిసి దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చిన్నబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద అన్ని పివిటిజి గ్రామాల్లో సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ పథకం నిబంధనల ప్రకారం తలదాచుకోవడానికి నీడలేని ఆదిమ జాతి గిరిజన కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించడంతోపాటు 11 రకాల అభివృద్ధి పనులు చేపట్టా వలసి ఉందని ఆయన పేర్కొన్నారు. పివిటిజి గ్రామాల్లో రహదారులు,విద్యుత్,రక్షిత మంచినీటి పథకాలు,విద్య, వైద్యం తదితర వంటి సదుపాయాలు లేక దశాబ్దాల కాలం నుంచి ఆదిమ జాతి గిరిజనులు నానా అవస్థలు పడుతూ జీవిస్తున్నారని ఈ సందర్భంగా సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జి.బుజ్జిబాబు,పి.రంజిత్,పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై రబీ విత్తనాలు



**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** రబీ సీజన్ లో సాగు చేసే విత్తనాలను రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేస్తుందని ఆమదాలవలస మండల వ్యవసాయ శాఖ అధికారి మెట్ట మోహనరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి కోతలు అనంతరం ఆమదాలవలస మండలంలో రబీ సాగులో భాగంగా రైతులు ఎక్కువగా పెసర, మినుము, కట్టె జనుము, రాగులు, నువ్వుల పంటలను సాగు చేస్తున్నారని అందుకు అనుగుణంగా ఈ విత్తనాలను రైతు సేవా కేంద్రాల వద్ద విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మండలానికి పెసలు 6.16 క్వింటాలు, మినుములు 8.24 క్వింటాలు, కట్ట జనుము 24.3 క్వింటాలు, నువ్వులు, రాగులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ విత్తనాలను రైతు సేవా కేంద్రాల వద్ద ఆన్లైన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెసర వేసే రైతులు ఎకరాకు 10 నుండి 12 కేజీలు, మినుములు ఎకరాకు 14 నుండి 16 కేజీలు వేయాలని సూచించారు. పెసలు ఐపిఎం 2-14 రకం అందుబాటులో ఉందని 4 కేజీల ప్యాకెట్ సబ్సిడీ పోను రూ. 378 చెల్లించి రైతులు ప్యాకెట్ పొందవలసి ఉంటుందన్నారు. మినుములు ఐ.పి.యు. 2-43, టి.బి.జి 104, పి యు 31 రకం 4 కేజీల ప్యాకెట్ అందుబాటులో ఉన్నాయని, ప్యాకెట్ ధర రూ.386 చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అలాగే కట్టెజనుము 10 కేజీల ప్యాకెట్ 545 రూపాయల ధర నిర్ణయించ బడిందన్నారు. వీటితోపాటు రాగులు నువ్వుల విత్తనాలు ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నాటినుండి నేటి వరకు వందేమాతరం స్ఫూర్తిదాయకం

## - ఉపసర్పంచ్ కృష్ణ బాబు



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వందేమాతర గీతం స్ఫూర్తి చాటుతో దేశం మొత్తం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి హాజరైన వారందరూ వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్ర సాధనలో స్ఫూర్తి రగిలించి, భారతదేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వందేమాతరం అన్ని వర్గాల ప్రజలకు నేటికీ స్ఫూర్తిని ఇస్తుందని, నిరక్షరాస్యులు సైతం వందేమాతరం గీతాన్ని ఆలపించి జాతీయ స్ఫూర్తిని చాటుతున్నారని అన్నారు. భారతదేశం స్వాతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తినిచ్చి, ఇప్పటికీ స్ఫూర్తినిస్తున్న వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7 రచించి ఆలపించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ స్ఫూర్తిని రగిలిస్తున్న వందేమాతర గీతానికి దేశ ప్రజలందరూ జేజేలు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, ఏఎంసి డైరెక్టర్ సరిపల్లి మధు, టిడిపి నాయకులు చిరంజీవరావు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# 'వందేమాతరం' జాతీయ స్ఫూర్తి కి నినాదం

## - విజ్ఞాన భారతి లో 150 వసంతాల ప్రత్యేక కార్యక్రమం



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాలలో వందేమాతర గీతం 150వ సంవత్సర వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త కె. ఎల్. ఎన్. మూర్తి హాజరై వందేమాతరం అనే జాతీయ నినాదం స్వాతంత్ర సంగ్రామంలో ముఖ్య పాత్ర పోషించిందని, వందేమాతర గీతం అర్థాన్ని, వందేమాతర ఉద్యమ కారణాలను విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యఅతిథి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ ప్రచారక్ రాజశేఖర్, విశిష్ట అతిథి సంఘ జిల్లా ప్రచారక్ మాధవ్, ప్రబంధకారిణి అధ్యక్షులు నానాజీ గార్గే , ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. వందేమాతరం గీతం ఆలపించి విద్యార్థులందరూ జాతీయ స్ఫూర్తిని రగిలించారు.

# జాతీయ స్ఫూర్తికి ప్రతీక వందేమాతరం...



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. జాతీయ సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం గీతం ఆలపించబడిందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ సాధనలో, ప్రజలందరిలో స్వాతంత్ర పిపాస రగిలించడంలో, వందేమాతరగీతం దోహద పడిందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు దేశ సమైక్యత, స్ఫూర్తికి దోహదపరిచే వందేమాతరం విశిష్టతను తెలుసుకొని, ఆల పెంచాలని పిలుపునిచ్చారు. వందేమాతర గీత విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, శిమ్మ చంద్రశేఖర రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# " సియంఓ "కార్యాలయం పిర్యాదు పై ఆర్డీఓ దర్యాప్తు


## - గతంలో పని చేసిన తహసీల్దార్ 6 ఎ,7 ఎ నోటీసులు ఇచ్చారని పిర్యాదు దారుడు వెల్లడి





**కొత్తూరు, నవంబర్ 07, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం గ్రామానికి చెందిన బూరాడ సుందరనారాయణ అనేవ్యక్తి జిల్లా పి జె ఆర్ యస్ లో నూలు వీరభద్ర స్వామి ప్రభుత్వ స్థలం లో అక్రమ కట్టడం పై చేసిన పిర్యాదు పై టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి శుక్రవారం విచారణ జరిపారు. పోరంబోకు సర్వే నంబర్ 100లో తప్పుడు పత్రాలు సృష్టించి మూడంస్తుల భవనం నిర్మాణం చేపట్టారని, పిర్యాదు లో పేర్కొన్నారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ ప్రభుత్వ పోరంబోకు స్థలం భవనం నిర్మించారని గుర్తించి 6ఎ మరియు 7 ఎ నోటీసులు జారీ చేసిన ఆక్రమణలు తొలగించలేదని ఆర్డీఓ కు పిర్యాదు దారుడు తెలియ జేశారు. తన భార్య కరుణ పేరున పత్రాలు సృష్టించి మూడంతస్తులు భవనం నిర్మించి బట్టలు షోరూం నడుపుతున్నారని మరో అంతస్తులో విశాఖ గ్రామీణబ్యాంక్ అద్దె కు ఇచ్చారని అన్నారు.రెవిన్యూ రికార్డులను ప రిశీలించసారు. ఆయన తో పాటు తహసీల్దార్ బాలకృష్ణ, సర్వేయర్లు ఉన్నారు.

# సివి రామన్, మేడం క్యూరీ పరిశోధనలు మరువలేనివి



**శ్రీకాకుళం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** సివి రామన్, మేడం క్యూరీ భారతదేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన గొప్ప శాస్త్రవేత్తలని ఆమదాలవలస ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైల రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పాఠశాలలో శుక్రవారం నోబుల్ గ్రహీతల జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్, మేడం మేరీ క్యూరీ ఫిజిక్స్, కెమిస్ట్రీ లో బహుమతి పొందిన శాస్త్రవేత్తలు అన్నారు. నేటి విద్యార్థులకు నోబుల్ గ్రహితులు ఆదర్శనీయమన్నారు. ఇటువంటి వ్యక్తుల జయంతి వేడుకలు జరుపుకోవడం అభినందినీయమన్నారు. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. 1988 నుంచి ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థ (జన విజ్ఞాన వేదిక) ఆవిర్భావం చెందిందన్నారు. మేడం మేరీ క్యూరీ శాస్త్రీయ పరిశోధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ రామస్వామి నాయుడు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గ్రీవెన్స్ లో వీధి రోడ్లకై విన్నపం



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని బైరాగివీధి నుండి ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల వరకు సిసి రోడ్ నిర్మించాలని శుక్రవారం నాడు కత్తిరివానిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ని కలిసి నరసన్నపేట టిడిపి పార్టీ నాయకులు నేతింటి భారతి విశ్వేశ్వరరావు, ఉన్న అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట మేజర్ పంచాయతీలో వీధి రోడ్లపై దుస్థితిని వివరిస్తూ బైరాగి వీధి మొదలు నుండి గర్ల్స్ హై స్కూల్ వరకు గల రోడ్డును నిర్మించవలసిందిగా బొడ్డవలస ఎస్సీ కాలనీ, పుండరీకాక్ష వీధిలలో నూతన రోడ్లు ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చలపాక.మల్లి, కునా.రమేష్, దొంతుకుర్తి.బాలకృష్ణ పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్యాన్సర్ దూరం

## : ప్రిన్సిపల్ డాక్టర్ పి. లత..



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ లతా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల విస్తృత అవగాహన ప్రజలందరూ కలిగి ఉండాలని, లక్షణాలు కారణాలు నిరోధక చర్యలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సక్రమమైన ఆహారం, నిరంతర వైద్య పరీక్షలు క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడంలో సహాయపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ క్యాన్సర్ అవగాహనను పెంపొందించుకోవాలి అని సూచించారు. విద్యార్థులు కూడా క్యాన్సర్ రోగ లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జంతు శాస్త్ర విభాగధిపతి డాక్టర్ జి పూజ భరద్వాజ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానము, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని నిర్ధారించవచ్చునని, క్యాన్సర్ కు దూరంగా ఆరోగ్యకరమైనటువంటి వ్యక్తిగా జీవించేందుకు ఆహారపు అలవాట్లు కూడా దోహదపడతాయని విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు నినాదాలు మార్కెట్ వీధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, త్రినాధ రావు, పవిత్ర, శ్రీవిద్య ఇతర అధ్యాపక సిబ్బంది, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి కల్పనే కూటమి ధ్యేయం

## - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం, చల్లవానిపేట వంశధార డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర నైపుణ్య సంస్థ వారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తుందని, విద్యార్థులకు చదువుతోపాటు స్కిల్ ఉండాలని సూచించారు. ప్రభుత్వం యువతలో నైపుణ్యాల పెంపొందించేందుకు జిల్లాల్లో 8 నైపుణ్య అభివృద్ధి కేంద్రాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.నేడు జరుగుతున్న జాబ్ మేళాలో 11 కంపెనీలు సంబంధించిన వారు 203 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చారని అన్నారు.అనంతరం ఉపాధి అవకాశాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరికి సాయి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, కూటమి నాయకులు, కార్యకర్తలు యవతీ,యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తి పెరగాలి బిజెపి ఇంచార్జ్ డాక్టర్ శరత్ కుమార్..

**పాతపట్నం నవంబర్ 7, మేజర్ న్యూస్:** సెంచూరియన్ యూనివర్సిటీ వారి ఆహ్వానం మేరకు యూనివర్సిటీని సందర్శించి విద్యార్థులతో కలిసి జాతీయగీతాన్ని ఆలపించడం జరిగింది. భారతదేశ జాతీయ గేయం వందేమాతర రాసి 150 సంవత్సరాలు గడిచిన సందర్భంగా దేశవ్యాప్తంగా



సామూహికంగా జాతీయ గేయం పాడడం ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ సందర్భంగా దేశ ఔన్నత్యాన్ని మరియు భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తూ బంకించంద్ర చటర్జీ ఈ ఈ గేయాన్ని జాతికి అంకితం చేశారు అని అన్నారు ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ మేనేజ్మెంట్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## విక్టరీ పాఠశాలలో వందేమాతరం 150వ వసంతాల వేడుకలు



**పాతపట్నం నవంబర్ 7, మేజర్ న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఉన్నని విక్టరీ పాఠశాలలో భారత జాతీయ గేయం వందేమాతరం 150వ వసంతాల వేడుకలు దేశభక్తి స్ఫూర్తిని నింపుతూ అతి రమ్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శంకరనారాయణ అధ్యక్షత వహించారు. ముందుగా బంకిమ్ చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వందేమాతరం గీతం మన జాతికి ప్రేరణాధారమైన ఆత్మగీతం. ఇది కేవలం ఒక పాట కాదు, స్వాతంత్ర్య పోరాట యుగంలో భారతీయుల మనసుల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన జ్యోతి," అని అన్నారు. ఆయన వివరించారు. ఈ గీతం 1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర చటర్జీ సంస్కృత, బంగ్లా భాషల మిశ్రమంగా రచించగా, 1882లో ఆనందమఠ్ నవలలో చోటు చేసుకుంది. 1886లో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరచి మొదటిసారిగా ఆలపించారు. 1950లో భారత రాజ్యాంగం దీనిని జాతీయ గేయంగా గుర్తించింది. వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అప్పారావు, తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు."వందేమాతరం... మన గీతం కాదు, మన గౌరవం" అని ప్రతీ విద్యార్థి ఉత్సాహంగా నినదించారు.

## ఆధునిక ఫంక్షన్ హాల్ సేవలు అందుబాటులోకి

**పాతపట్నం నవంబర్ 7, మేజర్ న్యూస్:** స్థానిక నియోజకవర్గం శాననసభ్యులు మామిడి గోవిందరావు పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో నూతనంగా నిర్మించిన జీఎంఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌ను శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత



ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక హంగులతో నిర్మించిన ఈ ఫంక్షన్ హాల్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ గ్రామాల్లో సౌకర్యవంతమైన ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనేది సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు, శుభకార్యాలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇటువంటి వేదికల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ముఖ్యమైన వేడుకలను సులువుగా తక్కువ ఖర్చుతో నిర్వహించుకోవడానికి అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. బూరగాం గ్రామంలో నూతన కన్వెన్షన్ హాల్ ఏర్పాటు కావడంతో ఇకపై వివాహాలు, సమావేశాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఇక్కడే ఘనంగా నిర్వహించుకోవచ్చని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## వందేమాతరం గేయం 150 వసంతాల సందర్భంగా బంకిం బంకింగ్ చంద్ర చటర్జీ కి ఘన నివాళులు



**పాతపట్నం నవంబర్ 7, మేజర్ న్యూస్:** వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకల కార్యక్రమం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాతపట్నంలో ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠ రావు అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది.మొదటిగా భారతమాత చిత్రపటానికి, బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి జాతీయ నూలు పోగులను వేయడమైనది. వందేమాతరం గేయం, దాని అర్థం పై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు బహూకరించినమైనది.గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతరం గీతం ఆలాపిస్తూ, వందేమాతరం నినాదాలు చేస్తూ,జాతీయ జెండాలతో ఊరేగింపు జరిగినది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు గ్రహీత, గ్రేడ్ వన్ హిందీ పండితులు లింగాల సంజీవరావు,ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠ రావు మాట్లాడుతూవందేమాతరం గేయాన్ని, ప్రసిద్ధ బెంగాలీ కవి, నవలాకారుడు, జర్నలిస్టు, సంపాదకుడు, సాహిత్య సామ్రాట్ బిరుదాంకితుడు అయిన బంకిం చంద్ర చటర్జీ సంస్కృత భాషలో 1875 నవంబర్ 7వ తేదీన రసించారు.ఈ పాటను తన నవల ఆనందమఠం లో భాగంగా రాశారు. వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించింది. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ జాతీయ గేయముగా స్వీకరించింది. వందేమాతరం అనే పదం యొక్క సాహిత్య పరమైన అర్థం అమ్మా భారతమాత నీకు నేను నమస్కరిస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికి వెళ్తే కటకటాలే!

### : ఎస్ఐ-ఎంపీడీవో హెచ్చరిక



**అరకులోయ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** గంజాయి జోలికి వెళితే కటకటాల పాలవుతారని స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)జి.గోపాలరావు,స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) ఎ.లవరాజు హెచ్చరించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని లోతేరు మారుమూల గిరిజన గ్రామంలో గంజాయిపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సదస్సులో గిరిజనులను ఉద్దేశించి ఎస్ ఐ గోపాలరావు,ఎంపీడీవో లవరాజు మాట్లాడుతూ గంజాయి సాగు చేసిన,విక్రయించిన,రవాణాకు పాల్పడిన జైళ్లలో ఊసలు లెక్కబెడతారన్నారు. గంజాయితో పట్టుబడితే చట్టపరమైన చర్యలకు గురవుతారని,దీంతో జీవితాలు సర్వనాశనం అవుతాయని వారు తెలిపారు. జైలు పాలయ్యే వారికి బెయిల్ రాకుండా అడ్డుకుంటామని, బెయిల్ మంజూరు కోసం ఉపయోగించే ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయకుండా సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని వారు వెల్లడించారు. అంతేకాకుండా గంజాయి వ్యాపారుల మాయమాటలు నమ్మి వ్యాపారాలు చేస్తూ గంజాయితో పట్టుబడితే అటువంటి వారిని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలకు దూరం చేస్తామని,రాయితీలు అందకుండా అడ్డుకట్ట వేస్తామని ఎస్ ఐ గోపాలరావు. ఎంపీడీవో లవరాజు హెచ్చరించారు.ఈ మేరకు గిరిజనులు గంజాయికి దూరంగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొని జీవించాలని సూచించారు.ఈ సదస్సులో లోతేరు గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు,పలు రాజకీయ పార్టీల నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తి చాటుతూ ర్యాలీ

**నరసన్నపేట, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు, ఎన్సిసి క్యాడట్ తో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వందేమాతరం గీత విశిష్టతను, ప్రాధాన్యతను,



స్వాతంత్ర చరిత్రలో ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. నాటినుండి నేటి వరకు వందేమాతరం ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని, నేడు 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వందేమాతరం భారతదేశ జాతీయ సమైక్యతకు స్ఫూర్తిదాయకమని ఎం ఈ ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో చిరుధాన్యాలు- పంటల నమూనాలపై ప్రదర్శన



**అరకులోయ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో చిరుధాన్యాలు,పంటల నమూనాలపై ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు వంతల.దేవదాస్ వెల్లడించారు.కుసుమగుడ గ్రామంలోని సాగర మౌళి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ ఈనెల12వ తేదీ బుధవారం కొంతమంది ఔత్సాహిక రైతులతో కలిసి ఢిల్లీకి వెళ్లనున్నామన్నారు. ఢిల్లీలో ప్రముఖులతో చర్చించిన అనంతరం ప్రదర్శన ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.గంధం అగ్రో సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారిణి సునీత మార్గదర్శకత్వంలో రైతులకు పాడిపంటలపై అవగాహన కల్పించడం, దేశవ్యాప్తంగా ఇక్కడి ఉత్పత్తులకు ప్రాధాన్యత కలిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.గత 25 సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో అపారమైన అనుభవం కలిగిన అగ్రో సంస్థ సూచనలను పరిగణలోకి తీసుకొని ఎం ఓ యు తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఆయన చెప్పారు.గిరిజన రైతుల శ్రేయసే ఎఫ్ పి ఓ ముఖ్య ఉద్దేశ్యమని,గిరిజన రైతుల ఆర్థిక,సామాజిక అభివృద్ధి కోసం కొన్నేళ్ల నుంచి కృషి చేస్తున్నామని,ఈ లక్ష్యసాధన కోసమే గంధం అగ్రో సంస్థ సూచనలను పాటిస్తున్నట్టు వంతల. దేవదాస్ స్పష్టం చేశారు.అతి తక్కువ ఖర్చుతో రసాయనాలు లేకుండా ఈ ప్రాంతంలో పండించే పంటలపై గంధం అగ్రో సంస్థ సీఈవో సునీత మక్కువతో ఉన్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన యువ నాయకుడు రామచంద్ర,సాగర మౌళి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యనిర్వాహక సభ్యుడు వంతల.సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో కార్పెంటర్ మృతి పై భార్య రమణమ్మ ఫిర్యాదు

**ఆనందపురం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం నేలతేరు గ్రామానికి చెందిన కడియం కనకరాజు (53) గురువారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కార్పెంటర్గా పనిచేస్తున్న కనకరాజు ఆనందపురం గ్రామంలోని కోళ్ల ఫారం షెడ్ నిర్మాణ పనులకు వెళ్లగా అక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మొదట ఈ ఘటనను కుటుంబ సభ్యులు సహజ మరణంగా భావించినప్పటికీ, అనంతరం అనుమానం



వ్యక్తం చేసి మృతుని భార్య రమణమ్మ ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతునిని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి మార్చురీకి తరలించారు ఈ కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# డ్వాక్రా మహిళా కుటుంబ సభ్యులకు జాబ్ మేళా

**విశాఖపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మిస్సన్ డైరెక్టర్ మెప్మా, జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘం సభ్యుల కుటుంబ సభ్యులలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమాన్ని గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖను ఆర్థిక రాజధానిగా చేసి విశాఖ ను అభివృద్ధి పథంలో ఉంచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 14, 15 తేదీల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించి అనేక కంపెనీలు తో ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే స్వయం సహాయక సంఘం కుటుంబ సభ్యులలో నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు టాటా ఎలక్ట్రానిక్స్, పేటియం, ఎల్.. టి ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, ఐ ప్రోసెస్, సంగీత మొబైల్స్ మొదలైన




21 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళ లో పాల్గొన్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఆన్లైన్ లో 2328 మంది రిజిస్ట్రేషన్ చేసుకొనగా జాబ్ మేళాకు 831 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారని, వారిలో 282 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని మేయర్ తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి మాట్లాడుతూ నేడు నిరుద్యోగులైన స్వయం సహాయక సంఘం కుటుంబ సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని, ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 282 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎం సత్యవేణి, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్య కళ, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు కార్తీక్, ఏపీడీలు, డీఎంసీలు, ఏడిఎంసీలు, సి డి సి లు, పిఓలు, రిసోర్స్ పర్సన్ తదితరులు హాజరయ్యారు.

# జిివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 22 వినతులు



**– జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు**

**విశాఖపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 22 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 22 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 07, 3వ జోన్ కు 03, 5వ జోన్ కు 05, 6వ జోన్ కు 04, 8వ జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# 90.10 లక్షల అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపనలు

**– నగరంలో వార్డుల అభివృద్ధికి నిరంతర కృషి**

**– నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**విశాఖపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో అన్ని వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 36 వార్డు పరిధిలోని 90.10 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దక్షిణ నియోజవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జీవీఎంసీ నిధులతో సుమారు 90.10 లక్షల వ్యయంతో రంగిరీజు వీధి, మంతా వారి వీధి, బాపూజీ కొండ, గొడారి గోతులు తదితర ప్రాంతాల్లో సిసి రోడ్లు, కాలువలు, ఎమ్మెస్ మెట్లు నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. జీవీఎంసీలో ప్రతి వార్డును అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మేయర్ తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ నగర అభివృద్ధికి



ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. జీవీఎంసీ నిధులతో సుమారు 90 లక్షల వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ తో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు, జీవీఎంసీ కార్య నిర్వాహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, కార్యదర్శులు 36వ వార్డు ఇంచార్జ్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ట్రైనింగ్ సెంటర్ లో వాలీబాల్ కోచింగ్ ప్రారంబించినా ఎం ఎల్ ఏ గణబాబు



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** ఎస్ జి ఆఫ్, వాలీబాల్ ఈనెల 11 వ తేది నుండి 15 వ తారీకు వరకు ఉత్తరప్రదేశ్, బారేలి లో జరగనున్న అండర్ 17 వాలీబాల్ ఛాంపియన్ షిప్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్ల శిక్షణ శిబిరం శుక్రవారం పోర్టు స్టేడియం లోని సాయ్ ట్రైనింగ్ సెంటరు లో ప్రారంభం అయింది. ఏం ఎల్ ఏ పి. వి. జి. ఆర్. నాయుడు గణబాబు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడాకారులకు ఎం ఎల్ ఏ చేతులు మీదుగా యూనిఫామ్ అందజే సారు. ఈ కార్యక్రమం లో సాయి కోచ్ సత్యనారాయణ పోర్ట్ కోచ్ సూరిబాబు. మోహనబాబు. కృష్ణారాజు, ఎస్ జి ఆఫ్ కోచ్ సురేష్ పాల్గొన్నారు.

# జాతీయ సదస్సుకు ప్రాతినిధ్యం



**విశాఖపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** ఈ నెల 9 వ తేదీ వరకూ కేంద్ర ప్రభుత్వం గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డిల్లీ లో జరుగుతున్న 18 వ అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్పో -2025 జాతీయ సదస్సుకు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , జాయింట్ కమిషనర్ కె రమేశ్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా అందిన ఆహ్వానం మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ తరుపున జాతీయ సదస్సుకు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , జాయింట్ కమిషనర్ కె రమేశ్ ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గృహ, పట్టణ వ్యవవహారాల మంత్రిత్వశాఖ మంత్రి మనోహర్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాల్లో ప్రయాణ సదుపాయాలు, కాలుష్యం లేని ప్రయాణం, మెరుగైన రవాణా సదుపాయం, రద్దీ నియంత్రణకు తీసుకోవాల్సిన పలు అంశాలు వివరించారు. అలానే మెట్రో నెట్వర్కింగ్ విషయంలో ప్రపంచంలోనే ప్రస్తుతం మూడో స్థానంలో భారత దేశం ఉందని, అతి త్వరలో ఈ విషయంలో రెండో స్థానంలో రావటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహా విశాఖ పట్టణంలో ప్రస్తుత రవాణా సదుపాయాలు, త్వరలో అందుబాటులోకి రానున్న మెట్రో రైలు ప్రాజెక్ట్ గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవతో మెట్రో రైలు ప్రాజెక్ట్ కోసం డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయటం జరుగుతోందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కి వివరించారు. వీఎంఆర్డీఏ పరిధిలో రవాణా సదుపాయం మెరుగుపరిచేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు చేపడుతున్న విదానాన్ని తెలియజేశారు. అనంతరం జాతీయ సదస్సులో భాగంగా వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మెట్రో రైలు ప్రాజెక్ట్ లపై ఏర్పాటుచేసిన ప్రదర్శనను సందర్శించారు. ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మెట్రో ప్రాజెక్టుల వివరాలని ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

# గీతంలో సి.వి.రామన్ 137 వ జయంతి



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 11, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం మరియు ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ 137వ జయంతి కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో గల సర్.సి.వి.రామన్ విగ్రహం వద్ద గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులకు గీతం లోని సైన్స్, ఇంజనీరింగ్ ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పించారు. వివిధ సైన్స్ ప్రయోగాలకు వినియోగించే పరిశోధన పరికరాలను గురించి నిపుణులు విద్యార్థులకు వివరించారు. అనంతరం జరిగిన సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ నోబుల్ బహుమతి గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు జరపాలని పిలుపునిచ్చారు. భారతీయ శాస్త్ర వేత్తలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అలాగే ఇతర దేశాలకు వెళ్ళి తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపద్యంలో నోబుల్ బహుమతి అందుకునే స్థాయిలో పరిశోధనలు జరపాలని సూచించారు. గీతంలో మూర్తి పేరిట పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని తెలిపారు. సైన్స్ దినోత్సవం కార్యక్రమానికి ఐఐటి భువనేశ్వర్ నుంచి స్కూల్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ ప్రొఫెసర్ రాజన్‌ర గౌరవ అతిథిగా హజరై సర్.సి.వి.రామన్ కాంతి కిరణాలపై జరిపిన అధ్యయనాలు ప్రస్తుతం వైద్య రంగంలో వాటి ప్రయోజనాలను, ప్రపంచంలోని పలువురు శాస్త్రవేత్తల అధ్యయనాలను వివరించారు. సర్.సి.వి.రామన్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గీతం మూర్తి ప్రయోగ శాలల విశిష్ట ప్రొఫెసర్ టాటా, వివిధ విభాగాల అధ్యాపకులు, నగరంలోని వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ జవాన్ ముసుగులో కేటుగాడు అరెస్టు..!

- నిందితుడు నుండి 130 గ్రామాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- ద్వారక క్రైం పోలీసుల పనితీరు పై ఏసీపీ హర్షం

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ లో జవాన్ ముసుగులో కరుడుగట్టిన దొంగని ద్వారక పోలీసులు గుర్తించారు.పలు దొంగతనాలకు పాల్పడిన మాజీ జవాన్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ద్వారక ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా గొప్పిలి మండలానికి చెందిన మాజీ జవాన్ కిరణ్.. ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో, సీతమ్మధార ప్రాంతంలో తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.దీనిపై దర్యాప్తు చేపట్టిన ద్వారకా పోలీసులు శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకొని నిందితుడు నుండి 130 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు పై గతంలో కూడా పలు చోరీలకు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని చెప్పారు. ఈ కేసులో ద్వారక క్రైం పోలీసులు నిందితుడును పట్టుకోవడం



లో చేసిన కృషిని ఏసీపీ అభినందించారు.ఈ సమావేశంలో ద్వారక క్రైం సీఐ చక్రధర్ మరియు క్రైం ఎస్సై లు హాజరైరు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్

**- అధికారుల పని తీరు పట్ల అసంతృప్తి గంటా శ్రీనివాస్**

**- పిర్యాదులను నేరుగా పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే గంటా**

**మధురవాడ, నవంబర్ 7, మేజర్న్యూస్:** జీవీఎంసీ జోన్2 కార్యాలయంలో ప్రజా పిర్యాదుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రజా పిర్యాదుల వేదికలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న అన్ని శాఖలపై ప్రజల నుండి నేరుగా పిర్యాదులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ స్వీకరించారు. ఈ కార్యక్రమం జోన్2 కమీషనర్ కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అన్ని శాఖలలో వచ్చిన పిర్యాదులు, వాటి పరిశీలన పరిష్కారాలపై ఆయన అధికారులను వివరణ కోరారు. పిర్యాదులు పరిష్కారాలపై అధికారులు ఇచ్చిన వివరణ పై ఆయన తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేసారు. అధికారుల పని తీరుపై తీవ్రంగా మండి పడ్డారు. అధికారులు చేసిన పని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అయన మండిపడ్డారు. అధికారులు పని తీరు మార్చుకోవాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన పిర్యాదులలో నమ్మి శ్రీనివాస్ మధురవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపుకు శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న భవనం అద్దె కావటం అ భవనం తక్షణమే కాలి చేయాలని భవన యజమాని పలు సార్లు కోరారని భవనం కాళి చేయకపోవటంతో భవన యజమాని కోర్ట్ ను అశ్రయించారని గంటా శ్రీనివాస్ ద్రుష్టికి తీసుకువెళ్లారు. ఎపుడైనా కోర్ట్ నుంచి తక్షణమే కాలిచేయాలని అదేశాలు వస్తే మరో భవనం సబ్ రిజిస్టర్ కార్యాలయం కొరకు అద్దెకు ఇచ్చే అవకాశం లేదని అన్నారు. కావున కోర్ట్ ఆదేశాలకు ముందుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం కొరకు భవనాన్ని ఏర్పాటు చేసి తరలించేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మొత్తం 25 పిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వాటిని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. వచ్చే వారం నుంచి గ్రీవెన్స్ నిర్వహణకు ముందురోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం చూపిస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



తెలిపారు. పార్కులు, ఓపెన్ స్పేస్ లు, గెడ్డలు తదితర ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అనధికార నిర్మాణాలను స్వయంగా పరిశీలిస్తానని తెలియజేశారు. పిర్యాదుల పరిష్కారంలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, విద్యుత్, రెవిన్యూ తదితర విభాగాల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా పిర్యాదులనుపై అధికారులకు పంపించి పరిష్కారమైన జాబితాలో చూపించడం సరి కాదన్నారు. గ్రీవెన్స్ మొక్కుబడి తంతుగా జరగకుండా నివేదికల ఫార్మెట్ మార్చమని అధికారులను ఆదేశించారు. అధికారులు ఏ లెక్కలు చెప్పినా ఆశించినంతగా పిర్యాదుల పరిష్కారం జరగడం లేదని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉన్నతాధికారులు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా ఇంకా అనేక సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం దొరకడం లేదన్నారు. మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంతో ప్రతి శుక్రవారం ఎమ్మెల్యేలు కూడా గ్రీవెన్స్ నిర్వహించనున్నామని వివరించారు. గ్రీవెన్స్ లో వచ్చే పిర్యాదులపై ఇక మీదట సంబంధిత అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, 2వ వార్డ్ కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, 5వవార్డ్ మొల్లి హేమలత, 8వ వార్డ్ లొడగల అప్పారావు, 98వవార్డ్ పిసిని వరాహ నరసింహం, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన కార్పొరేటర్ మొల్లి హేమలత

**- సాయిరాంకాలనీ, డ్రైవర్స్ కాలనీలలో 12 లక్షల వ్యయంతో రోడ్లు కాలువల కు శ్రీకారం చుట్టిన - 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత**

**మధురవాడ, నవంబర్ 07, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఐదవ వార్డ్ లో అభివృద్ధి పనులు చాలా చురుగ్గా జరుగుతున్నాయని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు అయిన మొల్లి హేమలత అన్నారు. ఈరోజు సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీ లలో గల పలు అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు మరియు మెట్ల మార్గాలు ఏర్పాటు చేయమని స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టిలో పెట్టడం జరిగిందని అలాగే గత కౌన్సిల్ సమావేశాలలో వినతి పత్రాలు ద్వారా జీవీఎంసీ మేయర్, కమిషనర్ కు కూడా తెలియజేయడం జరిగిందని, అందుకుగాను వార్డులో పలు అభివృద్ధికి పనులకు నిధులు మంజూరయ్యాయని అందులో భాగంగా ఈరోజు కొండవాలు ప్రాంతాలైన సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీ శారద నగర్ కాలనీ శివశక్తి నగర్ కాలనీలలో రోడ్లు కాలవలు మెట్ల మార్గాలు పనులు



చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు లక్ష్మణరావు, ఏఈ తిరుమలరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు స్థానిక నాయకులు బొడ్డేపల్లి రంగారావు, ఆవాల నీలయ్య, కర్రీ సన్యాసిరావు, రోణంకి నారాయణరావు స్థానిక మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమానందరావు కు ఘన సన్మానం



**ఆనందపురం, నవంబర్ 7, మేజర్న్యూస్:**ఆనందపురం మండలంలోని ఆనందపురం జెడ్పీ హై స్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు డా. కూర్మాన ప్రేమానందరావు గారిని ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా సహ ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. కామేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమానందరావు తన వృత్తిపట్ల అత్యంత నిబద్ధతతో పనిచేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆదరాభిమానాలు చూరగొన్నారని అన్నారు. తోటి ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా మెలిగి, కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తిత్వం ఆయనదేనని ప్రశంసించారు. పద్మనాభం ఎంఈఓ బాబూలాల్ మాట్లాడుతూ, విద్యాశాఖలో ఎంఆర్పీల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రేమానందరావు ఆ బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించారని గుర్తుచేశారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయునిగా అనేక మందికి శిక్షణ ఇస్తూ ఉత్తమ బిరుదులు పొందారని, ఉపాధ్యాయులకి ఉద్యోగానికి మాత్రమే రిటైర్మెంట్ ఉంటుందని, సమాజ సేవకు లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెల్లంకి, రమేష్కుమార్, కె.ఆర్.కె. పట్నాయక్, మాజీ ప్రధానోపాధ్యాయులు మురళి మోహన్, అడవివరం ప్రధానోపాధ్యాయులు ఏం.పైడిరాజు, ఉపాధ్యాయులు భాస్కర్రావు, శంకరరావు, మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి, ప్రసాద్, బుజ్జి, నాయకులు చందక సూరిబాబు ఎస్ఎంసి చైర్మన్ బంటుబిల్లి లక్ష్మి మాజీ చైర్మన్ చందక అప్పలనాయుడు, కొట్యాడ సత్యమూర్తి,రెడ్డిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

**- సమన్వయకర్త మొల్లి అప్పారావు, వార్డ్ అధ్యక్షులు పతివాడ**



**ఆరిలోవ, నవంబర్ 7, మేజర్న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు 46వ బూత్ తోటగరువు కృష్ణుడి గుడి వద్ద నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. స్థానిక 10వ వార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు, స్థానిక 46వ బూత్ కన్వీనర్, తూర్పు నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు మొల్లి వెంకట రమణ తో కలిసి ఇంటి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటు కట్టబెట్టుతూ పేద ప్రజలకు వైద్యం , పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకట లక్ష్మి , వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్, సోషల్ మీడియా ఇంచార్జీ రవీంద్ర చౌదరి,మొల్లి తనూజ, సారిపల్లి రామాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరీ బా గాంధీ బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు



**భీమునిపట్నం, నవంబర్ 7, మేజర్న్యూస్:** భీమునిపట్నం మండలం గొల్లలపాలెం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా పాల్ లాబ్, స్టోర్ రూమ్, పరిసరాలను ఆయనే స్వయంగా తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి అక్కడున్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అసెస్మెంట్ పుస్తకాలు చెక్ చేసి స్టాఫ్ కి కొన్ని సూచనలు ఇచ్చారు. పదవ తరగతి లో చదువుతున్న విద్యార్థినిలకు100% ఫలితాలు సాధించాలని అన్నారు.

## వేడుకగా గ్రాడ్యుయేషన్ డే



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** జ్ఞానాపురంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ నేతృత్వంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా న్విహించారు. ముఖ్య అతిథిగా సెంచూ రియన్ విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి.ఎ స్.ఎన్.రాజు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. 2004-25 విద్యా సంవత్సరాలలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 200 మంది విద్యా ర్ధినులకు ఆచార్య రాజు చేతుల మీదుగా గ్రాడ్యు యేట్ పట్టాలు, బంగారు పతకాలు అందజేశారు. కళాశాల అందించిన ఉన్నత ఉన్నత విద్యా విక ప్రమాణాలను విద్యార్థినులు ప్రశంసించారు. కార్యక్రమం లో కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ పి.కె. గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు యలక్ష్మి. డాక్టర్ భాస్కర సుధ, వి.సోనీ, డాక్టర్ కె.సుజాత, సిస్టర్ రోజ్, సిస్టర్ హేమ, ఆనీ పాల్, మేరీ, నాన్సీ, అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ సహకారంతో విద్యార్థులకు వైద్య శిబిరం



**భీమునిపట్నం, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చిప్పాడ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పోలిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. లక్ష్మి గుడివాడ ఎంపీపీ, శ్రీరామ్‌నగర్ ఎంపీపీ, పాత చెరుకుపల్లి ఎంపీపీ ,యెరుసుపేట ఎంపీపీ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు 59 మందికి వైద్య పరీక్షల నిర్వహించారు. ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను దివిస్ వారిచే ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా డా. లక్ష్మి మాట్లాడుతూ చిన్న పిల్లలు తరచుగా వస్తున్న కాలానుగుణ మరియు అనారోగ్య సమస్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పారు. గుడివాడ సర్పంచ్ సీ.హెచ్.జమునమ్మ చేతుల మీదుగా దివిస్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివిస్ మేనేజర్ డీ.సురేష్ కుమార్ , డాక్టర్లు మానస్వి, దివ్య, సిఎస్ ఆర్ ప్రతినిధులు కే.నరసింహ,శేఖర్, వైద్య సిబ్బంది, ప్రధాన ఉపాధ్యాయులు అచ్యుత్,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**తగరపువలస, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక తగరపువలస అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు ఆధ్వర్యంలో శుక్రవారం క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు ఏ విధంగా ప్రభలుతుందో స్థానికులకు వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. రవీంద్ర,హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, కో ఆర్డినేటర్ హరి మరియుఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చంద్రబాబు చెలగాటం..

- పేదల ఆరోగ్యం అంటే లెక్కలేని కూటమి ప్రభుత్వం
- విశాఖ కేజీహెచ్ లో 12 గంటలపాటు నిల్చిపోయిన విద్యుత్ సరఫరా
- విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రోగులు
- అయినా కనీస ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని అధికారులు
- చంద్రబాబుది టార్చ్ లైట్ పాలన
- ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్



**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో 12 గంటల పాటు విద్యుత్ సరఫరా నిల్చిపోతే...కనీస ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ రెడ్డి మండిపడ్డారు. విశాఖ వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కేజీహెచ్ లో 12 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతే.. ఎందుకు పట్టించుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆసుపత్రి ఎదురుగా కలెక్టర్ కార్యాలయం ఉన్నా ఒక్క అధికారీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్.జగన్ హయాంలో రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగంలో సమూల మార్పులు తీసుకువస్తే... చంద్రబాబు పాలనలో పేదలకు కనీస వైద్యం కూడా అందించలేని స్థాయికి దిగజార్చారని ఆక్షేపించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

### పేదల ఆరోగ్యంపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం...

ఉత్తరాంధ్రా ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్ లో గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వందలాది మంది పేషెంట్లు, అత్యవసర విభాగాల్లో చికిత్స పొందుతున్న అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 12 గంటల పాటు విద్యుత్ నిలిచిపోతే... ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం దారుణం. టెక్నాలజీకి నేనే ఆద్యుడని.. వీధిలైట్లు వెలగకపోయినా నాకు తెలిసిపోతుందని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబుకి .. కేజీహెచ్ లో 12 గంటల పాటు విద్యుత్ సరఫరా నిల్చిపోతే నీకు తెలియలేదా? నీ టెక్నాలజీ ఎక్కడికి పోయింది? జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న కేజీహెచ్ లో అన్ని గంటలపాటు కరెంటు సరఫరా నిలిచిపోతే... కనీసం ఎందుకు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వ పెద్దలకే పేద ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో అధికార్లు సైతం అదే తరహాలో వ్యవహరిస్తున్నారు. ఉదయం 12 గంటలకు విద్యుత్ సరఫరా నిల్చిపోతే... కలెక్టర్ సహా ఒక్క ఉన్నతాధికారి కూడా పర్యవేక్షించకపోవడం దారుణం. అత్యంత కీలకమైన విభాగాల్లో రోగులు చికిత్స పొందుతున్నా... పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గం. రాజేంద్రప్రసాద్ వార్డు, భావనగర్ వార్డు, చిన్నపిల్లల విభాగాల్లో ఉన్న పలువురు రోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వారి గురించి ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా ? అతిపెద్ద ఆసుపత్రిలో ఓ లక్ష రూపాయలు ఖర్చు చేసి తక్షణమే ప్రభుత్వం 5 జనరేటర్లు ఏర్పాటు చేయలేదా? అంత దయనీయ స్థితిలో ఉందా ఈ ప్రభుత్వం? ప్రభుత్వ ఖర్చుతో గంటల తరబడి హెలీకాప్టర్లలో చక్కెర్లు కొట్టే సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు...పేద ప్రజల ఆరోగ్యం కోసం మాత్రం జనరేటర్లు కూడా ఏర్పాటు చేయలేని దద్దమ్మ ప్రభుత్వమిది. మీరు అధికారంలోకి వచ్చింది ప్రజలను పాలించడానికా? పాడి కట్టడానికా? పీపీపీ అంటే ప్రజలను పైకి పంపించడమే మీ విధానమా? అత్యంత సౌమ్యులైన ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలను ఎన్నికల వేళ నమ్మించి.. మోసం చేసి, ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం మా గుండెల మీద తంతోంది.

# ఘనంగా ప్రారంభమైన అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు

**ఆరిలోవ, నవంబర్ 7, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 11వ ఆంధ్రప్రదేశ్ పురుషులు, మహిళల అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు విశాలాక్షినగర్‌లోని బి.వి.కె. హైస్కూల్ ఆవరణలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. 10 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ విద్యా కేంద్రం ఛైర్మన్, ఏయూ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ.జి. నాగేశ్వరరావు,ఎన్టీఆర్ వైద్య సేవలు ఛైర్మన్ సీతమరాజు సుధాకర్, భారతీయ విద్యా కేంద్రం కార్యదర్శి వి. సత్యనారాయణ, హాజరయ్యారు.వీరితో పాటు విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్ టి.ఎస్.ఆర్. ప్రసాద్, ఏపీ.బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి. చెంగలరాయుడు,జి. చక్రవర్తి కూడా పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానసిక ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని ఇచ్చేవి క్రీడలేనని ఉద్ఘాటించారు. ప్రముఖ విద్యావేత్త,విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, సునీల్ మహంతి మాట్లాడుతూ.. యువ క్రీడాకారులు మైదానంలో చూపించే ప్రతిభ,ఉత్సాహం మన రాష్ట్ర క్రీడా భవిష్యత్తుకు పునాదులు అని, గెలుపు ఓటములు అనేవి ఆటలో సహజం అని పేర్కొన్నారు. విజేతలకు సర్టిఫికెట్లతోపాటు బహుమతులు అందించనున్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి భూషణరావు, ట్రెజరర్ మూర్తి, పరశురాములు,



సహాయ కార్యదర్శి సునీల్ రెడ్డి,కోచ్ పి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందాలి



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో విద్యార్థులు ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందడానికి, హరిత క్యాంపస్ను నిర్వహించడానికి విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం అవసరమని విభాగాధిపతి ఆచార్య డి.సంధ్య దీపిక అన్నారు. విద్యార్థులకు వారి స్వంత ఆసక్తి ఆధారంగా నిర్దిష్ట విషయాలపై ఆచరణాత్మక జ్ఞానాన్ని నేర్చుకునే అవకాశాలను విభాగంలో కల్పించారు. విద్యా కార్యకలాపాలలో భాగంగా ప్రతి శుక్ర, శనివారాలలో మధ్యాహ్నం పనివేళల్లో హెర్బేరియం, మ్యూజియం, బొటానికల్ గార్డెన్, ప్రయోగశాలలు వంటివి సందర్శించాలన్నారు. విభాగం అందించే వనరులు, సౌకర్యాలను కూడా ఆమె విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. క్యాంపస్ను పరిశుభ్రంగా మరియు పచ్చగా ఉంచడంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కార్యక్రమాల పర్యవేక్షించడానికి క్యూరేటర్ గా డాక్టర్ జె. ప్రకాశరావును అధికారులు ఏర్పాటు చేసారన్నారు.